ఆంధ్ర సచిత్ర వారపత్రిక

18-24, జనవరి, '85
రు. 2/-




ప్రేమ్ సబ్బుతో స్నానం
రోజంతా ఉల్లాసం
మీ శరీరమునకు మృదుత్వమునిచ్చి సహజ
సౌందర్యమును పెంపొందించు సబ్బు ప్రేమ్.
దీని స్వచ్ఛమైన నురగ, పరిమళము
మీ మనసును పులకింపజేయును.
Prem
THE REFRESHING SOAP
గులాబి మరియు ఆకుపచ్చ
రంగులలో లభించును.
జయలక్ష్మి
గుంటూరు వారి తయారీ


ప్రతి మహిళా ప్రశంసిస్తున్న
దేవీ ఫిలిం ప్రొడక్షన్స్
చట్టంతో పోరాటం
VIJAYA
A
నిర్మాత: కె.దేవీవరప్రసాద్ దర్శకత్వం కె.బాపయ్య
మాటలు పరుచూరి బ్రదర్స్ సంగీతం చక్రవర్తి పాటలు వేటూరి ఫోటోగ్రఫీ వెంకట్
సీడెడ్ వి.యం.సి; నైజాం: నవరంగ్; నెల్లూరు: మహాలక్ష్మి; గుంటూరు అనూరాధ; కృష్ణా: శ్రీలక్ష్మీ పిక్చర్స్;
ప.గోదావరి: ఉషా పిక్చర్స్; తూ.గో. లలితా జ్యోతి; వైజాగ్-శ్రీకాకుళం: విజయలక్ష్మీ ఫిలింస్; ఒరిస్సా: శ్రీ రామా ఫిలింస్

విజయనగర శిల్ప కళా వైభవం

శ్రీ వరికూటి వెంకట సుబ్బారెడ్డిగారి "విజయనగర శిల్ప కళా వైభవం" గూర్చి మీరు ప్రచురించిన అలనాటి బహు విధమైన విజయనగర వైభవాన్ని గురించి పాఠకుల కొకసారి గుర్తు చేసినందులకు చాలా సంతోషం. కాని ఆ వ్యాసంలో హజారా రామాలయాన్ని శ్రీ కృష్ణ దేవరాయలు నిర్మించినట్లు సుబ్బారెడ్డిగారు వ్రాశారు. శిల్ప కళారీతులనుబట్టి ఈ ఆలయము, సంగమ వంశపు రాజైన రెండవ విరూపాక్ష రాయల (1465-85) కళాతృష్ణకు ప్రతీక యని భావించబడుచున్నది గాని శ్రీ కృష్ణదేవ-రాయలు కాదు.

కె. ఎస్. వి. ప్రసాద్‌బాబు, హుబ్లి

చరిత్ర–నెయ్యి

14–12–84 సంచికలోని చరిత్ర ఏమిటి?

ఏమిటి సాధిస్తారు?

రచనకు సమాధానం:

మా తాతలు, తండ్రులు నెయ్యి తిన్నారు మా మూతులు వాసన చూడండి.

మేము నెయ్యి తిన్నాం. మా మూతులు వాసన చూడండి.

గరికపాటి పున్నరావు, కొండ్రముట్ల


• • • • •

30–11–84 సంచికలో డా. జయ్ దుబాషీ మారుతున్న చరిత్ర నర్థం చేసికోలేక కుతర్కానికి దిగుతున్నారు.

'హిందువు' అనే పదం మతానికి ప్రాతినిధ్యం ప్రబలంగా వహిస్తున్న ఈ రోజుల్లో అది భారత దేశానికి పర్యాయపదంగా వాడటం అనర్థం. భారత జాతీయ స్రవంతిలో హిందువులు, ముస్లిమ్‌లు, క్రిష్టియన్లు, శిక్కులు అందరూ ఉన్నారు. మన తాతలు హిందూ మతారాధకులైనంత మాత్రాన మనం ముస్లిమ్‌లుగా, క్రిష్టియన్లుగా మారగానే 'జాతి రాహిత్యం' అనటం బూచిని చూపి భయ-పెట్టడమే. మన దేశంలో ఎన్నో మతాలు, జాతులున్నాయి. 47 లో బ్రిటీషు వారితో అటు, భూస్వాములతో ఇటు రాజీ పడి గద్దె నెక్కిన దళారీ బూర్జువాలు, బడా భూస్వాములు అన్ని జాతులను అణిచివేస్తూ అస్సాం సమస్య, భింద్రన్ వాలేలను సృష్టించారు.

ఈ దోపిడీ పోనిదే మైనార్టీ మతాలు, జాతులకు నిర్భయంగా ఉండే రోజు రాదు. జయ్ దుబాషీ 'ఇండియన్', 'హిందూ' పదాలను ఒకదాని కొకటి వాడటం,'హిందూ' పదాన్ని జాతికి, మతానికి కలగాపులగం చెయ్యడం ఎలా ఉందంటే "ప్రేమంటే దేవుడు. ప్రేమ గుడ్డిది. కాబట్టి దేవుడు గుడ్డివాడు."

జె. నాగేశ్వరరావు, ఏ. వసంతలక్ష్మి, నాగులపాడు



అందరికీ ప్రతినిధి

భారత రాజ్యాంగం ప్రకారం – ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థి తనకు ఓటు వేయని వారి క్కూడా ప్రాతి-నిధ్యం వహించాలి. ఆ విధంగా ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలందరికీ ప్రతినిధి కాగా ప్రధాని దేశ ప్రజలందరికీ ప్రతినిధి – అంతేగాని ఓటు వేయని వాళ్లని మీగతి మీదే చూసుకోండి అనడాన్కి వీల్లేదు. అదే నేను చెప్పదలచింది. ఆ విషయం వదిలేసి రామలింగం-గారు నేను రాయని మరేదో విషయాన్కి సమాధానం యిచ్చారు – అడిగిన ప్రశ్నల్ని ఒదిలేసి! (30–11–84 సంచిక)

ఉదయ, కాకినాడ)

★ ఇంతటితో ఈ విషయంపై ఉత్తర ప్రత్యుత్త-రాలని నిలిపివేస్తున్నాము–సం. □

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :

దేశోద్ధారక కాశీనాధుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు :

(1938 - 1972)

శుక్రవారం : 18-24 జనవరి, '85

శ్రీ రక్తాక్షినామ సం. పుష్య బ. ద్వాదశి

సంపుటము 77 : సంచిక 20

సంపాదకుడు :

శివలెంక రాధాకృష్ణ

విడిప్రతి వెల	రు. 2-00
ఆరు మాసాల చందా	రు. 55-90
పోస్టలో విడిగా చందా	రు. 1-80

ఆంధ్రపత్రిక కార్యాలయము,

గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం :


నటి 'శ్రీరేఖ'

(ఫోటో : ... సుందర్)

కథలు :

సీరియల్ నవలలు :

వ్యాసాలు, శీర్షికలు :



దేశం మొత్తం మీద "కాంగ్రెసు రకం" పార్టీలకి ఎక్కువ వోట్లు !

డిసెంబరులో జరిగిన లోక్‌సభ ఎన్నికలలో 508 స్థానాలకి పోటీ జరిగితే ఇది రాసే సమయానికి 507 స్థానాలకి సంబంధించిన వోట్ల శాతాల వివరాలు ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా వారు వెలువరించారు అవి ఇలాగ ఉన్నాయి

కాంగ్రెసు(ఐ)	49 6 శాతం
జనతా	07 2 శాతం
ద ము క	06 0 శాతం
కాంగ్రెసు (ఎస్)	01 6 శాతం
భా జ పా	07 7 శాతం
భా (మా)క	06 0 శాతం
భా క	02 6 శాతం
ద్రా ము క	02 3 శాతం
అ ద్రా ము క	01 7 శాతం
తె దే	04 1 శాతం
ఇండిపెండెంట్లు	07 9 శాతం

కాంగ్రెసు (జె)కి 0 5 శాతం వచ్చాయి ఈ అంకెని పయి పట్టికలోని మొదటి నాలుగు పార్టీల అంకెలకీ కలిపితే 64 7 శాతం వస్తుంది ఇవన్నీ "కాంగ్రెసు రకం పార్టీలే!

శ్రీమతి ఇందిరాగాంధీ, శ్రీ చరణ్‌సింగ్‌ల వంటి-నాయకుల వలననే కాంగ్రెసు చీలిపోయి ఇన్ని రాజకీయ పక్షాలు ఏర్పడ్డాయి కాని వాటి చరిత్రా, సంస్కృతీ ఒకటే

ముస్లిమ్‌లీగ్‌లకి ఒక శాతం కన్నా తక్కువ వచ్చాయి కాబట్టి వాటిని లెక్కలోకి తీసుకోనక్కర-లేదు

రెండు కమ్యూనిస్టు పార్టీలకీ కలిపి 8 6 శాతం వోట్లు వచ్చాయి ఇందరు నిరుపేదలు ఉండే ఈ దేశంలో కమ్యూనిస్టు పార్టీలకి 10 శాతం కూడా రాకపోవటం ఆశ్చర్యమే

వారికన్నా తక్కువ వోట్లు వచ్చాయి భారతీయ జనతా పార్టీకి వీరి తాలూకు సంఖ్య 7 7, భా జ పా 221 స్థానాలకి పోటీ చేస్తే 2 గెలుచుకుంది ఈ రెండింటిలో ఒకటి తెలుగుదేశం సహాయం ఫలితంగా వచ్చినదే అకాలీదళ్‌తో, శివసేనతో భా జ పా నాయకులు పెంచుకున్న స్నేహాలు వారి రాజకీయ పక్షం ఎక్కువగా సీట్లు గెలుచుకోవటానికి తోడు పడలేదనే అనుకోవాలి

ద్రా ము క, అ ద్రా ము క, తెలుగుదేశం మూడూ ప్రాంతీయ పార్టీలే వీటిలో మొదటిది మామూలు" రాజకీయ పక్షమే అయితే మిగతావి రెండూ చలన చిత్ర నటుల పార్టీలు


భా జ పా వారు శ్రీ రామారావుతో మైత్రి పెంచుకుని ఒక సీటు ఆంధ్రప్రదేశ్‌లో గెలుచుకున్నారు మిగతా దేశం అంతటికీ కలిపి ఇంకొకటి గెలుచుకున్నారు

కాంగ్రెసు (ఐ) వారు తమిళనాడులో శ్రీ రామ-చంద్రన్‌తో స్నేహం అభివృద్ధి చేసుకుని లోక్‌సభలో 25 స్థానాలు గెలుచుకున్నారు మిగతా దేశం అంతటికీ కలిపి 376 స్థానాలు గెలుచుకున్నారు తమిళనాడులో అన్నా ద్రావిడ మున్నేట్ర కళగమ్ తోడ్పాటు లేకపోతే వారు ఆ రాష్ట్రంలో ఏమీ గెలుచుకోలేక పోయే వారంటే తప్పులేదు


ద్రా ము క తమిళనాడులో ఒక లోక్‌సభ సీటుని గెలుచుకుంది రెండు ద్రావిడకళగాలకీ కలిపి 4 శాతం వోట్లు వచ్చాయి కాని కాంగ్రెసు (ఐ)తో ఒప్పందం లేకపోయినట్లయితే శ్రీ రామచంద్రన్ పార్టీకి ఇంకా ఎక్కువ వోట్లు శాతం కనిపించేది ఈ పార్టీ తమిళనాడులో 12 సీట్లని గెలుచుకుంది

తెలుగుదేశం పార్టీకి 4 శాతం కన్నా ఎక్కువగానే


శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి




శ్రీ చంద్రశేఖర్



శ్రీ హెచ్. ఎన్. బహుగుణ



న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాషి

మనది అనైక్యతకి స్థానంలేని సమాజం

మన చిరకాల మిత్రుడు వి. ఎస్. నయిపాల్ కాలానుగుణంగా పరిణతి చెందుతున్నట్లు కనిపిస్తున్నది. శ్రీమతి గాంధీ హత్యానంతరం ఆయన రాసిందాన్ని బట్టి చూస్తే భారతదేశం ఎటువంటి పరిస్థితులలోనూ అనైక్యతకి లోను కాదని హఠాత్తుగా ఆయన కనిపెట్టినట్లు తెలుస్తున్నది. ఈనాటి భారతదేశం ఎంతో స్వయం ప్రతిపత్తి గల చాలా పెద్ద దేశం కాబట్టి అది కూలిపోవడం ఎప్పటికీ జరగదని ఆయన అన్నారు. నయిపాల్ ఒక పక్క భారతదేశం భవిష్యత్తుని గురించి తాము కలవరపడుతున్నామని అంటూనే మరో వైపు దేశంలో అన్ని వర్గాల ప్రజలలో ఉన్న మేధా సంబంధమైన స్వయం ప్రతిపత్తి, భారతదేశం చాలా పెద్ద దైనందువల్ల కూడా అది సంక్షోభానికి అతీతంగా ఉండగలుగుతుందని ఆయన భావిస్తున్నారు.

నయిపాల్‌కీ, మిగతా వారికీ భారతదేశం ఇందిరాగాంధీ ఉన్నా, లేకపోయినా ముక్కలుగా విడిపోదన్న వాస్తవం అవగతమైంది. సర్రే, లేదా ససెక్స్‌లోని అందమైన కాటేజీలలో నివసిస్తూ ఆదివారం పత్రికల అనుబంధాలలో వ్యాఖ్యలు రాస్తూ ఆకర్షణీయమైన పెద్ద పెద్ద మొత్తాలలో పారితోషికాలు తీసుకునే వారిలా కాక మనలో చాలా మందికి భారతదేశం ఎవరి పక్షపాత ధోరణులు, దురభిమానాలపై ఆధారం పడి లేదన్న విషయం తెలుసు. ఇది కూడా మనలాగే కండా, నెత్తురూ ఉన్న చేవ కల దేశమనీ, ప్రపంచంలో ఎక్కడ ఏం జరిగినా భారతదేశం మాత్రం నిశ్చలంగా ఉంటుందనీ ఇతరులకన్నా మనకే బాగా తెలుసు. [illegible]వే, ససెక్స్‌లలోని సుందరమైన కాటేజీలు కాలగర్భంలో కలిసిపోయినా భారతదేశం మాత్రం చెక్కు చెదరదని నయిపాల్‌కి నేను హామీ ఇవ్వగలను.

ఈవారం 'టైం' పత్రికలో, నైపాల్ వలస వెళ్ళిన, బ్రిటన్‌పై ఒక ముఖ చిత్ర వ్యాసం పడింది. భారత దేశాన్ని వదలుకున్న నాలుగు దశాబ్దాలలోపే ఆ దేశం రెండవశ్రేణి రాజ్యం స్థాయికి దిగజారింది. ఇంకా అనైక్యత దిక్కుగా అది సాగిపోతూనే ఉన్నది. బహుశః సంక్షోభంలో పడిపోతుందేమో కూడా. యుద్ధానంతరం బ్రిటన్ స్థాయి నానాటికీ దిగజారుతున్నది. బ్రిటిష్ వారిని మహోన్నత స్థాయికి తీసుకు వెళ్ళిన ఉధృతమైన పారిశ్రామిక ప్రగతి కెరటం నేడు వారిని ప్రమాదభరితమైన, దుర్గంధ పూరితమైన, వినాశకరమైన దిక్కుతోచని తీరానికి చేర్చిందని ఆక్స్‌ఫర్డ్ విశ్వ విద్యాలయం ఆధునిక చరిత్ర ఆచార్యుడు శ్రీ మైకేల్ హోహేర్డ్ పేర్కొన్నారు. 19వ శతాబ్దం నాటి పరిశ్రమల తీవ్ర వైఫల్యం, ఆధునిక కాలపు కంప్యూటర్లు, మర మనుషుల తయారీ ఒకప్పటి పారిశ్రామిక విప్లవంనాటి పరిస్థితికి దారితీశాయని హోహేర్డ్ అభిప్రాయం.

మన దేశంలోని పరిశ్రమలు కూడా చాలా భాగం 19 వ శతాబ్దంవే. అయితే మనకీ కంప్యూటర్లు ఉన్నాయి. చాలా కొద్దిగా ఉన్న ఆధునిక కర్మాగారాలు కొన్నిటిలో మర మనుషులని కూడా ఉపయోగిస్తున్నారు. ఈ విషయాన్ని నయిపాల్ కూడా వొప్పుకుంటారు. దేశం మేధాశక్తిలోనూ పారిశ్రామికంగానూ ప్రగతి సాధించిందని ఆయన అంటారు. కానీ తిరిగి తమ పాత ధోరణిలో పారిశ్రామికీకరణ ఫలితంగా వచ్చిన హేతువాదానికీ మత సంబంధంగా ఏర్పడిన సంస్కృతికీ మధ్య సంఘర్షణ ఉన్నదని నయిపాల్ అంటారు.

మన హేతువాదం పశ్చిమ దేశాలవారి కానుక అన్నదాన్ని నేను వొప్పుకోను. అలాగే మన మతాభిమానం మనని నాగరికతకి దూరం చేసిందన్న సిద్ధాంతాన్నీ నేను అంగీకరించను. అసలు భారతీయులంత తార్కిక దృష్టి కలవారు మరొకరు ఉంటారనుకోను. తమ చుట్టూ జరిగే ఎన్నో పరిణామాల ప్రభావానికి తట్టుకుని ఇన్ని శతాబ్దాలు భారతీయులు మనగలగటానికి కారణం అదే. హిందూ మనస్సు నిరంతరంగా అస్పష్టమైన, అవివేకమైన వాటికి వ్యతిరేకంగా పోరాటాన్ని సాగిస్తూనే ఉంటుంది. పశ్చిమ దేశాల వారిలా మాదక ద్రవ్యాలనీ, అనాత్మ వాదాన్నీ అంగీకరించదు. ఇతరులకన్నా ఎక్కువగా మనం మనస్సుకే ప్రాధాన్యత ఇస్తాము. మనస్సు అదుపు తప్పకుండా, స్వచ్ఛంగా ఉండటానికి జాగ్రత్తలు తీసుకుంటాము. నా దృష్టిలో ఇదే అత్యంత ఉన్నతస్థాయి తార్కిక వాదం. విషయ లాలసపై మనస్సు విజయాన్ని సాధించడమే దానికి పరమార్థం.

పశ్చిమ దేశాలలో ఇది మరో విధంగా ఉంటుంది. అక్కడి వారి నాగరికత వారి ఆర్థిక స్థితిని అనుసరించి వృద్ధి పొందింది. ఆర్థిక పరిస్థితి దిగజారటం మొదలవగానే వారి నాగరికతా విలువలు కూడా పతనం కావడం ప్రారంభం అయింది. యూరోప్

వోట్లు వచ్చాయి. 1983 శాసన సభ ఎన్నికలలో కన్నా 1984 లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెసు (ఐ)కి బలం ఆంధ్రప్రదేశ్‌లో పెరిగి ఉండవచ్చు కాని తెలుగుదేశం బలం కూడా పెరిగింది. సర్కారు ప్రాంతంలో ఎలాగూ ఈ రాజకీయ పక్షానిదే పయి చెయ్యి. రాయలసీమ ప్రాంతంలో కూడా అంతే. తెలంగాణా ప్రాంతంలో మునుపటికన్నా ఇప్పుడు శ్రీ రామారావు పార్టీ బలం ఎక్కువ అయింది. "మిత్ర పక్షాలు"గా పిలువబడే వాటి వోట్లు సయితం ఈ సారి బాగా తె. దే.కే పడ్డాయని కొందరు అంటారు. నిజమే కావచ్చు.

భారత దేశంలో హైందవులదే అధిక సంఖ్య అయినప్పటికీ వారి రాజకీయ పక్షంగా పిలువబడే భా. జ. పా.కి కేవలం 7.7 శాతం మాత్రమే వోట్లు రావటం ఆశ్చర్యకరమే. రెండు కమ్యూనిస్టు పార్టీలకీ కలిపి వచ్చినన్ని వోట్లు కూడా ఈ పార్టీకి రాలేదు.

1977లో శ్రీమతి ఇందిరాగాంధీ బాగా ఓడిపోయారు కాని ఆంధ్రప్రదేశ్‌లో కర్ణాటకలో బాగా గెలిచారు. కాంగ్రెసు (ఐ) ఈసారి కర్ణాటకలో బాగానే గెలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో ఓడిపోయింది. దేశం మొత్తం మీద ఎలాగూ బాగా విజయాలు సాధించింది.

కమ్యూనిస్టు పార్టీలకీ, ద్రావిడ మున్నేట్ర కళగానికీ సిద్ధాంతాలు కొన్ని ఉన్నాయి. తెలుగుదేశానికీ, అన్నా ద్రావిడ మున్నేట్ర కళగానికీ కొన్ని సిద్ధాంతాలు ఉన్నాయనే అనుకోవచ్చు.

ఇతర రాజకీయ పక్షాలలో శ్రీమతి ఇందిరాగాంధీ ఆమె "వంశం" పట్ల వ్యతిరేకత తప్ప వేరే ఏ సిద్ధాంతమూ అంతగా కనబడదు.

శ్రీమతి ఇందిరాగాంధీ మతోన్మాదుల తుపాకీ గుళ్ళకి బలి అయిపోయారు. త్వరలోనే ఆమె పేరు చరిత్రలోకి ఎక్కి కాలగర్భంలో కలిసి పోతుంది.

అప్పుడు జనతా, భా. జ. పా. ము.క వగయిరా పార్టీల నాయకులు ఏమి చేస్తారు?

—సూరి

సంస్కృతి గొప్ప కళా ఖండాలని సృష్టించింది. అవి నిజంగా వారి మేధా శక్తికి గీటు రాళ్లన దగినటు-వంటివి. కానీ అదంతా ఆ దేశాలు సుసంపన్నంగా ఉన్నంత కాలమే జరిగింది. ఆ దేశాలు క్రమంగా పేదరికంలోకి దిగజారిపోవడం ప్రారంభం కాగానే వారి మేధా శక్తి కూడా కుంటుపడింది. మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత జరిగిం దేమిటో చూడండి. జర్మనీలో అత్యంత క్రూరుడైన హిట్లర్ ఆవిర్భవిం-చాడు. అయితే ఆ సమయంలోనే మన దేశంలో మహాత్మా గాంధీ, నెహ్రూలాంటి వారు ఉన్నారు. జిన్నాలాంటి వారు కూడా ఉన్నారనుకోండి. అది వేరే విషయం.

భారత దేశాన్ని ఛిన్నాభిన్నం కాకుండా కాపాడింది హిందూ తత్వంలో ఇమిడి ఉన్న సహనమే. భారతీయులు సహజంగానే సహనశీలురు. ఎన్నో పెద్ద మార్పులు, పరిణామాలు సంభవించినా భారతీయులంతా ఒకటిగానే ఉన్నారు. బ్రిటీషు వారు అందుకు భిన్నంగా ఒకరిపై ఒకరు ద్వేషాన్ని పెంచు-కున్నారు. ఆ దేశం రెండు విభిన్నమైన వర్గాలుగా విడిపోయింది. మనలో కూడా వర్గాలూ జాతులూ ఉన్నాయి. కానీ వాటి మధ్య ఉన్న సంబంధాలు మాత్రం ఇంగ్లాండులో లాగా ద్వేషంతో కూడుకున్నటు-వంటివి కావు. అసూయ ఉంటే ఉండవచ్చు కానీ ద్వేషం అన్నది లేదు ఇక్కడ. ఈ ఒకే ఒక్క కారణం వల్లనే ఈ దేశంలో కమ్యూనిస్టులు నెగ్గుకు రాలేక పోతున్నారు. ఇటలీ, స్పెయిన్ దేశాలలో లాగా ఇక్కడ కుడి పక్షానికి చెందిన ఫాసిస్టు పార్టీలు లేవు.

నయిపాల్ వంటి వారు భారత దేశాన్ని అర్థం చేసుకోలేరు. ఎందుకంటే వారికి పాత సమాజాలని అర్థం చేసుకునే శక్తి లేదు కాబట్టి. పాత సమాజాలు పాత సారాయి వంటివి. కాలం గడిచిన కొద్దీ అవి మరింత శక్తిని సంతరించుకుంటాయి. కాలంతో పాటే జ్ఞానం కూడా వృద్ధి పొందుతుంది. ఆ రకమైన మనో నిబ్బరాన్ని నూతన సమాజాలు పూర్తిగా తిరస్కరిస్తున్నాయి. దానిని వారు అనవసరమైన భారంగా భావించి విసర్జిస్తున్నారు. బ్రిటీష్‌వారు దిగజారి పోవడానికి కారణం వారి ఆర్థిక పరిస్థితి దిగనాసిల్లి పోతూ ఉండటమే. అందువల్లనే వారు ఇలాంటి క్లిష్ట సమయంలో కూడా పరిస్థితు-లని ఎదుర్కోడానికి తగిన మానసికమైన మేధా సంపత్తిని కూడదీసుకోలేకపోతున్నారు. పశ్చిమ దేశాలలో ఎప్పుడూ రెండు రకాల సంస్కృతులు ఉంటూ ఉంటాయి. ఒకటి మానసికమైనది, రెండోది విషయ సంబంధమైనది. ఈ రెండూ కలిసి ఉండటం అన్నది వారిలో చాలా అరుదైన విషయం. భారత దేశంలో మన సాంస్కృతిక జీవనం అలా రెండుగా విడిపోవడానికి వీలు లేదు. మనసు ఒక రకంగా, మనిషి మరో తీరుగా ఉండటం ఇక్కడి వారిలో కనిపించదు. కాబట్టే మేధా సంబంధమైన జీవనంలో విచ్ఛిత్తి ఏర్పడదు. వినయ్ భరత్ రామ్ వంటి వ్యాపారవేత్త చక్కని శాస్త్రీయ సంగీత గాన కళావేత్త కాగలడు. ఇటువంటిది పశ్చిమ దేశాలలో కనిపించదు. మనది సుసంఘటితమైన సమాజం. అందువల్లనే అది పరిణతి చెందగలిగింది. దాని సుదీర్ఘ గమనంలో వచ్చే ఎలాంటి పరాజయాల-నైనా అతి సహజంగా ఈ సమాజంలో ఉన్న ప్రతి వ్యక్తి స్వీకరించగలడు. పశ్చిమ దేశాలలో పరా-జయం అన్నది ఒక అసహ్యమైన, అశ్లీలమైన పదం లాంటిదిగా భావిస్తారు. అపజయాన్ని పొందిన వ్యక్తిని అక్కడి సమాజంలో నించి వెలి వేసినట్లే నిర్వచించవచ్చు. మనది చాలా సుతి మెత్తని సమాజం. కనికరంతో, పరాజయం పొందిన వారి పట్ల కూడా, ఎంతో సహనాన్ని ప్రదర్శించే సమాజం మనది. ఇటువంటి సమాజం ఎంత కాలమైనా జీవంతో నిశ్చలంగా ఉండగలదు కానీ అనైక్యత, అస్థిరతలకి లోను కాదు. ఈ చిన్న నిజాన్ని తెలుసు-కోడానికి నయిపాల్‌కి ఎంతో కాల్లుం పట్టింది. అయినా ఇప్పటికైనా ఆయన వెలుగుని చూడగలిగి-నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. □



ఇండెంటింగ్ ఏజెంట్లు :- ఆంధ్రప్రదేశ్ : బాలాజీ టెక్స్‌టైల్ ఏజన్సీస్, 3-4-394, టొబాకో బజార్, సికిందరాబాద్ 500 003, స్టాక్-కం-సేల్స్ డిపో : ఆర్. పి. డిస్ట్రిబ్యూటర్స్, 3-4-394 టొబాకో బజార్, సికిందరాబాద్ 500 003.

MCA/NTC/104/TEL/R

దూరంగా ఆకాశంలో సంధ్య వాలిపోతున్నది.

కుంకుమ ఆరబోసినట్లు ఎఱ్ఱగా, నిండుగా ఉంది ఆకాశం.

ఏపుగా పెరిగిన గడ్డి, గలగల పారే సెలయేరు-

అందులో ప్రతి ఫలిస్తున్న ఎఱ్ఱని కాంతి కిరణాలు – మధుకి ఆ దృశ్యం ఎంత ఇష్టమో!

అందుకే ప్రతిరోజూ ఆ సంధ్యాకాల రమణీయ దృశ్యాన్ని మనసారా చూస్తాడు. ఎప్పుడైనా సంధ్యతో కలిసి ఆ ఆనందాన్ని పంచుకుంటాడు.

'సంధ్య' – ఆ పేరు తన కెంత ఇష్టమో! ఆ రెండు అక్షరాల్లో తన జీవిత సారమంతా నింపుకున్నాడు. మనోహరమైన ఆ దృశ్యం చూస్తూ "సంధ్యా – సంధ్యా" అనుకోవటం తనకి అలవాటు. ఆనందం కూడా. కాని. ఈ రోజు ఈ సుందర దృశ్యం తన హృదయంలో చక్కని ముద్రవేసింది. సంధ్యను శాశ్వతంగా తన దాన్ని చేసుకోవటానికి ఇంతకాలం తర్వాత ఒక నిర్ణయానికి రావటం జరిగింది. దానికి సంధ్య ఆమోదం లభించింది. సంధ్యను పంపి తను మళ్లీ తిరిగి ఆ ప్రదేశానికి వచ్చాడు. ఈ అందమైన వాతావరణం రసిక హృదయాన్ని ఉత్తేజ పరచటమే కాకుండా ఎన్నో మధురోహలు – ఎన్నో బంగారు కలలు. సంధ్య – సంధ్యలో తన జీవితం – తామిద్దరి వైవాహిక జీవితం – చిన్నారి పాపలు – మధు కళ్ల నిండా కాంతి. గుండెలనిండా ఆనందం. ఎప్పుడు ఆకాశం ఎరుపునుంచి నలుపుకి తిరిగిందో తెలియదు. సన్నని సెలయేటి చిరు ధ్వని తప్ప ఇంకేమి వినిపించటంలేదు. మధు నెమ్మదిగా లేచి ఇంటివైపు నడక సాగించాడు.

★ ★ ★

సంధ్య ఇంటి కొచ్చేసరికి ఇల్లు తాళంవేసి ఉంది. బ్యాగ్‌లోంచి తాళం చెవి తీసి తాళంతీసి లోపలి కెళ్లింది. స్టౌ వెలిగించి నీళ్ళు పెట్టింది. మనసు ఆనందంతో పరుగులు పెడుతున్నా ఎక్కడో ఏదో భావన ముల్లులా గుచ్చు-తోంది. అదేమిటో తెలియటం లేదుగాని మొత్తంమీద అడ్డం మాత్రం వస్తున్నది. నెమ్మదిగా లేచి కాఫీ పొడుం డబ్బా తెచ్చింది. సరిగ్గా నాలుగే చెంచాలున్నది. మళ్లీ రేపటికి అప్పు. అప్పుచేసి ఈ కాఫీ తాగక పోతేనేం! ఊహు – పిన్ని, గీత కాఫీ లేకపోతే ఉండలేరు. డికాక్షను మీద చన్నీళ్ళు చల్లి మూతపడేసి పాలగిన్నె స్టౌ మీద పెట్టింది.

'సంధ్యా!' పిలవటంతోనే తలుపు తీసింది సంధ్య. సంధ్య పినతల్లి సుందరమ్మ లోపలి కడుగుపెడూతనే పురాణంలో విశేషాలన్నీ ఏకరువు పెట్ట-సాగింది. ఇది రోజూ ఆవిడ దిన చర్యలో భాగమే! ఆవిడ మాటలు వింటూనే కాఫీ కలిపింది సంధ్య. ఒక గ్లాసు ఆమెకిచ్చి రెండో గ్లాసు తను తీసుకుంది. మిగిలింది ఫ్లాస్కులో పోసి గోడకి తగిలించింది. ఇవన్నీ ఆమెకు అలవాటే! రోజూ చేసే పనులే! నిద్ర లేచిన దగ్గరనుంచి పడుకోబోయేవరకూ తన మెదడుతో పని లేకుండా అన్నీ చెయ్యగలదామె! ఎక్కడ ఏ విషయం గురించి ఆలోచిస్తున్నా ఈ పనులన్నీ యథావిధిగా ఆమె అవయవాలు చేసుకు-పోగలవు. ఇంతలో సుందరమ్మ కూతురు గీత వచ్చింది తాగుతున్న కాఫీ గ్లాసు కిందపెట్టి ఫ్లాస్కులో కాఫీ గ్లాసులో పోసి గీతకందించింది సంధ్య "నేను పోసుకుంటాలే అక్కా," అంటూనే గ్లాసు అందుకుంది గీత. ఆ రోజు శనివారం. అందరూ ఉప్మా చేసుకుని తిని పడుకున్నారు. మ్యాట్నీ సినిమాకి వెళ్లటం, మర్నాడు ఆదివారం కావడంతో గీత కూడా త్వరగానే పడుకుంది. సుందరమ్మ గురక భయాన్ని కలిస్తున్నా సంధ్య మనసు మాత్రం గతంలోని మధుర భావాల మీదికి జారిపోయింది.

సంవత్సరం క్రితం సంధ్యా వాళ్ళు మధు ఇంటి పక్కనే ఉండేవాళ్ళు

కొత్త సీరియల్ ప్రారంభం!




అప్పటి పరిచయం మధుతో మధురంగా అందంగా అల్లుకుపోయింది సంధ్య మనసులో. తన టైపిస్టు ఉద్యోగం ముగ్గురిని పోషించలేక పోవటంతో ట్యూషన్లు చెప్పేది. ఆ సందర్భంలోనే మధు చెల్లెలికి ట్యూషను చెప్పేది. మధు సవతితల్లి సీతాలక్ష్మి. వాళ్ళకి సొంత యిల్లేకాక కొద్దిపాటి ఆస్తి కూడా ఉంది. మధు, చెల్లెలు రమణి – శ్రీనివాసరావుగారి మొదటి భార్య సంతానం. రెండో భార్య సీతాలక్ష్మి. సీతాలక్ష్మి ఓ పల్లెటూరి కరణంగారమ్మాయి. తల్లి, తండ్రి, నాయనమ్మ – వీళ్ళ గారాబంవల్ల పెంచుకున్న మొండితనంతోపాటు – రెండో భార్య స్థానం కూడా దానికి దోహదం చేసింది. పుట్టింటి ఆ పల్లె-టూర్లో సీతాలక్ష్మి అందం వయసు కుర్రాళ్ళని 'ఓ' అని పిలిచింది. తత్ఫలితంగా సీతాలక్ష్మి నాదంటేనాదని తగాదాలు బయలుదేరినయి. అందరూ గొప్పవాళ్ళే. అందరూ కావలసిన వాళ్ళే. 'కరణంగారికి వరుడ్ని' నిర్ణ-యించటం కష్టమైంది. ఇదిట్లా ఉండగా సీతాలక్ష్మి తల్లి దూరపు పినతల్లి కొడుకు శ్రీనివాసరావు. భార్యను పోగొట్టుకొని రెండు సంవత్సరాలు మతిచెడగొట్టుకొని తిరిగి తిరిగి అక్క దగ్గర కొచ్చాడు. ఆ సందర్భంలో షడిరోజులు పల్లెటూర్లోనే ఉన్నాడు. పచ్చని పొలాలు, మామిడి తోటలు, పరుగెత్తే పంట కాలువలు, కలవరపెట్టే సీతాలక్ష్మి అందం – శ్రీనివాసరావు జీవితానికి అర్థం ఉందనిపించింది.

తెల్లగా బలంగా ఉన్న శ్రీనివాసరావు సీతాలక్ష్మిచేత ఆకర్షింపబడటానికి నిజానికి ఎక్కువ కష్టపడలేదు. తల్లి, తండ్రీ రెండవ సంబంధమని మొత్తుకున్నారు. నాయనమ్మ, పిల్లలు కూడా ఉన్నారని గోలచేసింది. ఎవరెన్ని చెప్పినా విధి మాత్రం వినలేదు. నాదే గెలుపంది. ఊళ్ళో పెళ్లి కొడుకులందరూ గొల్లుమన్నారు. శ్రీనివాసరావు నిరభ్యంతరంగా సీతాలక్ష్మిని, సీతాలక్ష్మి అందాన్ని తన స్వంతం చేసుకున్నాడు. వయసు వేడి తగ్గిం తర్వాత కాని సవతి పిల్లల విషయం సీతాలక్ష్మికి కనపడలేదు. ఆ విషయం మనసుకి పట్టేసరికి తనొక చిన్నారి పాపకు తల్లయింది. అప్పుడు తన అందం, తన అర్హత, తన స్థానం అన్నీ ఒక్కసారి గుర్తొచ్చాయి. అప్పటికే

రాగ సంధ్య

కాశీనాథుని సువర్చలాదేవి



రాగసంధ్య

మధుకి పదమూడేళ్ళు. రమణికి పదేళ్ళు. వాళ్ళ పెళ్ళయిన నాల్గేళ్ళకి రాధిక పుట్టింది. రాధిక పుట్టిన మూడేళ్ళకి శ్రీనివాసరావుగారు గుండె జబ్బుతో అకాల మరణం చెందారు. ఈ సంఘటనతో సీతాలక్ష్మి కసంతా మధు, రమణిల వైపు విరుచుకు పడింది. మధు, రమణి ఒక చెట్టు నీడ కింద తలదాచుకున్నారే తప్ప అందులో వారెటువంటి ఆత్మీయతనీ పొందలేకపోయారు. ఒకరి కొకరు తోడుగా ఒకరి కొకరు ధైర్యం చెప్పుకుంటూ భవిష్యత్తు కోసం ఎదురు చూస్తూ కాలం గడపసాగారు.

సంపాదించి సంసారాన్ని పోషించవలసినవాడు కాబట్టి మధుకి ఆప్యాయత... ఆత్మీయత లేకపోయినా చదువు మాత్రం ఓ మోస్తరుగా సాగింది. రమణి పూర్తిగా ఇంటిపన్లలోనూ రాధికని పెంచటంలోనూ మునిగిపోయింది. మధు నిస్సహాయుడైపోయాడు. అప్పుడే ఆరేళ్ళ రాధికకి ట్యూషనుకి వాళ్ళింటికి వెళ్ళేది తను. ఇదంతా మధు ద్వారా తను తెలుసుకుంది. ఒకే పరిస్థితిలో ఉన్న వాళ్ళు – వాళ్ళ జీవిత సమస్యలే వాళ్ళని ఒకచోటుకి చేరుస్తాయి. మధు, రమణి, తను, అదే విధంగా కలిసిపోయారు. సీతాలక్ష్మి ఇచ్చే ఇరవై రూపాయల జీతంకోసం కాక. మధు, రమణిల కోసం తను వెళ్ళేది. తామిద్దర్నీ ఒకరిపై వొకరు ఆకర్షింపబడటంలో పెద్ద ఆశ్చర్యం కూడా లేదేమో! మధుకి తల్లిలేదు. సవతితల్లి. తనకీ తల్లిలేదు. పినతల్లి. పట్టెమంచాలు, పట్టు పరుపులు, కళ్ళనిండా కలలు, మనసునిండా ఆశలూ ఇద్దరికీ లేవు. సంపాదించుకునే దాంట్లో తృప్తిపడి పొందికగా జీవితాన్ని గడిపెయ్యగల ధైర్యం ఇద్దరికీ ఉంది. కాకపోతే తనకి గీత చదువు – మధుకి రమణి పెళ్ళి, ఈ బాధ్యతలున్నాయి. నాలుగైదు నెలల్లో తన బాధ్యత అయిపోతుంది. గీత బి. ఏ. అయిపోతుంది. టైపు, షార్టుహేండు ఇదివరకే అయిపోయింది. గీతకి ఎక్కడైనా మంచి ఉద్యోగమే వస్తుంది.

పోతే రమణి పెళ్ళి. ఆ బాధ్యతని తామిద్దరూ ఉమ్మడిగా భరిస్తారు. పెద్ద పిల్ల రమణిని వదలి రాధికకు పెళ్ళి చెయ్యాలనుకుంటున్నది సీతాలక్ష్మి. అందుకనే మధుకి కోపం. రాధికకు ఈడు, జోడూ–సీతాలక్ష్మి తమ్ముడు రవీంద్ర ఉన్నాడు. సంబంధం వెతకవలసిన అవసరం కూడా లేదు. అయినా రమణిని వదలి రాధికకు పెళ్ళి చెయ్యాలని ఆవిడ ప్రయత్నం. రవీంద్రకి పట్నంలో ఉద్యోగం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆ ప్రయత్నాలు ఫలించిన వెంటనే పెళ్ళిచేసి కూతుర్ని, తమ్ముడ్ని తన దగ్గరే ఉంచుకోవాలని ఆవిడ అభిప్రాయం. ఈ పెళ్ళి జరిగిన తర్వాత మధు, రమణి స్థితేమిటో తెలియదు. అందుకే మధుకి త్వరగా పెళ్ళి చేసుకుని వేరే కాపురం పెట్టాలని కోరిక. అతని ధ్యేయం రమణికి మంచి వరుణ్ణి తీసుకురావటం. రమణి జీవితం అందాల హరివిల్లు కావాలి. అవును–రమణి జీవితం అందాల హరివిల్లు కావాలి. సంధ్య ఆలోచనా స్రవంతితోనే నిద్రలోకి జారిపోయింది.

★ ★ ★ ★

నెలలో మొదటి వారం ఎక్కడ చూసినా జనమే. షాపులు, హొటేళ్ళు, సినిమాలు, రోడ్లు–ఏమిటో మరీ రద్దీగా ఉంటుంది. బ్యాంకుల మాట చెప్పనే అక్కరలేదు. ఆ రోజు నాలుగో తారీఖు. ఆంధ్రా బ్యాంకు విపరీతమైన రద్దీగా, కోలాహలంగా ఉంది. తనకి వచ్చే జీతంలోనే గీత పేర 20 రూ. 'రికరింగ్' వేస్తుంది సంధ్య. ప్రతి నెలా నాలుగో తారీఖున వచ్చి డబ్బు కడుతుంది గీత. కౌంటరు దగ్గర మూర్తి పన్నెండైనా గీత రాకపోయేసరికి కంగారు పడుతున్నాడు. ఇంకో అర గంట దాటితే టైమయి పోతుంది. శనివారం. గీత ఇంకా రాలేదేమా అని అతను కళ్ళు వెతుకుతూనే ఉన్నాయి. ఖచ్చితంగా నాలుగో తారీఖున వస్తుంది గీత. డబ్బు చేతికిస్తూ నవ్వుతుంది. ఆ నవ్వంటే మూర్తికెంత ఇష్టమో! ఆ నవ్వు కోసం నెల రోజులు వెయిట్ చేస్తాడతను. తటిల్లతలా తళుక్కుమని క్షణంలో వెళ్ళిపోతుందామె. అయినా ఆ మెరుపుకోసం అతను ఓపిగ్గా ముప్ఫయి రోజులు ఎదురు చూస్తాడు. అతనికి ఆ నిరీక్షణలో ఒక ఆనందం, తృప్తీ! అన్ని రోజుల నిరీక్షణా ఆ నవ్వుతో – ఆ క్షణంతో పరిణతి చెందినట్లుంటుంది. చివరికతను విసుగ్గా సీట్లోంచి లేవబోతుండగా వచ్చింది గీత. మూర్తి కళ్ళు తళుక్కుమన్నా అంతలోనే నిగ్రహించుకుని గంభీరంగా "సారీ మేడమ్, టైమయిపోయింది. శనివారం-కదా!' అన్నాడు "ఎంత త్వరగా వద్దామనుకున్నా బస్సందలేదండీ! ప్లీజ్, మళ్ళీ ఇంతదూరం రాలేను. కాస్త 'ఫేవర్' చెయ్యండి"

"వీల్లేదండి – టైమయిపోయింది. నేనేం చెయ్యలేను" బింకంగా అన్నాడు మూర్తి.

'అంతేనంటారా!' నీరసంగా అంది గీత.

'అంతే' – మొండిగా అన్నాడు మూర్తి.


ఎఱ్ఱబడ్డ ముఖంతో గిరుక్కున తిరిగి వెళ్ళిపోయింది గీత.

మూర్తి ఏదో తమాషా చేద్దామనుకున్నాడేగాని నిజంగా గీత అట్లా వెళ్ళిపోతుందనుకోలేదు. సాయంత్రం దాకా ఏదో విధంగా గడిపి అయిదు గంటలకల్లా బయటపడి బస్‌స్టాపు కొచ్చాడు మూర్తి. అయిదు గంటలకి సాధారణంగా కోఠీ బస్సు స్టాపులో నిలబడుతుంది గీత. కాని, ఆ రోజు శనివారం. సాయంత్రం దాకా ఆగక పోవచ్చు. అక్కడెక్కడా గీత జాడ కనబడలేదుగాని బస్సు మాత్రం నిండుగా ఒరిగిపోతూ వచ్చింది. అతికష్టం-మీద శరీరాన్ని బస్సులో ప్రవేశపెట్టగలిగాడు మూర్తి. తొక్కితే ఊరినట్టు బస్సంతా జనం కిటకిటలాడుతున్నారు. కండక్టరు 'జరగండి. జరగండి' అని గోలగా అరుస్తున్నాడు. బస్సులో రద్దీకి తగ్గట్టే డ్రైవరు కూడా తన ప్రతిభ చూపిస్తున్నాడు.

ఒక్కొక్క ఊపుకి ఒక్కొక్కళ్ళ మీద విరుచుకు పడుతున్నారు జనం. మగవాళ్ళకు భలే ఆనందం. అందులో ఆడవాళ్ళ దగ్గరగా నిల్చున్న వాళ్ళ సంగతి చెప్పనే అక్కరలేదు. డ్రైవరు సహకారం కాస్త – వీళ్ళు తీసుకొనే అవకాశం కావలసినంత! కాని, మూర్తి మాత్రం తనంతట తనుగా ఏ అవకాశమూ తీసుకోకుండానే డ్రైవరు సహకారంతో ఒక్క ఊపుతో ముందుకు పడ్డాడు. ఆధారంకోసం విధిగా ముందున్న రెండు భుజాలు పట్టుకున్నాడు. గిరుక్కున వెనుదిరిగి 'ఛీ! ఛీ' అంటున్నామెను చూసి ఆశ్చర్యంగా 'గీతా!' అన్నాడు మూర్తి.

విశాఖపట్నం రోటరేక్టు క్లబ్ (విశాఖ మెట్రో పొలిటన్) వారు నిర్వహించిన అందాల పోటీలో నెగ్గిన ఆంధ్ర విశ్వ విద్యాలయం విద్యార్థిని కుమారి లక్ష్మి, ఆమెకి కిరీటం అలంకరించిన కేంద్ర ఫిల్ము సెన్సార్‌బోర్డు సభ్యుడు శ్రీ టి. సుబ్బరామిరెడ్డి.





"మీరా!" మళ్ళీ 'ఛీ, ఛీ' అంది గీత.

"గీతా! నన్ను క్షమించండి – పొరపాటయి పోయింది. ప్లీజ్ –" మూర్తి మాటలు వినిపించుకోకుండా ముందుకి తిరిగింది గీత. ఇంతలో వాళ్ళు దిగవలసిన 'స్టాప్' రావడంతో గీత, ఆమె వెనకాల సంధ్యా ఇద్దరూ దిగిపోయారు. హడావుడిగా మూర్తి కూడా దిగాడు. ఎంతో ఆదుర్దాగా ఎన్నో మాట్లాడాలని వాళ్ళ వెనకాలే దిగిన మూర్తికి గీతతో పాటు ఇంకో స్త్రీ కూడా ఉండటం పెద్ద ఆశాభంగమే అయింది. ఇద్దరూ మౌనంగా చకచకా నడిచి-పోతున్నారు. ఆ లైట్ల కాంతిలో దూరంనుంచి చూస్తే ఇద్దరూ వెన్నెల బిళ్ళల్లా మెరిసిపోతున్నారు. వాళ్ళు కనుమరుగయ్యేదాకా నిశ్చేతనంగా నిలబడ్డ మూర్తి చాలా సేపటికి ఇల్లు చేరుకున్నాడు.

* * * *

'నా అందం గురించిన ప్రసక్తి నీతో తీసుకు రావడానికి అతనికెంత ధైర్యం?' రోషంగా అంది సంధ్య.

"ఇందులో తప్పేముంది సంధ్యా! అతను నా క్లోజ్ ఫ్రెండు. నా కష్టాలు పంచుకున్నట్లే నా సుఖాలు కూడా పంచుకుంటాడు. నిజానికి నాకూ అతనికీ భేదం లేదు.' చేతిలో గడ్డి పరకలు దూరంగా విసురుతూ అన్నాడు మధు.

"మధూ! నా కెందుకో అతని ప్రవర్తన ఎక్కువ నచ్చలేదు. ఆ అతి చనువు – ఆ కొంటె చూపులు – అబ్బ – నాకు చాలా అసహ్యంగా ఉంది' సంధ్య ముఖం ఎఱ్ఱబడింది.

"నువ్వు మరీ ఆవేశపడుతున్నావు. శ్రీకాంత్ పైకి అలా ఉంటాడుగాని అతని హృదయం చాలా మంచిది. నేను చదువు సాగించుకుంటున్నాను అంటే అది అతని చలవే. సంధ్యా! అతన్నేమైనా అంటే నాకు నిజంగా కష్టంగా ఉంటుంది.

జేవురించిన ముఖంతో సంధ్య నిశ్చలంగా మధుని చూస్తూ కూర్చున్నది. కొంత సేపటికి ఇద్దరూ మౌనంగా బయలుదేరారు.

'సంధ్యా!' శ్రీకాంత్‌కి పొద్దున మన వివాహం గురించి చెప్పాను. నిజంగా ఎంత సంతోషించాడనుకున్నావు! నువ్వేదో అతన్ని అలా నిందిస్తున్నావు-కాని....'

'పోనిస్తూ, అతని గొడవెందుకు – మధూ, నీకు కోపం వస్తే, చెప్పలేను కాని, నిజం చెప్పాలంటే అతనంటే నాకసహ్యం!'

'సంధ్యా!' అతని తీవ్రతకు దిమ్మెరపోయింది సంధ్య. రెప్పపాటు కాలంలో అతను వస్తున్న ఆటోను ఆపి ఎక్కి వెళ్ళిపోయాడు.

అతని కోపానికి, ఆవేశానికి దిగ్భ్రాంతురాలై సర్వం మర్చిపోయి చూస్తూ నిలబడి పోయిందామె. చాలా సేపటికి తన నెవరో పిలుస్తున్నట్టుగా తెలిసికొని తలతిప్పి చూసింది. లేత ఆకు పచ్చరంగు డ్రస్‌లో శ్రీకాంత్ ఎదురుగా నిలబడి ఉన్నాడు.

"ఏమిటి సంధ్యగారూ! ఈవేళప్పుడు ఒంటరిగా పేవ్‌మెంట్ మీద నిలబడి ఉన్నారేమిటి? మధూ వస్తానని రాలేదా?"

చురుక్కున చూసింది సంధ్య. అతని ముఖంలో ఎగతాళిలేదుగాని అతని మీద సదభిప్రాయంలేని ఆమె కళ్ళకి అతని కళ్ళల్లో కొంటెతనం చెంపదెబ్బలా తగిలింది. కొంటెతనం అతని కళ్ళకు సహజమని తెలియ-దామెకు. 'రండి! మిమ్మల్ని డ్రాప్ చేస్తాను.' నెమ్మదిగా, మృదువుగా ఉందతని కంఠం.

సంధ్య సమాధానం చెప్పకుండా చకచకా నడక సాగించింది. ఇంటి కొచ్చే-వరకూ ఆమె కాలివేగం తగ్గలేదు. ఆయాసంగా చెంపలమీద కారుతున్న చెమటని తుడుచుకుంటూ ఇంట్లోకి వెళ్ళబోతున్న సంధ్య ఎందుకో వెనక్కు తిరిగి చూచింది. సన్నగా ఉన్న సందు మొదటి భాగంలో నెమ్మదిగా కదలిపోతున్న తెల్లని కారుని చూచి, అప్రయత్నంగానే 'ఛ' – అనుకుంటూ లోపలి కెళ్ళిపోయింది.

లోపలి కెళ్ళిన ఎంతోసేపటివరకూ ఆమెకు ఏదో తెలియని ఆరాటంగానే ఉంది. ఆనందంగా మధురంగా సాగే తమ జీవన ప్రవాహంలో ఏదో చిన్న అలజడి – చిన్న సుడిగుండం – మధుకి శ్రీకాంత్‌తో స్నేహం అంత అపురూపమా! తనేమన్నదని అతను అంత దెబ్బతిన్నాడు. శ్రీకాంత్ – ఈ మూడుక్షరాలు తనకెంత అసహ్యమో – తననెంత చలింప చేస్తున్నయ్యో మధుకెలా తెలుస్తుంది. మధుకి ఎక్కడైనా మంచి ఉద్యోగం రావాలి. మధుతో తను దూరంగా శ్రీకాంత్ నీడకూడా పడనంత దూరంగా వెళ్ళిపోవాలి. మధు – తన జీవితానికి వెన్నెల రేఖలా – మధుర విపంచిలా –

'సంధ్యా' – నాలుగుసార్లు పిలిచినా పలకవేమే!' ఉలిక్కిపడింది సంధ్య.

'ఏం పిన్నీ'

'ఏం లేదూ – గీతకి కొత్తగా మెళ్ళో ఏమీ లేకపోతే బాగుండలేదు. వయసొచ్చిన పిల్ల – రేపెవరైనా చూడటానికొస్తే మరీ నాసిగా ఉంటుందే ఎక్కడైనా అప్పో సొప్పో చేసి పిల్లదాని మెళ్ళో ఒక చిన్న గొలుసు చేయిస్తే బాగుంటుందేమో ఆలోచించు' చాలా మామూలుగా చెప్తున్న సుందరమ్మ-కేసి వింతగా చూసింది సంధ్య. అసలే మనసు చికాకుగా ఉందేమో సుందరమ్మ ధోరణి చూసిన సంధ్యకు పిచ్చెక్కినట్లయింది. ఒక్కసారిగా పొంగిన కోపాన్ని దిగమింగి సాధ్యమైనంత నెమ్మదిగా అంది.

"పిన్నీ, దీనికి ఒకటే మార్గం – కాటికి కాళ్ళు చాచుకున్న ఒక లక్షాధికారి ముసలి పీనుక్కి నన్ను కట్టబెట్టాలి. అప్పుడు తప్ప మన దరిద్రం తీరదు' బియ్యం కడిగిన గిన్నె పొయ్యిమీద పెడుతూ అంది సంధ్య. 'అయ్యో, అయ్యో! ఎంత మాటన్నావే! పిల్లది – ఒక్క గొలుసు పాత కూడా లేదనుకున్నానుగాని – నువ్వింత లేని మాటలనుకుంటావని తెలియదు తల్లీ – ఎందుకంత నిష్ఠూరం. మంచీ చెడూ చెప్పుకోవాలిగాని, కక్షలు వెళ్ళగక్కుకుంటారా – ఇంకా ఏదో ఆ మధు స్నేహితుడు శ్రీకాంత్‌కి మనపిల్ల నచ్చుతుందేమో – మధుని కదిపి చూద్దామనుకున్నానుగాని....' ఈ విధంగా సాగిపోతున్న

బాటసారి!

పగటి అంచుల నుండి
రాత్రి అంచులదాకా
పయనిస్తూ –
ఎండలో ఎండిన గొంతుక్కి
ఎడారిలో నీరు వెతుక్కుంటూ
ఆకలిగా వున్నప్పుడు
వాయు భక్షణ గావిస్తూ
హిమాలయ శిఖరం చేరాలో
కన్యాకుమారీ అగ్రం చేరాలో
గమ్యం
గోచరించక తిరిగేవాడు
బహు దూరపు
బాటసారి!

—తమ్మిశెట్టి రామారావు

[illegible] కూరలోకి అల్లం తరుగుతున్న సంధ్య వేలు కసుక్కున కోసుకుంది

ఏమిటి పిన్ని – ఏమన్నావ్! శ్రీకాంత్ మన గీతని చేసుకుంటాడని నువ్వంటున్నావా! ఆ శ్రీకాంత్ – ఆ పొగరుమోతు- గీతని చేసుకుంటాడని నువ్వు ఆశిస్తున్నావా! అమ్మో! పిన్నీ! ఎంత ఎత్తు వేశావు'– కోపంతో ఊగిపోతున్న సంధ్యను ఒక్కక్షణం రెప్పవెయ్యటం ఆపి చూసింది సుందరమ్మ

'చూడు – దాని తలరాత మంచిదైతే శ్రీకాంత్ చేసుకుంటాడా! వాడి తల్లో జేజెమ్మ చేసుకుంటాడా! ఇవ్వాళ నీ ధోరణి బాగున్నట్టు లేదు రేపు మాట్లాడుకుందాంలే!' వీధి అరుగుమీద పొరుగింటి కమలమ్మతో కాలక్షేపానికి బయటకు వచ్చింది సుందరమ్మ రాత్రి భోజనాలు ప్రశాంతంగా గడిచిపోయినయి వంకాయ కూరలో అల్లం ఘాటుకి కళ్ళు ముక్కు వాచిపోయినా సుందరమ్మ కిక్కురు మనలేదు గీత రెండు మూడుసార్లన్నా ఎవరికివారు గంభీరంగా ఉండటంతో మాట్లాడకుండా తినేసి వెళ్ళిపోయింది

వేసవికాలం వెన్నెల రాత్రేమో – చల్లగాలికి ముగ్గురూ దొడ్లో పక్కలు పరుచుకున్నారు ఆ రోజు మూర్తితో ఘర్షణ తరువాత గీత మళ్ళీ అతనికి కనబడలేదు వద్దనుకున్నా మూర్తిరూపం ఈ పదిరోజులనుంచి కళ్ళకు కనబడుతూనే ఉన్నది మూర్తి అందమైనవాడే! కాస్త రంగు తక్కువ అయినా ఆ కళ్ళల్లో ఏదో ఆకర్షణ ఉంది పాపం, ఆ రోజు తనెంత విసుక్కున్నది ఏమనుకున్నాడో ఏమో! మళ్ళీ అతని ముఖం చూడటం ఎలా! నిజానికి ఇద్దరి తప్పులేదు అయినా ఎందుకో తగాదా పడ్డారు మూర్తికి పెళ్ళయిందా! తన ఆలోచనకి తనకే నవ్వొచ్చింది గీతకు పెళ్ళయితె తనకేం – కాకపోతే తనకేం – కాకపోతే – కాకపోతే అవును – కాకపోతే గీత పెదవులమీద మధురహాసం కళ్ళమీద ఏదో మెత్తని బరువు – చల్లనిగాలి – వెచ్చని ఆలోచనలు – నిద్ర తెర హాయిగా చల్లగా జారింది

సంధ్యకి ఎంతకీ నిద్ర రావటంలేదు ఈ బరువు బాధ్యతలనుంచి ఎంత త్వరగా తప్పించుకుందామన్నా తప్పేటట్టుగా లేదు పిన్ని ఎంత అసాధ్యురాలు లక్షాధికారి అల్లుడు కావాలను కుంటున్నది అతని డబ్బునే చూస్తున్నది కాని, బంగారంలాంటి గీత జీవితం ఏమవుతుందో నన్న ఆలోచనేలేదు తన కూతురు బంగారు నగలు దిగేసుకొని – కార్లల్లో తిరుతుందనుకుంటున్నదే కాని వెళ్ళి వెళ్ళి బంగారు పంజరంలో బందింపబడుతుందని తెలియటంలేదు

అయినా శ్రీకాంత్ – కొన్ని లక్షల కదికారి – విద్యావంతుడు – లోకం దృష్టిలో పెళ్ళికొడుకు కుండవలసిన ముఖ్యాతి ముఖ్యమైన క్వాలిఫికేషన్లు ఉన్నవాడు – గీతని – ఒక సామాన్య కుటుంబం – కాదు – ఒక పేద కుటుంబంలో పుట్టిన పిల్లని చేసుకుంటాడని పిన్ని ఊహ! గీత అందమైనదే! అయితే ఎంత అందమైనది! మగవాడిని పిచ్చెక్కించే అం[illegible]మా! కాదు.. ఎన్నటికీ కాదు చటుక్కున సంధ్య మనసులో ఒకనాటి సంఘటన మెరుపులా మెరిసింది ఆ రోజు – మధు, తను సంధ్యాకాలపు వింత అందాన్ని తర్కించుకుంటూ నవ్వుకుంటున్నారు చేతిలో నిమ్మకాయ పిండిన సెనగ పప్పు తింటూ మధ్య మధ్యలో మిరపకాయ ముక్కలు నములుతూ కారంతో కళ్ళల్లో నీళ్ళు తిరుగుతుంటే ఒకరిని చూచి ఒకరు నవ్వుకుంటున్నారు

'సంధ్యా ఈ కారం పోవాలంటే ఏం చెయ్యాలో తెలుసా! కొంటెగా వున్నయి అతని కళ్ళు


సంధ్య కళ్ళు ఆత్రంగా అతను ఏం చెప్తాడా అన్నట్టు చూస్తున్నయి

అతని కళ్ళు ఆమె వైపు ఆర్తిగా తిరిగినయి

'మన ఇద్దరి పెదవుల [illegible]దువునూ

ఏవోయ్ మధూ! మధువంటున్నావు ' గంబీరంగా, నవ్వు నిండిన గొంతుతో అంటున్న అతని వైపు ఉలికిపాటుతో చూచారిద్దరూ! ఎదురుగా శ్రీకాంత్! అతనిలో ఏదో గాంభీర్యం మనుషుల్ని మాట్లాడ నివ్వదు! అతని ముందు గొంతెందుకో మూగబోతుంది

(ఇంకా ఉంది)






మాటలకు మౌనానికి
మధ్య మధుర క్షణాలు
ఏదియేమయినా ఫరవాలేదనుకొనే మధుర క్ష
మీ జీవితంలో ఎన్నో. మౌనసామ్రాజ్యం వ
ఉద్వేగపూరితమైన నవ్వుతో—ఏకమైన వే
ఇంకెవ్వరూ, కాదు ఈ ప్రపంచమే ఏమైనా
లేదు నిజమే. మీకు ఈ మధుర క్షణాలకు
ఏదీ అడ్డురాకుండా ఉండేందుకు అవసరమై
కోహినూర్ లేత ఎఱుపు మీ మృదువైన అ
చనలకు సున్నితత్వానికి రక్షణనిస్తుంది. శ్రే
లేటెక్స్‌తో తయారుచేయబడినది. పూర్తి ర
నివ్వడానికి ఎలెక్ట్రానిక్ సాధనాలతో పరీక్ష
బడినది. మృదువుగా ఉండేందుకు ల్యూబ్రికే
చేయబడింది.
KOHINOOR
సరిక్రొత్త
ప్యాకింగ్‌లో
ముచ్చటగా
KOHINOOR
లేత ఎఱుపు సుకుమారమైన కండోం
tk తయారి.

జీవన ఋతువులు

కొమ్మిడి మత్స్యేంద్ర రెడ్డి



"పదకొండు గంటలకు కొత్త కలెక్టరుగారు చార్జ్ తీసుకుంటున్నారు అందరూ సీట్లలోనే కూర్చోండి!" పి ఏ హెచ్చరికతో ఎవరి కుర్చీల్లోకి వాళ్ళొచ్చి కూర్చున్నారు కొత్త కలెక్టరు ఎలా వుంటాడో వూహించాలని ప్రయత్నిస్తూ

ఈ వార్త తెలిసిన వారం రోజుల నుండీ భారతి మాత్రం గతంలోనే బ్రతుకుతూంది

ఎన్నేళ్ళయింది? పదేళ్ళయిందేమో

ఎమ్మే మొదటి సంవత్సరం టెర్మ్ హాలీడేస్‌లో హిస్టరీ డిపార్టుమెంటు, స్టడీ టూర్ చేసినప్పుడు మొదటి సారిగా అతడి పరిచయం ఏర్పడింది

"ఏమిటీ అందరూ తాజ్ సౌందర్యాన్ని తనివితీరా అనుభవిస్తుంటే మీ రిక్కడ " చేతులు ముందుకు కట్టుకుని, పక్కగా వస్తూ అన్నది

తాజ్‌మహల్ వెనకభాగం పిట్టగోడపై మోచేతులానించి వంగి నిల్చున్న మాధవ నిటారయ్యాడు ఆమె కంఠధ్వనికి "ఆఁ ఏదో చూస్తున్నాను!" నవ్వాలని ప్రయత్నిస్తూ యిబ్బందిగా అన్నాడు

అతడి మోహమాటాన్ని, ఆడపిల్ల తనంతట తానుగా పలకరించినప్పుడు కలిగిన ఆ తడబాటునూ చూస్తూ, స్వచ్ఛంగా నవ్వింది భారతి "అదే! అందరూ అక్కడవుంటే మీరు మాత్రం ఒంటరిగా ఈ నీటిని చూస్తున్నారేమిటీ, అని " మళ్ళీ అదే మాట అడుగుతూ

"చక్రవర్తి పవిత్ర ప్రేమకు, ప్రత్యక్ష సాక్షయిన ఈ యమునను చూస్తుంటే ఆ నీటిలో అప్పటి దృశ్యాలు కనిపిస్తున్నట్టనిపిస్తూంది. జాగ్రత్తగా వినండి భారతిగారూ ప్రవహిస్తున్న ఆ శబ్దాల్లో ఆ ప్రేమ గాథ వినిపించడంలేదూ ? నాకు మట్టుకు ఆ తాజ్‌మహల్ కంటే, ఈ యమునే అపురూపమూ అదృష్టవంతురాలూ అనిపిస్తున్నది "

శశికాంతుడి చల్లని కిరణాల జల్లులలో తడిసి ముద్దయి పులకరించి పోతున్న ప్రకృతి మెత్తగా చల్లగా వీస్తున్న పిల్ల గాలికి ఎగిరి ముందుకు పడిన జుత్తూ చెంపలపై నిండుగా గొంతుకపై దాకా దట్టంగా పెరిగిన గుబురు గడ్డం తన్మయత్వంతో చెప్పుకుపోయే అతడిని కనురెప్ప కూడా కొట్టకుండా చూస్తుండి పోయింది

ఆరు నెలలుగా గమనిస్తూంది క్లాసులోనూ, బయటా అత డెప్పుడూ ఎవరితోనూ మాట్లాడడం గాని కలవడంగాని చూడలేదు ఎంతో అవసరమయితే తప్ప, ప్రొఫెసర్స్‌తో కూడా ఎప్పుడో అదీ ముక్తసరిగా హీరోయిన్స్‌గా పేరు తెచ్చుకున్న అమ్మాయిలు కామెంట్సు చేసినా వినీ, వినబడనట్టే వెళ్ళిపోయేవాడు బస్సు దిగగానే క్లాసూ లేకపోతే, ఏ చెట్టు క్రిందనో తల క్రింద చేయి మలచుకుని వెల్లకిలా పడుకోవడం అదీ తప్పితే, లైబ్రరీ అతడి దిన చర్యను తానెంతో జాగ్రత్తగా గమనించింది

"ఎక్కడి కెళ్ళాలి? అయ్ విల్ డ్రాప్ యూ!

నడచి వెళ్తున్న అతడి పక్కగా కారాపి, అడిగింది ఒకనాడు.

వులిక్కిపడి, పక్కకు గెంతినంత పని చేశాడు కారు పైకే వచ్చేసినట్టు

కిటికీలోంచి వంగి మళ్ళీ అడిగింది వచ్చే నవ్వాపుకుంటూ

ఫరవాలేదండీ దగ్గరే తత్తరపాటుగా జవాబిచ్చాడీసారి

"మరేం ఫరవాలేదు! డోర్ తెరిచి ఆహ్వానించింది

థాంక్సండీ కాని కాని నేను లైబ్రరీ కెళుతున్నాను! ఎప్పుడు ఎటువైపు నుండి తప్పించుకు పోవాలా అన్నట్టు దిక్కులు చూస్తూ నసిగాడు

ఇంకేం అనలేక పోయింది ఆ తర్వాత

అప్పటినుండే అతడంటే ఏదో కుతూహలం ఆ వ్యక్తిత్వమంటే గౌరవం అప్రయత్నంగానే పెరిగి పోయినయి కాని పరిచయం మాత్రం ముందుకు సాగలేదు

ఈ ఇరవై రోజుల యాత్రలో, అతడితో యిప్పటివరకూ ఎవరికీ సాధ్యపడని స్నేహానికి బీజం వెయాలని ముందే నిశ్చయించుకుంది

"నన్ను చూసి మీరూ పరధ్యానంలో పడిపోయారే " బెరుకు కాస్త తగ్గినాక చిరునవ్వుతో అన్నాడు మాధవ

ఆలో చన్లలోంచి తేరుకుంటూ నవ్వింది భారతి

"ఏడడుగులు కలసి నడిస్తే వారు మిత్రవుతారని అంటారు కొందరి విషయంలో నాలుగు మాటలతో నే, అభిరుచులు అతుక్కు పోతాయేమో మరి!" మృధువుగా అంది

ఆ పలుకుల్లోని భాష్యాన్ని చదవాలనే ప్రయత్నించాడు మాధవ్ ఆ క్షణం

కాని, అంతలో నే అడ్డుకుంది భారతి

"ఫ్రాంక్‌గా చెప్పాలంటే మాధవగారూ మీతో స్నేహం చేయాలని, యూనివర్శిటీలో మిమ్మల్ని చూసినప్పటి నుండీ ప్రయత్నిస్తున్నాను మీరెప్పుడూ అవకాశమే ఈయలేదు ఎందుకు? మీకు పరిచయాలు నచ్చవా?' ఎంతో తేలిగ్గా అందామనుకున్నా సూటిగానే అడిగేసింది అడిగినాక, అతడేం చెప్తాడో నని నిరీక్షించింది

వాస్తవం

పదవుల కోసం
పార్టీలు మారుస్తున్న
పాలకులకన్నా
పట్టెడు కూటి కోసం
పడుపు వృత్తి చేస్తున్న
పతితలే మిన్న!

—గాదిరాజు మధుసూదనరాజు

వెంటనే జవాబియ్యలేదు మాధవ గోడనానుకుని బొటన వేలితో మెరుస్తున్న చలువ నేలపై గీతలు గీస్తూ వుండిపోయాడు

పరిచయాలు వింత అనుభూతులు భారతిగారూ! మిమ్మల్ని మొదటి సారిగా చూసినప్పుడు నాకూ మీకు లాగే అనిపించిందంటే నమ్మరేమో! కాని కాని నేను పెరిగిన పరిస్థితులు నా వాతావరణం ఇతరులపట్ల నా ప్రవర్తనని, దృక్పధాన్ని మార్చేసినయి బుద్ధి తెలిసినప్పటినుండీ నా అంతట నేనుగా ఎవరితోనూ పరిచయం పెట్టుకోలేదు స్నేహం చేయలేదు చెయాలని కూడా ప్రయత్నించలేదు అది నా బలహీనతే కావచ్చు మరి!

అదేమిటి అంత ఒంటరితనం ఎలా భరిస్తున్నారు ? వింతగా తోచిన అతడి మాటలకు విస్మయంగా అడిగింది విశాలమయిన కనుదోయిని టప టప లాడిస్తూ

నవ్వాడు మాధవ

పసివాడి నవ్వులా అమాయకంగా ప్రతిఫలిస్తున్న ఆ దరహాసం ఆమెను ముగ్ధురాలిని చేసింది

ఏమో గతంలోని ప్రతి అనభవం నన్ను ఏకాంతం వేపే తోసుకుంటూ పోయింది చివరకు ఆ ఏకాంతంలోనే ఆ నిశ్శబ్దంతోనే ముచ్చటించడం నేర్చుకున్నాను బ్రతకడం అలవాటు చేసుకున్నాను


కాని ఈ అరగంటలోనే నాతో మాత్రం ఎంతో పరిచయమున్న వాడిలా కలసిపోయారు మీ జీవితమేమిటో నాకు తెలియదంటీ మీకు చెప్పగలిగిన దాన్ననీ అనుకోవడం లేదు కాని కాని మాదవగారూ స్నేహంలో మల్లెలంత గుబాళింపు వుంది మీరన్నట్టు ఈ యమునకున్నన్ని మధురానుభూతులూ వున్నాయి ఎటొచ్చీ వాటిని పొందే నేర్పు మనకుండాలి అంతే ! అల్లరిగా సందడి చేస్తున్న వెంట్రుకలను వెనక్కి తోసుకుంటూ ఎగిరెగిరిపోవాలని ఉబలాటపడుతున్న పైటను వేళ్లతో నొక్కిపెడుతూ మంచస్వరంతో అంది


తదేకంగా ఆమె హావాబాలనే గమనిస్తున్న మాధవ గుండెల్లో విపరీతమైన సంచలనం చెలరేగింది ఆ వెన్నెలకన్నా మల్లెలకన్నా మత్తయిన పరిమళం, వాస్తుశిల్పి అపురూపంగా చెక్కినట్లున్న ఆ రూపం ప్రతి కదలికలోంచి అలలు అలలుగా వచ్చి తాకుతున్నప్పుడు పూర్తిగా

తాకేంత దగ్గిరగా, ఒక విదమైన నృత్య బంగిమలో నిల్చున్న భారతినే చూస్తుంటే అనిర్వచనీయమైన వుద్వేగం అతడిని వుప్పెనలా ముంచెత్తి వుక్కిరి బిక్కిరి చేసింది ఇన్నాళ్ళు గుండెల్లోనే గూడులా నిర్మించుకున్న ఒంటరితనం ఆమె సాంగత్యంలో భళ్ళున పగిలిన అనుభూతి ఎగసిపడిన ఏవేవో కోరికలూ బావాలూ ఆద్యాత్మకంగా చూస్తుండిపోయిన అతడి చూపులకు అడ్డంగా ఒక కన్నీటి పొర చప్పున తెరగా వాలింది

★ ★ ★

ఏమిటీ దిక్కులు చూస్తూ ఎదో వెదుక్కుంటున్నారూ మూడు రోజుల తర్వాత బృందావనంలో నడుస్తున్నప్పుడు అడిగింది భారతి





ఈ పిల్లగాలిలో తేలిపోతున్న వేణు నాదాలు వింటున్నాను నిజం భారతీ అలనాటి నీలమేఘశ్యాముడు ఇప్పటికీ ఇక్కడే ఎక్కడో ఏదో చెట్టుమాటున ఇంకా దాక్కున్నాడేమోననిపిస్తూంది ఏదో పొదచాటున ఇంకా రాధమ్మతో గుసగుసలు పోతున్నాడేమోనన్న భ్రాంతి

అబ్బ! ఎంత అందమైన భ్రాంతి అది! పది రోజులు అతడి నీడగా మెదలిన భారతి విపరీతంగా చలించిపోయిందా వూహకు మొట్టమొదటిసారిగా తనే ఆ రాధమ్మగా మాధవుడితో పాటు. ఆ బృందావనిలో కరగి లీనమై ఆ వాయు తరంగాల్లో కొట్టుకుపోతున్నట్టనిపించింది

నాలుగు గంటలపాటు గడిచిన ఆ బృందావనిలోనే ఎంతో కాలంగా లోలోనే సుళ్ళు తిరుగుతున్న వారి స్నేహానికి ఆరోగ్యకరమైన అంకురార్పణ జరిగింది

ఈ క్షణంనుండీ నేను భారతిని నీవు మాదవ! ఇప్పటిదాకా వున్న ఆ 'గారూ' అన్న రెండక్షరాలనూ శాశ్వతంగా చెరిపేస్తున్నాను!

మనసారా నవ్వాడా మాటలకు మాధవ జీవితంలో మొదటిసారిగా

రెండవ సంవత్సరంలోకి ప్రవేశించేసరికి.... ఆ స్నేహలత ఎన్నో యుగాల కాలాన్ని నింపుకుని బలంగా అల్లుకుపోయింది

'నీజ్ఞాపకం నా జీవితంలోనే 'అతి ముఖ్యమైన



ఇటీవల అంతర్జాతీయముగా జరిగిన ఉత్సవములలో ఇంగ్లండు, జర్మనీ, బెల్జియం, హాలెండు పర్యటించి (మాస్క్‌డ్ డాన్సెస్) ఆంధ్ర దేశపు ప్రతిరూపు నాట్యములలో శివతాండవ ప్రదర్శనలిచ్చి వచ్చిన కూచిపూడి నాట్యాచార్యులు శ్రీమాన్ సి. ఆర్. ఆచార్యులుగారు (అహమ్మదాబాదు)

జీవన ఋతువులు


సంమటన బారతీ మనిషికి మరో మనిషిని మించిన తోడు ఈ సృష్టిలో వేరొకటి వుండదన్న నీ సాంగత్యమే బోధించింది


లైబ్రరీ మెట్లు దిగుతున్న భారతి ఆ మాటలన్న మాధవ వేపు తలతిప్పి చూసింది. అలా అనుకోవడానికి కారణం నాకన్నా అదిగో అటుచూడు ఆ ఆకాశాన్ని అందుకుంటున్న నీ వ్యక్తిత్వానిది మంచి మనసుది! అంటూ

ఆ తర్వాత హఠాత్తుగా ఆమె కాలేజికి రావడం మానేసింది నెలరోజుల తర్వాత వచ్చినప్పుడు మాత్రం ప్రకృతిలో ఏదో భయంకరమైన విధ్వంసం జరిగినంత అలజడి ఆ మంగళ సూత్రాలనూ ఆ పాదాలకు మెట్టెలను చూస్తూనే నిశ్చేష్టుడై. పాలిపోయిన ముఖంతో నిల్చున్న మాధవ భారతిలోని నరాలన్ని పటపటమని తెగిపోతున్నట్టనిపించింది

నాన్నగారి బుజినెస్ పూర్తిగా దెబ్బతింది మాధవా చేసిన అప్పులకు ఇల్లు వేలానికొచ్చింది ఇన్నేళ్ళు పార్ట్‌నర్‌గా వున్నాయన్ను ఆదుకోమంటే ఆయన తన కొడుక్కి నాతో పెళ్ళి జరగాలని షరతు పెట్టాడట నోటమాట లేక నిలబడిపోయిన మాదవ ఏమీ అడగకపోయినా అన్నీ చెప్పవలసిన బాధ్యత తనపై వున్నట్టుగా కలవంచుకుని చెప్పుకు పోయింది

నిర్ణయాన్ని నాకే వదలి చేతులు నలుపుకుంటూ నాముందు నిల్చుని దాడీని చూస్తూంటే మాధవా అప్పటి దాకా అన్ని రోజులూ బిగబట్టిన దుఃఖం ఇక ఆగలేదు అతడి భుజంపై తలవాల్చి చాలా సేపటిదాకా ఏడుస్తూ వుండిపోయింది





అప్పుడూ ఏమీ మాట్లాడలేదు మాధవ్ భావమే తప్ప భాష పూర్తిగా మరచిపోయిన స్థితి

ఆ తర్వాత ఆ తర్వాత ఆ తర్వాత ఎన్నేళ్ళ జీవితం ఎన్ని వంకర గీతలు ఎన్ని శత కోట్ల సత్యాలు ఇన్నేళ్ళయ్యాక ఇప్పుడు మళ్ళీ మాధవను చూడబోతూంది ఎంత చిత్రం! టేబుల్ క్రిందికి వంగి ఎవరూ చూడకుండా కళ్ళు తుడుచుకుంది భారతి

* * *

"దొరగారు వచ్చేశారు వచ్చేశారు సుడి గాలిలా దూసుకు వచ్చిన దఫ్తరీ రామయ్య చెప్పిన మరుక్షణం సుడిగాలిలాగే మాయమయి-పోయాడు ప్రతి గుమాస్తా వేళ్ళతోనే క్రాపును సరిచేసుకుని షర్ట్ గుండీలు సరిగ్గా వున్నాయో లేవో చూసుకుంటున్నారు వున్న ముగ్గురు స్త్రీలూ ఇబ్బందిగా కదుల్తున్నారు కుర్చీల్లోనే ఏ తొట్రుపాటూ లేకుండా నిబ్బరంగా వున్నది భారతి ఒక్కతే పేలిపోతున్న గుండెలతో నిశ్శబ్దంగా ఎదురు చూస్తుంది పోయింది

కారు దిగి నేరుగా సెక్షన్లోకి నడిచాడు కొత్త కలెక్టరు

"హెడ్ క్లర్క్ వెంకట్రావు " వెంటనే వున్న అతను ఒక్కొక్కరినే పరిచయం చేస్తుంటే చిరునవ్వుతో పలకరిస్తూ కరచాలనం చేస్తూ ముందుకు నడిచాడు కొత్త కలెక్టరు మాధవ. ఐ ఎ ఎస్

"శ్రీమతి భారతి "

వినమ్రంగా చేతులు జోడించింది భారతి

ప్రత్యభివాదం చెయ్యాలన్న విషయం కూడా ఆ క్షణం మర్చిపోయాడు

ఎవరో చిన్నగా దగ్గిన శబ్దం విన్నాక మాత్రం హఠాత్తుగా తేరుకున్న మాధవ గొంతు సవరించు-కున్నాడు "గుడ్ గుడ్ ఫ్రెండ్స్ మీ అందరి-మధ్యా పని చేసే అవకాశం కలిగినందుకు చాలా సంతోషం ఇక్కడున్నంత కాలం నాకు మీ అందరి కో–ఆపరేషను పూర్తిగా వుంటుందని ఆశిస్తు-న్నాను ఆం అయ్ హేవ్ ఫర్గాటెన్ టు ఇంట్ర-డ్యూస్ మై సెల్ఫ్ సారీ అయామ్ మాధవ నన్నూ మీలో ఒకడిగా భావించి నా విధి నిర్వ-హణలో తోడ్పడాలని మరొక్కసారి కోరుకుంటు-న్నాను గుడ్‌లక్ గుడ్ డే గబగబా చెప్పి భారతి వైపు చూడనైనా చూడకుండా బయట వరండా పక్కనున్న తన గది వైపు నడిచాడు

అందరూ 'హమ్మయ్య!' అనుకుంటూ కూర్చుం-టున్న సమయంలోనే బయటనుండి మళ్ళీ అతడి కంఠం స్పష్టంగా వినిపించింది సెక్షన్లోకి

"ఆ పాపేమిటి లోనికలా పరుగెడ్తుంది ఎవరా పాప?

అది అది మన స్టాఫ్ అదే భారతి-గారమ్మాయి సార్!

'అయితే మాత్రం? ఇలా పిల్లల్ని ఆఫీసుకు తీసుకురావడం నియమాలకు విరుద్ధం ఆఫీసు వర్క్‌కు అంతరాయం కలగడం నేను సహించను దయచేసి ఈ విషయాన్ని అందరికీ చెప్పండి'

ఆ కంఠం వినపడ్తుంటే ఆ గదిలో చీమ నడిచినా వినిపించేంత నిశ్శబ్దం ఏర్పడింది అందరి చూపులూ అప్రయత్నంగానే భారతి వేపు తిరిగినయి సానుభూతిగా

భారతి మాత్రం విప్పుకున్న చెవుల్లో ఆ మాటలు కత్తుల్లా గుచ్చుకున్నప్పుడు చిట్టి చేతుల్తో నడుమును చుట్టివేసి ఒళ్ళో తలదాచుకున్న కూతురును గట్టిగా అదిమి పట్టుకుంది

ఆ రోజు అర్ధరాత్రిదాకా వివిధ డిపార్ట్‌మెంట్సుకు చెందిన అధికారులను కలుసుకోవడంతోనే సరిపోయింది మాధవకు ఆ తర్వాత వారం రోజులపాటుజిల్లా పర్యటన

ఆనాడు పదిగంటలకు ఆఫీసు ముందు కారు దిగిన మాధవ చప్పున తల తిప్పిచూశాడు అదేదో దృష్టి నాకర్షించినప్పుడు

బొద్దుగా వున్న మూడేళ్ల పాప చెట్టు-నీడలో బండపై కూర్చుని వచ్చిపోయే వాహనా-లను మనుషులనూ చూస్తుంటే బేలగా అమాయకంగా

తదేకంగా కనురెప్పకూడా కొట్టకుండా చూస్తున్నమాధవ గుండెల్లో కలుక్కుమంది ఆ పాపను చూస్తుంటే నరాల్లో మెలికలు తిరుగుతున్న ఒక సంజీవ స్మృతి పడగ విప్పి బుసలు కొట్టింది

కృత్రిమ రక్తం

మానవ రక్తానికి ప్రత్యామ్నాయాలను ప్రస్తుతం అమెరికాలో పరీక్షిస్తున్నారు. కొలది సంవత్సరాలలో అవి రోగులకు లభ్యం కావచ్చునని శాస్త్రజ్ఞులు వెల్లడించారు.

ఈ రక్త ప్రత్యామ్నాయాలు, శరీరంలోని టిష్యూల మధ్య ప్రాణవాయువుని, బొగ్గుపులుసు వాయువు ప్రసరింప చేయగలవు. అవి శరీరంలోని రక్తకణాలకు ప్రత్యామ్నాయంగా పనిచేయగలవు. పలు దేశాలలో సంభవిస్తున్న రక్తం కొరతను ఈ ప్రత్యామ్నాయాలు పూడ్చగలవు. మరొకరి రక్తం ఎక్కించడం ద్వారా వచ్చే వ్యాధులని సైతం ఈ కృత్రిమ రక్తం నివారించగలదు.

ఈ కృత్రిమ రక్త ప్రత్యామ్నాయాలను రక్తానికి మారుగా వాడవచ్చు. ఈ కృత్రిమ రక్తం వాడుకలోకి వచ్చినప్పుడు – ఒకరి రక్తం మరొకరికి సరిపడుతుందా లేదా – అనే సమస్య ఉండదని శాస్త్రజ్ఞులు అంటున్నారు.

ఈ ప్రత్యామ్నాయానికి ఆధారం – ఫ్లోరో కార్బన్ ఎమల్షన్స్. ఇవి కృత్రిమ రసాయనాలు. ఇవి రక్తం నుంచిగానీ రక్తపు భాగాలనుంచి గానీ తయారైనవి కావు. మరొక ఆధారం – సహజ హెమొగ్లోబిన్ ద్రావకాలు.

ఈ కృషి ముఖ్య లక్ష్యం రక్తం తాలూకు ఎర్రకణానికి ప్రత్యామ్నాయాన్ని కనుగొనటం అని డాక్టర్ జెరాల్డ్ మాస్ చెప్పారు. శరీరానికి ప్రాణ వాయువు సరఫరా చేయటంలో ఇది రక్తంగానే పని చేస్తుంది.

(యు.ఎస్.ఐ.ఎస్.)

దుర్భర దారిద్ర్యంలో పూర్తిగా చితికిపోయి ఇక దాని కర్కష పదఘట్టనల క్రింద ఇంకా ఇంకా నలిగిపోయే శక్తి క్షీణించిన ఒక స్త్రీమూర్తి ఆ గుడిసె చూరుకు వేలాడుతుంది ఎందుకో తెలియక గాలిలో వూగిసలాడుతున్న పాదాలు పట్టుకుని లాగుతున్న నాగుగేళ్ల కుర్రాడూ, - కరకుదేలిన రాజకీయ నాయకులు నడిపించే అనాధ శరణాలయంలో ఎదిగిన బాలుర మధ్య యిమడ-లేని ఒకబాబు ఒంటరిగా చెట్ల నీడలలో ఆ నీడల విన్యాసాలనూ చూస్తూ తల్లికోసం అలమ-టించిపోయిన ఒక అనాధ ముళ్లకంచె మధ్య వికసించాలని తాపత్రయ పడే ఒక చిన్నారి మొగ్గ

కణతలు రుద్దుకుంటూ తల విదిల్చాడు ఆ జ్ఞాప-కాలను చెదరగొట్టాలన్నట్టుగా

"మన భారతమ్మగారి కూతురండీ పాపనే చూస్తున్న అయ్యగారితో చెప్పాడు డ్రైవరు వినయంగా

అమాట విననట్టే అక్కడినుండి వెళ్లి-పోయాడు మాధవ

మధ్యాహ్నం కూజాలోని నీళ్లు వంచుకుందామని కిటికీవద్దకు వచ్చిన మాధవ మంత్ర ముగ్ధునిలా నిల్చుండిపోయాడలాగే

దట్టంగా అల్లుకున్న ఆ చెట్టుకింద , వెలుతురు మరకల్లా అక్కడక్కడ పడుతున్న ఎండా చెట్టు మొదట్లోని రాయిపై కూర్చుని కిలకిలా నవ్వుతున్న పాప టిఫిను బాక్సులోని అన్నాన్ని గోరు-ముద్దలు చేసి తినిపిస్తున్న భారతి

అదే భారతి ఆనాడు వెన్నెల్లో యమునా నది సవ్వడిలో ఎగిరే పైటను వయ్యారంగా అదుము-కుంటూ భాష్యాన్ని బోధించిన ఆనాటి భారతే మనిషిలోని మానవత్వంపై విశ్వాసాన్ని పూర్తిగా చంపుకుని పరిసరాలతో సంబంధం లేకుండా స్తబ్దంగా బ్రతికే ఒక చెదరిన గుండెల్లో వూపిరు లూచిన భారతి ఆ ఆప్యాయతకు కలలోనైనా వూహించని ఆ ఆత్మీయతకు తట్టుకోలేక మూగబోయిన ఒక దౌర్భాగ్యున్ని 'నీ నీడగా నేనున్నానంటూ' దేవతలా ఔదార్చిన ఒకనాటి భారతి మానసికంగా సామాజికంగా ఎంతో ఎదిగిన ఆమెతో, 'నీతో జీవితాన్ని పంచుకోనీ!' అని అడగలేకపోయినప్పుడు, 'నేనే నీ వద్దకు దిగివస్తు-న్నాను ప్రేమకు ప్రేమే కావాలి యింకేమీ అక్కర్లేదు' అని చెప్పడానికి ఆమే దిగివస్తు-న్నప్పుడు అప్పుడు మాత్రం ఆ మార్గాన్ని రెండుగా చీల్చింది విధి చెరొకవైపూ నిర్దాక్షిణ్యంగా విసిరి-కొట్టింది కాలం అదే భారతి ఆనాటి భారతే యిప్పుడు యీ స్థిలో ఏం జరిగింది?

★ ★ ★

"ఆనాటి పరిస్థితులకు తలవంచి అతడికి భార్య-నయిన తర్వాత ఏడాదిదాకా బాగానే జరిగింది ఆ

హేతువులు

వీళ్లను వెంటనే
ఉరి తియ్యండి
"ఎందుకని?"
అన్యాయం అంటూ
అరుస్తున్నారు
వాళ్లను వెంటనే
బంధించండి
"కారణ మేమిటి?
పాలక వర్గాన్నే
ప్రశ్నిస్తున్నారు.

– వీరపల్లి వీణావాణి

జీవన ఋతువులు

తర్వాతే అతడి అసలు రూపం బయట పడసాగింది రెండేళ్లదాకా సంతానం వద్దంటే చదువు సాగించవచ్చుని ఆ తర్వాత నచ్చిన వుద్యోగం చేయవచ్చుని సంబర పడ్డాను చదువయిన తర్వాత వుద్యోగం వద్దంటే సరిపెట్టుకున్నాను - అప్పుడు గ్రహించాను పిల్లలు వద్దనడంలోని అతడి వుద్దేశం పెరుగుతున్న వ్యాపారం ఇంకా పెరగా-లంటే ఎంతో మంది అధికారులను ప్రముఖు-లను సంతృప్తి పరచాలి అందుకు నన్నే సాధ-నంగా ఎంచుకున్నాడు నిరాకరించినప్పుడు చావు-దెబ్బలు కొట్టాడు సిగరెట్టు పీకలతో కాల్చాడు అప్పటికే నేను గర్భవతిని అయినా భరించాను తన ప్రయత్నాన్ని మానుకున్నా హింసించడం మాత్రం మానలేదు ,

"నాన్న దగ్గరకు వచ్చేద్దామనుకున్నాను. , దురదృష్టం వారినీ వదలలేదు నా పెళ్లిలో దక్కించుకున్న ఇల్లునూ . వ్యాపారాన్నీ ఎంతో కాలం నిలుపుకోలేకపోయారు అంతా పోయాక అద్దె యింట్లో గుండె ఆగి చచ్చిపోయాడు డాడీ! అప్పటికే మానసికంగా మసయిపోయిన నేను ఇంకా ఆలస్యం-చేస్తే పుట్టబోయే బిడ్డనూ , నాకు జన్మ నిచ్చిన తల్లినీ యిద్దరినీ దూరం చేసుకుంటానని తెలిపోయిన తర్వాత ఆ యింటినుండి శాశ్వతంగా వచ్చేశాను నాన్నగారి స్నేహితుడొకాయన సహాయ్యంతో అతి కష్టంగా విడాకులు పొంద-గలిగాను ఆడుతూ పాడుతూ చదువుకున్న చదువు జీవనాధారం అయింది ఈ జిల్లాకు ట్రాన్స్‌ఫరయ్యాక అమ్మపోయింది అందుకే మరో మార్గం లేక పాపను నాతో పాటు

అప్పటిదాకా ఒక్కసారి కూడా తలెత్తని భారతి వెక్కిళ్ళు ఎగసి పడడంతో మరి చెప్పలేకపోయింది

కుర్చీ హెడ్‌రెస్ట్‌పై తలవాల్చి కళ్ళు మూసుకున్న మాధవలో ఆ కధ ఏ అణువును తాకిందో ఏ కణాల్ని తట్టి లేపిందో మరి వెన్నులో సన్నని వణకు ప్రారంభమయింది

కొన్ని క్షణాల భయంకర నిశ్శబ్దం తర్వాత తేరుకుంది భారతి కాని మాధవ కళ్ళు మాత్రం ఇంకా తెరచుకోలేదు కణతల వద్దా మెడ పక్క-భాగాల్లో దారాల్లా పైకుబికిన నరాలతో ఆ ఆకృతిని చూసి భయపడిపోయింది

ఏమండీ!" బెదురుతో నే పిల్చింది నెమ్మదిగా

మాధవలో చలనం కలిగింది

'ఆనాడు మీ పరిస్థితుల్లో ఆ మార్పు రానట్టయితే ఏం జరిగి వుండేదో కాని నేను మాత్రం మన పరిచయంలోని ప్రతి క్షణాన్నీ ఎంతో సుందరంగా వూహించుకున్నాను నీ పెళ్లయిన తర్వాత కూడా ఒకరి గురించి ఒకరికి తెలియని ఇన్నేళ్ళూ నా జీవితంలోని ప్రతి దృశ్యంలోనూ నిలుపుకున్నాను అవును భారతీ - అది తప్పో మరేమో నేనెప్పుడూ ఆలోచించలేదు కానీ కాని ఎప్పుడో ఒకప్పుడు నీ వివాహం ఛిద్రమై కాలం సుడిగుండమై నీ జీవితాన్ని తనలోకి లాక్కుంటున్నప్పుడు , నేను ప్రత్యక్షం కావాలని నిన్నా వలయాల్లోంచి ఎత్తుకురావాలని నీ జీవితానికి నా బ్రతుకును తెరచాపగా చుట్టి నడిపించాలని ప్రతి వుదయం, ప్రతి రాత్రీ కలగనేవాన్ని ఆ వూహ వికృతమైందో కుసంస్కారమో నేనెప్పుడూ ఆత్మవిమర్శ చేసుకోలేదు కాని ఆ ఆలోచన మాత్రం సత్యం శాశ్వతం "

చిత్తరువులా వింటూండి పోయింది భారతి

"నా గురించి చెప్పాలంటే భారతీ నాలుగేళ్ల వయసునుండీ ఆనాడు మన పరిచయమయిన క్షణందాకా నాకు జీవితం లేదు ఆ తర్వాత ఏర్పడింది నీతోటి సాంగత్యమే ఇప్పటిదాకా మిగిలివున్నదీ నీ జ్ఞాపకాలు మాత్రమే ఇప్పుడు చెప్పు భారతీ "

అప్పుడు కళ్ళు విప్పి సూటిగా చూశాడు ఎదురుగా కూర్చున్న భారతిని

ఇప్పుడు చెప్పు భారతీ నీకు భర్తగా, నీ పాపకు తండ్రిగా నన్నంగీకరిస్తావా?" ఎలాంటి తడబాటు లేకుండా ఆ నిర్ణయాన్ని రక్తంలో కలిపేసు-కున్నట్టు సుస్పష్టంగా అడిగాడు

భారతి మాత్రం ఏమని జవాబు చెప్పుంది అంత సూటిగా అడిగిన ప్రశ్నకు

మరో అరగంటలో మాధవ, భారతి, పాప హెడ్ క్లర్క్ వెంకట్రావూ పి ఏ కూర్చున్నాక, రిజిస్ట్రారాఫ్ మారేజెస్ ఆఫీసు వైపు సాగిపోయింది కలెక్టరుగారి కారు □

జుట్టుకు సిల్కువంటి మృదుత్వము నిచ్చుటకు నైసర్గిక ఉపాయము...



శుద్ధమైన షికాయిలోని సహజ లాభకర గుణములు స్వస్తిక్ షికాకాయ్ సబ్బులో నింపబడినవి. వాడడానికి అనువైనది. లిక్విడ్ షాంపూ కంటే ఎంతో పొదుపైనది.



దీని పుష్కలమైన, మృదువైన నురగ మీ జుట్టును మెత్తగా, పూర్తిగా శుభ్రపరుస్తుంది. మీ జుట్టును ఆరోగ్యంగా, నిగనిగలాడేలా వుంచుతుంది. తాజా సువాసన నింపి పట్టువంటి మృదుత్వాన్ని ఒసగుతుంది.



స్వస్తిక్
షికాకాయ్ సబ్బు

ఇందులో షికాయి కలిసి వుంది. భారత స్త్రీల అందమైన జుట్టుకు పారంపర్యమైన రహస్యము.

shilpi dm 25/79 tel

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

ఎస్. బి. ఆర్.–నగరి

ఒక ఆడదాని విలువ ఎంత?

★ ఆమె ఆమె కిచ్చుకున్నంత దాన్నిపట్టే ఎదుటివారం యిచ్చే విలువ ఆధారపడి వుంటుంది

ఎ. పి. రావులపాలెం

అందంగా వుండడమే నేరమా? లేకపోతే ఈ చుట్టూ సంఘం ఎందుకిలా వెకిలి చేష్టలు చేస్తుంది? నాకు నుయ్యో గొయ్యో చూసుకోవాలని విస్తోంది

★ అలా ఎందుకు చిట్టి తల్లీ సినిమా రంగం వుండగ!

కె. ఆర్. వెంకటాపురం

మీరు ఆడవారికే న్యాయమైన సమాధానం చెప్తారు మగవారికి చెప్పరు మీరనుకునేది తప్పు ఆడదానికి శత్రువు ఆడదేగాని మగవారు కారని నా ఉద్దేశ్యం

★ మీ ఉద్దేశ్యాన్ని నేను గౌరవిస్తాను!! కాని సమాధానంలో న్యాయా న్యాయా లేమిటి? సాక్ష్యాన్ని పట్టే కద – తీర్పు!?

వై. ఎస్. ఆర్. తెనాలి

స్నేహం కలకాలం స్నేహంగా మిగలాలంటే ఏమి చేయాలి! ఏమి చేయకూడదు?

★ ఒకరు ఒకరైపోకూడదు! వ్యక్తులుగా మిగిలితేనే – స్నేహం నిలుస్తుంది వారు వీరైపోతే – స్నేహం మూడునాళ్ల ముచ్చటైపోతుంది

పి.యు.ఎమ్. – కాశీబుగ్గ

సిస్టర్. మానవ జీవితంలో విరహం గొప్పదా? వేదనా?

★ వేదన ఒక్క విరహంలో నే కాదు– మనిషి సుఖ దు ఖాలలో కూడా ఎప్పుడు అంతర్లీనంగా వుంటూనే వుంటుంది ద.ఖం తర్వాత చిరునవ్వు. సుఖం తరవాత నిట్టూర్పు– దాన్ని తెలియ జేస్తూనే వుంటాయి

ప్రశ్నలు అడిగే పాఠకులపై మీకు కోపంవస్తే ఏం చేస్తుంటారు?

నాకు కోపంరాదు

గయ్యాళిలలో పోటీ పడితే– మీరు అని నేను, నటి సూర్యకాంతం అని నా స్నేహితుడు ఎవరు గెలుస్తారో మీరే చెప్పండి!

ఎవరూగెలవం– ఇద్దరం స్నేహితులమే కదా– కూడ బలుక్కుని– మిమ్మల్ని బోల్తా కొడతాం

మీరెప్పుడేనా విశాఖపట్నంలో సిటీ బస్సు ఎక్కారా? మీ అనుభవం ఏమిటి?

నే నసలుమద్రాసులో నే బస్సెక్కి ముప్పయి ఏళ్ళు అయిపోయి వుంటుంది! ఇక అక్కడెక్కడ ఎక్కను? నేను సుఖ జీవిని– పెళ్ళయ్యాక కష్టపడలే దిప్పటి-దాకా!

వెంకట్–ఉరవకొండ

జాతీయ భాషలు ఉన్నత విద్యకి మాధ్యమాలుగా పలుకరావా?

★ వస్తాయి. కాని వాటికి మాధ్యమంగా– యింకేదో కామన్ భాష వుండాలి కద

ఎమ్. వి. ఎస్. ఆర్.–నెల్లూరు

రామలక్ష్మిగారూ, మీరు భర్తను బాధించే భార్యకు యిచ్చే సలహా ఏమిటి?

★ 'తప్పమ్మ! అలా బాధపెట్టకు నీ మొగుడేగా' అని చెప్పి చూస్తాను (వింటుందని గ్యారంటీ లేదు ఎందుకో తెలుసా–బాధించడానికి–ఆవిడ కారణాలు ఆవిడకి వుంటాయి

డి. సిహెచ్. ఎస్.–విజయనగరం

బాపుగారి పూర్తి పేరు చెప్తారని ఆశిస్తాను

★ నాకూ తెలియదు అయినా బాపు అనగానే నవ్వొచ్చే కార్టూన్లు జ్ఞాపకం వస్తుంటాయి అందమైన బొమ్మలు గుర్తు వస్తాయి, ఆయన అసలు పేరెందుకు గుర్తుకు రావాలి?

పి. వి. ఎల్. – నంద్యాల

రచయిత కావాలంటే ఊహాశక్తి ముఖ్యమా? పలుకుబడి కావాలా?

★ ఊహే అనుకుంటున్నాను లక్ష్మీ ఎందుకంటావా? పలుకుబడి వుండి అచ్చేయించాలన్నా– ఊహించి రాసి పెట్టకల రచయిత ఉండాలికదా?

వి. బి.–కాకినాడ

ఏమండి కె రా గారూ మీరు దేనికోసం ఆశిస్తున్నారు ఈ ప్రశ్నావళిలో? ఆడవారిని సమర్థిస్తూ మగవారిని దూషిస్తుంటారు మగవారంతా ఒకలాగే వుంటారని మీ ఉద్దేశ్యమా?

★ పేరుకి తగ్గట్టు కాస్త బుద్ధిలో కూడా నీకు బేబి లక్షణాలు పోలేదింకా! మగవారిని నేను దూషిస్తానని వారే అనరు!! ఇక అంతా ఒకలా ఉంటారనుకోవడానికి నేనేం బేబీనా!? లోపాలని ఎత్తి చూపటం- చెడుని వేళాకోళం చేయడం దూషించడం కాదు

ఆదినారాయణ–ఖర్గపూరు


ఆడదాని మనస్సు అరలు అరలుగా వుండి ఏ అరలో ఏముందో తెలియని మగాడు ఆడదానికి అణకువ అవడం ఈ రోజుల్లో సహజం అమ్మో! ఆడది అంటే ఆటంబాంబే


★ గుడ్ ఫర్ యు! ఏమిటీ చేతి రాత పేరు మార్చింది?!

అర్చన–ఆదోని

ఇచ్చే సమాధానం 'సంయమనం'తో కూడి ఉండాల్రి గాని రెచ్చకొట్టే విధంగా వుండకూడదు

★ అంటే చచ్చు చచ్చుగా వుండాలి నిక్కచ్చిగా వుండకూడదనేగా! □







(గత సంచిక తరువాయి)

రమేష్ కారుదిగి వస్తూ అనితను చూసి హలో పలకరింపుగా అంటూ చెయ్యి వూపాడు

అనిత గూడా యాంత్రికంగా చెయ్యి వూపి అక్కడినుండి కదిలింది

అతడు లోపలికి వచ్చాడు

'కూర్చో రమేష్ అతడికి కుర్చీ చూపించి తను సోఫాలో కూర్చుంది

నీ జీవితంలో మార్పు వచ్చిన రోజిది నిన్ను అభినందించాలని వచ్చాను ఆ మార్పు తెచ్చిన సంపద కలకాలం నిలవాలని మనసారా కోరుకుంటున్నాను అన్నాడు రమేష్ కుర్చీలో కూర్చుంటూ

థాంక్యూ అంతవరకు జ్ఞాపకాలతో వూరుతున్న కన్నీళ్ళు అతడి మాటలతో మరింత వుధృతమయ్యాయి కొంగుతో పదే పదే కండ్లు తుడుచుకుంటోంది అతడివైపు చూస్తే ఏడుపు ఎక్కువవుతుందనేమో అతడి వైపు చూడడం లేదు

రమేష్ ఆమె వంకే చూస్తున్నాడు

అనితా, ఏడుస్తున్నావా?' అనునయిస్తున్నట్లుగా అన్నాడు

"లేదు రమేష్ నీ అభిమానానికి పొంగివారుతున్న కన్నీళ్ళివి జీరబోయిన గొంతుతో అంది

నీ పనులు మాని నాకోసం వస్తావు నీ కెలా కృతజ్ఞత చెప్పుకోను?

'రమేష్ తరుచుగా తనను పలకరించేందుకు వస్తుంటాడు అతడి రాక మండుటెండల్లో స్వాతి చినుకుల్లా వుంటుంది తనకు అతడో పెద్ద డాక్టరన్న విషయమే మరిచి మాట్లాడతాడు హాస్పిటల్ విషయాలు చెప్తాడు అతడు తన బాధను మరిపించేందుకు ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటాడు ఈరోజు గురించి తను అతడికి చెప్పలేదు తన బ్రతుకే చితికినప్పుడు అతడికేమని చెప్పగలదు? కాని అతడు మరిచి పోలేదు తనను అభినందించేందుకు వచ్చాడు

'అనితా, కృతజ్ఞత లిలా చెప్పుకోవాలన్నావుగదూ!' ఆలోచిస్తున్న వాడిలా అన్న రమేష్ వైపు చూసింది అనిత

"నేను చెప్పినట్లు చెయ్యాలీ రోజు "

"ఏం చెయ్యాలి?

"నేనీ రోజు హాస్పిటల్‌కు సెలవు పెడతాను మార్నింగ్‌షో కెళదాము అక్కడినుండి హోటేల్లో భోజనం చేసి గండిపేటకు వెళ్ళి సాయంత్రం వరకుందాము

'సారీ రమేష్ నేను రాను అంది అనిత

ఎందుకు? నాతో రావడం....

జరిగిన కథ 1: అనితకు ఆ రోజు శుభప్రదమైన రోజు. గత స్మృతులు ఆమెను నిలవనీయడం లేదు. భర్త విజయ్‌కు దూరమైన అనితను అతని జ్ఞాపకాలు వెంటాడుతున్నాయి. విజయ్ వచ్చాడేమో అని ఎదురు వెళ్ళిన అనితకు రమేష్ కారు రావడంతో నిస్పృహ చెందుతుంది.

ఏం లేదు రమేష్ నీతో రాగూడదని కాదు నీవు నన్ను సంతోషంగా వుంచాలనే అలా అన్నావని తెలుసు కాని రమేష్ అలా వస్తే ఇప్పటికే వేధిస్తున్న జ్ఞాపకాలు ఇంకాపెరుగుతాయి నేను వాటిని భరించలేను

అలా అయితే వద్దు అనిత నీకు బాధ కలిగించే పని ఎందుకు చెయ్యడం? అని క్షణం ఆగి విజయ్‌ను చూచేందుకు వెళతావా? అన్నాడు

రమేష్ వినరానిదేదో విన్నట్లుగా చూసింది

అతడి దగ్గరికి వెళ్ళడమా అసంభవం అన్నట్లుగా అంది

నేను వెళ్ళమనడంలేదు నీవు వెళ్ళాలనుకున్నావేమోనని అడుగుతున్నాను అంటూ లేచాడు రమేష్

ఏమిటి, అప్పుడే వెళ్ళిపోతున్నావా? టిఫిన్ చేసి వెళుదువు గాని అంది అనిత

లేదు అనిత ఇక్కడే వుంటే నీకు బాధ కలిగించే విషయాలే మాట్లాడేట్లున్నాను వెళతాను అన్నాడు రమేష్

జీవం లేని నవ్వు నవ్వింది అనిత

మాటలతో నే నేనేదో అయిపోతానని భయపడకు నేను మొండిదాన్ని

ప్లీజ్ అనిత అలా మాట్లాడకు నాకు బాధగా వుంటుంది అంటూ గడియారం వంక చూసి హాస్పిటల్‌కు టైం అయింది సాయంత్రం వస్తాను ఇప్పటి భాగం అప్పుడే తినేస్తాను అంటూ వెళ్ళిపోయాడు రమేష్

అనిత ఏడ్చిన మోముతో కాలేజికి వెళ్ళడం బాగుండదని ముఖం కడుక్కొని కాలేజికి వెళ్ళేందుకు సిద్ధమై టిఫిన్ చేసేందుకు డైనింగ్ రూమ్‌లోకి రాబోతుండగా ఆంటీ అంటూ పరుగెత్తుకుంటూ వచ్చింది ప్రక్కింటి అమ్మాయి కరుణ

'పేపరు చూశారా? చేతిలో పేపరు చూపిస్తూ అంది

'లేదమ్మా ఏమయింది? అంటూ పేపరు తీసుకుంది అనిత

ఇక్కడ చూడండి ఆంటీ మొదటి పేపరులో బాక్స్ కట్టి వ్రాసిన దాన్ని చూపించింది

ప్రముఖ రచయిత్రి అనితాదేవి అసలు రూపం అంటూ పెద్ద అక్షరాలు వ్రాసి క్రింద విషయాన్ని వివరించారు

వివిధ సమస్యలను నవలలు కదానికలు వ్యాసాల ద్వారా చర్చించి పేరు గాంచిన అనితాదేవి అనుసరిస్తున్నది అక్రమ మార్గమని నేడు తెలియ వచ్చింది

పదిహేడేళ్ళకే భర్తను వొగొట్టుకున్న ఆమెను విజయ్ అనే వ్యాపారవేత్త ప్రేమించి పెండ్లి చేసుకున్నాడు సంవత్సరం వరకు వారి కాపురం బాగానే సాగింది కాని తర్వాత ఆమె ప్రియుడు అమెరికానుండి రావడంతో అసలు కథ ప్రారంభమయింది పూర్తిగా చదవకుండానే పేపరు నేలకు విసిరి కొట్టింది అనిత

ఏమిటీ రాతలు ఆమె ముఖం కోపంతో కందిపోయింది ఎవరు చెప్పారో ఈ నీచమైన కల్పనలు

ఆంటీ మీరు ఇలా ఆవేశపడితే లాభం లేదు పూర్తిగా చదివి ఏం చెయ్యాలో ఆలోచించండి కరుణ పేపరు తెచ్చి ఆమెకిస్తూ అంది

అనిత కండ్లు గబగబ అక్షరాల వైపుకు పరుగెత్తాయి

ఒకొక్క అక్షరం ఒకొక్క సమిధ అయి ఆమె గుండెను మండిస్తోంది

మొదట వున్న పెద్ద అక్షరాలు తనను చూసి నవ్వుతున్నట్లనిపిస్తున్నాయి

పలుకురాని దానిలా వాటి వంకే చూస్తోంది అనిత

'ఆంటీ ఈ విషయాలన్నీ పేపరు వాళ్ళ కెవరు చెప్పి వుంటారు? ఆలోచిస్తున్నట్లుగా అంది కరుణ

ఆ మాటతో అనిత కేదో స్ఫురించింది

కరుణా, ఇప్పుడే వస్తాను అంటూ పేపరుతో సహా వేగంగా బైటికి వచ్చింది

ఇది విజయ్ చేసి వుంటాడు   ఆటో పిలిచి ఎక్కి కూర్చుంది

ఎందు కిలా చేశాడు ఆవేశంతో గుండె ఎగిరెగిరి పడుతోంది

తనమీద అతడి కెందు కంత కక్ష? తనేం ద్రోహం చేసింది?' అతడ్ని నిలదియ్యాలని మనసు తొందర పడుతోంది

*   *   *   *

అనిత వచ్చేసరికి హాల్లో ఎవరూ లేరు

విజయ్   ఆ పిలుపుకు ఇల్లు దద్దరిల్లిందేమో!

పనివాళ్ళు హడలిపోయి పరుగున వచ్చారక్కడికి

అనిత రూపం చూసి కదిలితే ఏం చేస్తుందో అన్నట్లు శిలా విగ్రహాల్లా నిల్చున్నారు

విజయ్ ఇంట్లో లేరా? అది అడగడం కాదు ప్రళయ గర్జనే అనుకోవాలి

తల లాడించేందుకు గూడా భయపడి వున్నాడన్నట్లు పైకి చూశారు వాళ్ళు

అనిత సర్రున మేడ మెట్ల వరకు వచ్చి ఆగిపోయింది అక్కడకు ఎప్పుడు వచ్చాడో విజయ్ నిల్చొని వున్నాడు

అతడు అపసుకు భైలుదేరినట్లున్నాడు ఫుల్‌సూట్‌లో వున్నాడు ముఖం మాత్రం బాగా పీక్కుపోయి నీరసంగా కనిపిస్తున్నాడు



పసిడి బొమ్మ

అనిత తను వచ్చిన పని మరిచి అతడి వంకే చూస్తోంది తనను వెంటాడుతున్నట్లే గతం అతడ్నీ వెంటాడుతోందా!' అతడి విచారవదనం సంతోషం కలిగించింది కాని అది కొద్ది క్షణాలు మాత్రమే

అతడు గత స్మృతులతో బాదపడుతున్నట్లయితే పేపరులో ఈ వార్త ఏమిటి? అతడి చూపులు తన చూపులు నుండి విడిపోవడంతో తన కండ్లకు క్రమ్మిన పొర తొలగినట్లనిపించింది

చెప్పండి విజయ్ ఎందుకిలాచేశారు? నేను మీకేం అపకారం చేశాను? అణగిన ఆవేశం రెట్టింపు అయినట్లుందామెలో వూగిపోతూ అంది

ఏమిటి నువ్వనేది? అర్ధంగాని వాడిలా చూశాడు విజయ్

ఏం తెలియనట్లు మాట్లాడకండి అంటూ చేతిలో పేపరు దిగ్గున తెరిచి అతడి ముందుంచింది

అతడు పేపరు చేతిలోకి తీసుకున్నాడు

విజయ్ మీ జీవితం నుండే నిష్క్రమించాను ఇంకా నామీద కోపం ఎందుకు? మీకేవిదంగానూ అడ్డు పడనని చెప్పాను ఇంకెందుకు నా కింత పెద్ద శిక్ష? అంత ఆవేశం ఏమయిందో బేలగా ఏడుస్తోంది అనిత

విజయ్ అప్రతిభుడయ్యాడు

'తనేం చేశాడు?' అనుకుంటూ పనివాళ్ళు అక్కడున్నారని గుర్తొచ్చి వాళ్ళ వైపు చూశాడు

వెళ్ళిపొమ్మన్న అతడి చూపుల ఆజ్ఞను అర్ధం చేసుకొని వాళ్ళు అక్కడినుండి వెళ్ళిపోయారు

నేనీ పని చేశానని ఎలా అనుకున్నావు అనిత? ఆమె వంక చూపులు మరల్చి ఆవేదనగా అన్నాడు విజయ్

మీవిషయం నాకు తెలుసు గనుక

అనిత ఆమె మాటల్లో తీవ్రత అతడికి కోపం తెప్పించింది

ఏమిటి, నీకు తెలిసింది? అర్ధం లేని అనుమానాలతో బ్రతుకు బండలు చేసుకున్నావు ఇప్పుడీ వ్రాతలు నేనే వ్రాయించానంటూ వచ్చావు

మీరలా అంటే ఈ పని మీది కాదనుకుంటా ననుకున్నారా?

లేదు నీ కంత జ్ఞానం వుంటే ఇలా వచ్చేదానివి కాదు ఈ రాతలు ఎవరు చెప్పి వ్రాయించినా నేను తప్పని పేపరు స్టేట్‌మెంట్ ఇస్తే అవమానం వుండదనుకున్నావు

విజయ్ కండ్లు తుడుచుకొని రోషావేశాలతో అంది

మీకేదో చెప్పాలని నే నిక్కడికి రాలేదు మీకు నన్నిలా నవ్వులపాలు చెయ్యడంవల్ల కలిగిన లాభమేమిటో తెలుసుకోవాలని వచ్చాను

తెలుసుకున్నావా?


అదేమో కాని మీ మనసును మరోసారి చూశాను దానికి స్వార్ధం తప్ప ప్రేమ అభిమానం లేవు నేను జీవితంలో దారుణంగా మోసపోయానని తెలుసుకున్నాను కాని విజయ్ మీరు తెలుసుకోవల్సింది, ఈ పేపరు వార్తకు భయపడి మీ నీడ చేరనని నేనూ మనిషినేనని నాకూ ఆత్మగౌరవం అభిమానం వున్నాయని నేను మీ స్టేట్‌మెంట్లకోసం రాలేదు నన్ను నేను ఋజువు చేసుకుంటాను ఇది నా జీవితానికి చాలెంజ్ అంటూ విసవిసా వెళ్ళిపోయింది అనిత


విజయ్ స్థాణువై చూస్తుండి పోయాడు

అతడి చేతిలో పేపరు నలుగుతోంది

'అనితను తను అవమానించాలనుకున్నాడా! అది తన గుండెను తను కోసుకోవాలనుకోడం లాంటిదే' తన గదిలోకి వచ్చాడు ఆఫీసుకు వెళ్ళాలనిపించలేదు

అనిత కోసం తపిస్తున్న తను ఆమెను చూడగానే పొంగిపోయాడు కాని ఆమె వచ్చింది మమతను కురిపించేందుకు కాదు, హృదయాన్ని





చీల్చేందుకు శక్తిలేని వాడిలా కుర్చీలో కూలబడ్డాడు

'సుందర స్వప్నాలను మరిపించిన అనితలో ఎంత మార్పు!' అనిత అనురాగానికి ప్రతిరూప మనుకున్నాడు ఆనందపు వెలుగు అనుకున్నాడు ' అతడి కండ్ల ముందు ఆనాటి అనితే కనిపిస్తోంది

* * * * *

ఎక్స్క్యూజ్‌మీ . ఫైల్ చూస్తున్న విజయ్ ఆ మాట వినగానే గుమ్మం వైపు చూశాడు

అనిత నిల్చొని వుందక్కడ

మీరా?రండి అన్నాడు విజయ్

మీరీ టైమ్‌లో బిజీగా వుండరని వచ్చాను అంది అనిత వచ్చి కూర్చుంటూ

సాయంత్రం అయిదన్నర దాటిందప్పుడు

ఈసారి పత్రికల కోసం ఇంటర్వ్యూ కావాలా?' నవ్వుతూ అన్నాడు విజయ్

సారీ నిన్న మీకు కోపం తెప్పించినట్లున్నాను క్షమాపణ కోరేందుకే వచ్చాను నేను అది అనిత

నిన్న కాలేజి కొత్త విద్యార్థుల స్వాగత సభలో విజయ్ మాట్లాడాక అనిత అందరు మెచ్చే ఐటమ్ అంటూ అతడితో జరిపిన ఇంటర్వ్యూ వినిపించింది ఆమె అనుకున్నట్లుగానే అది అందరికీ నచ్చింది గలగల మాట్లాడే వాళ్ళు గూడా అది ప్రారంభం కాగానే ఆగిపోయారు అనిత రచయిత్రి అని అందరికీ తెలుసు ఆమె కాలేజీలో ఏ ఫంక్షన్ జరిగినా ఏదో కొత్తదనాన్ని చూపిస్తుంటుంది

ఈసారి ఏం చేస్తుందో వుత్సుకతతో ఎదురు చూసిన సీనియర్ విద్యార్థుల ఆశ నిరాశ కాలేదు వాళ్ళ నెంతగానో ఆకట్టుకున్నదా ప్రోగ్రామ్ విజయ్‌కు మాత్రం అది అయిపోయేవరకు వూపిరాడనట్లే అనిపించింది తన ముందే తనతో జరిపిన ఇంటర్వ్యూ తనను స్టేజిమీద వుంచే వినిపిస్తోంటే అక్కడి వాళ్ళు చూసే చూపులను ఓపలేక పోయాడు

అనితకేం బాధ లేదు

ఆమె పార్టీ ఏర్పాట్లు చూడాలంటూ వెళ్ళి అటువైపు రాలేదు

మేడమ్ ఐడియా చాలా బాగుంది " ఆ ప్రోగ్రామ్ అయిపోగానే విద్యార్థులు మెచ్చుకుంటూ మాట్లాడడం విని 'ఆమె ఐడియా బాగానే వుంది నా ప్రాణమే పోయింది' అనుకొని పార్టీ అయ్యాక ఇంటికి వెళుతూ అనితను చూసి "మీరీ రోజే ఆ ఇంటర్వ్యూ కార్యక్రమం వినిపిస్తారంటే నేను వచ్చేవాణ్ణి కాదు అన్నాడు విజయ్

నిశ్చేష్టురాలయింది అనిత

ఆమె ఏదో అనేలోగానే అతడు అక్కడినుండి వెళ్ళిపోయాడు

రాత్రినుండి అతడి మాటలు ఆమెను బాధిస్తూనే వున్నాయి

"మీకూ మధురానుభవంగా వుంటుందని అలా చేశాను మీ కిష్టంలేదని తెలిస్తే అప్పుడు వినిపించే దాన్నికాదు ఐయామ్ వెరిసారీ ' అంది అనిత

విజయ్ తేలిగ్గానవ్వాడు

నిన్న మన సంభాషణ వినిపిస్తుంటే విద్యార్థులు చూసిన చూపులు చూశారూ, వాటిని భరించ లేకపోయాను ఆ అనుభవమే వద్దనిపించింది కాని ఇంటికి వచ్చాక అనుకుంటే మీరన్నట్లుగా అదో మధురానిభూతి అనిపించింది అనవసరంగా మిమ్మల్ని నొప్పించాను నేనే మిమ్మల్ని క్షమాపణ కోరాలి "

"మిమ్మల్ని అడిగి చెయ్యకపోవడం నా తప్పేకదండి అయినా మీరు నన్ను అర్థం చేసుకున్నారు నాకు సంతోషంగా వుంది " అంటూ లేచి 'వెళ్లొస్తాను ' అంది అనిత

"వుండండి నా పని గూడా అయిపోయింది మిమ్మల్ని కారులో మీ ఇంటి దగ్గర డ్రాప్ చేస్తాను ' అన్నాడు విజయ్ ఫైల్ మూసేస్తూ

"మీ కెందుకు శ్రమ? అంది అనిత

"కారులో రావడం కూడా శ్రమేనంటారా?" అంటూ ప్రక్కగదిలోకి చూసి ప్యూన్‌ను పిలిచి కాఫీ తీసుకు రమ్మన్నాడు

అనిత ఇప్పుడెందుకండి?" అంటే "మీకు వద్దేమోకాని నాకు తల పగిలిపోతోంది నాకు కావాలి " అన్నాడు విజయ్

అతడలా అన్నా తెప్పించడం తనకోసమేనని అనితకు తెలుసు

కాఫీరాగానే తాగి ఇద్దరూ బైటికి వచ్చి కారెక్కారు

నావల్ల మీ పనికి భంగం కలిగింది ' కొద్దిదూరం వచ్చాక అంది అనిత

'ఎప్పుడూ పనిలో మునిగిపోవాలనుకోను నేను విశ్రాంతి సంతోషం మనిషికి వుత్సాహాన్నిస్తాయని మనం మరవకూడదు "

'బిజినెస్ మనుషులు అలా అనుకోవడం ఆశ్చర్యం"


ఏం బిజినెస్ మనుషులు ప్రతి నిమిషాన్ని డబ్బుతో కొలుస్తారను కున్నారా?' నవ్వాడు

డబ్బుకంటే విలువైనది జీవితం డబ్బు కొంత కూడబెడితే దాన్నిక మనం సంపాదించక్కర్లేదు అదే పెరుగుతుంది కాని జీవితం గడిచిన ఏ క్షణం తిరిగిరాదు అందుకే వీలైనంత సుఖంగా వుండాలనుకుంటాను నేను "

ఆ మాట వినగానే అనిత ముఖంలో క్షణం విషాదరేఖలు క్రమ్ముకోడం గమనించాడతడు

మరుక్షణమే మామూలు మనిషి అయిందామె

"మీరు బిజినెస్ గురించి ఆలోచించినట్లే జీవితం గురించి తూడా



పసిడి బొమ్మ

లాభదృష్టితోనే ఆలోచిస్తున్నారు పక్కా బిజినెస్ మైండ్ అన్నమాట అంది నవ్వుతూ

ఔను లాభం కావాలనుకోవడం తప్పుకాదు అయితే అది ఇతర్లకు కష్టం కలిగించ కూడదు అంటూ ఆమెవైపు చూసి అనితాదేవి, మీ రెందుకో బాధపడ్డారిందాక అన్నాడు విజయ్

విజయ్ నిర్ఘాంత పోయినట్లు చూసింది అనిత

అతడు రోడ్డు మీదికి చూపులు మరల్చుకున్నాడు

నేను చనువు తీసుకుంటున్నానని అనుకుంటున్నారా?

లేదు మీ రెందుకలా అనుకున్నారోనని

విజయ్ చిన్నగా నవ్వాడు

మనసు ప్రపంచంలో అన్నిటికన్నా చిత్రమయింది మనకు తెలియ-కుండానే దాని బావాలు మాటలో ముఖంలో కనిపించేట్లు చేస్తుంది'

అనిత మాట్లాడలేదు ఆమె ముఖంలో నీలినీడలు యదేచ్ఛగా పరుచుకున్నాయి ఎదుటి వ్యక్తి మన మనోభావం తెలుసుకున్నాడంటే ఇక అడ్డే లేదన్నట్లు ముఖంలో కండ్లలో గూడా భావాలు ప్రస్ఫుటిస్తుంటాయి

'నేను మిమ్మల్ని బాధ పెట్టినట్లున్నాను అన్నాడు విజయ్

అబ్బే అదేంలేదు నాకేం బాధ? అంటూ బలవంతంగా నవ్వు తెచ్చుకుంది

విజయ్ మౌనంగా డ్రైవ్ చేస్తున్నాడు కాని ఆమెను క్రీగంట చూస్తూనే వున్నాడు

ఆమె సీటుకు వెనక్కువాలి కూర్చుంది ఆమె చూపులు చూస్తోంటే-ఏదో ఆలోచిస్తోందనిపిస్తోంది

మరి కొంత దూరం వచ్చాక ఒక్క కుదుపుతో కారు ఆగింది

ఎదురుగా బస్సు రావడం చూసి కారు ప్రక్కకు తిప్పి సడన్ బ్రేక్ వెయ్యడంతో కలిగిన ఆ కుదుపుకు అనిత అతడి మీద పడింది

సారీ అప్పుడే స్పృహలోకి వచ్చిన దానిలా అని ప్రక్కకు జరిగి కూర్చుంది

విజయ్ ఆమెవైపొక్క క్షణం చూసి కారు స్టార్టు చేశాడు

అనిత మళ్లీ ఆలోచనలో పడలేదు మామూలుగానే వుంది ఇల్లు దగ్గరికి రాగానే చెప్పింది

ఇంట్లోకి రండి నాన్నగారిని పరిచయం చేస్తాను కారాగ గానే దిగుతూ అంది అనిత

విజయ్ రాననలేదు ఆమె గురించి తెలుసుకోవాలని వుంది అతడికి తను జీవితం గురించి మాట్లాడగానే బాధపడింది ఆమె జీవితంలో ఏదో జరిగి వుంటుంది

* * * * *

అనితను చూడగానే ముందుగదిలో నే వున్న ప్రసాదరావు "ఏమ్మా విజయ్ దగ్గరికి వెళ్లొచ్చావా?" అని అడగబోయి ఆమెతో ఎవరో రావడం చూసి ఆగిపోయాడు

నాన్నా, విజయ్‌గారి దగ్గరికి వెళతా నన్నానుగదూ, వెళ్లడమేకాదు. ఆయన్ని పిలుచుకుని గూడా వచ్చాను వీరే విజయ్ అంటూ విజయ్‌ని తండ్రికి పరిచయం చేసింది అనిత

'గ్లాడ్‌టు మీట్‌యూ మైడియర్ యంగ్‌బోయ్ ప్రసాదరావు కరచాలనం చేసి అతడ్ని తన ప్రక్కనే సోఫాలో కూర్చోపెట్టుకున్నాడు అతడి కెందుకో విజయ్‌ను చూడగానే అభిమానం కలిగింది

మీ అమ్మాయి మిమ్మల్ని గూడా బాధ పెట్టినట్లుందే అనితను చూసి నవ్వుతూ అన్నాడు విజయ్

'అనిత తన దగ్గరికి వస్తున్నట్లు చెప్పిందంటే అతడికి నిన్నటి విషయం గురించి గూడా చెప్పి వుంటుంది ' అనుకున్నాడు

'నిన్న అనిత పొరపాటు చేసింది నిన్ను అడక్కుండా ఇంటర్వ్యూ కార్యక్రమం వినిపించిందట నీవు బాధపడ్డావని రాత్రంతా తను బాధ పడ్డది క్షమాపణ కోరితే కాని శాంతి వుండదని నీ దగ్గరికి వచ్చింది ' అన్నాడు ప్రసాదరావు

తొందరపాటుతో మిమ్మల్ని చాలా బాధ పెట్టానన్నమాట మీరు నా మాటల గురించి ఇంతగా ఆలోచిస్తారనుకోలేదు నేను అన్నాడు విజయ్ అనితను చూస్తూ

ఇప్పుడేం ఆలోచించడంలేదుగా నవ్వింది అనిత

ఈ రకంగా నీవు మా ఇంటికి వచ్చావు సంతోషం వ్యక్తం చేశాడు ప్రసాదరావు

అనితలేచి లోపలికి వెళ్లబోతూ ఏదో గుర్తుకొచ్చిన దానిలా ఆగి అంది విజయ్, మీకు నాన్న గురించి చెప్పనేలేదు మానాన్నగారు కూడా లెక్చరరే రెండేళ్ల క్రిందట రిటైరయ్యారు వూరికే కూర్చుంటే తోచదని ట్యూషన్లు చెబుతున్నారు

'అనితగారిని నిన్ననే కాదండి ఈ రోజు బాధ పెట్టాను అనిత లోపలికి వెళ్లగానే ప్రసాదరావు వైపు చూసి అన్నాడు విజయ్

ఏం జరిగింది" అన్నాడు ప్రసాదరావు

"విశేషమేం జరగలేదు ఆమె జీవితంలో దెబ్బతిన్నట్లున్నారు జీవితం సంతోషంగా గడపాలనుకుంటానన్న నా మాటలు ఆమెను బాధపెట్టాయి అప్పుడామెను చూస్తుంటే ఇక జీవితంలో ఆనందమే లేదని బాధపడుతున్నట్లుగా అనిపించింది

ప్రసాదరావు భారంగా నిట్టూర్చాడు

నిజమేబాబు, అనిత బాధ ఎవరూ తీర్చలేనిది

ఎందుకలా అంటున్నారు? అన్నాడు విజయ్ ఆమె గురించి తెలుసుకోవాలన్న ఆసక్తి ఎక్కువయింది అతడికి

'ఆమె చదువుకున్నది ఉద్యోగం చేస్తున్నది పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నది ఆమెకేం బాధ? ఎంత ఆలోచించినా అర్థం కాలేదు

'భర్తను పోగొట్టుకున్న స్త్రీకి ఇక జీవితంలో మిగిలే దేమిటి? ప్రసాదరావు మాటలు వినగానే అనితకు పెండ్లయిందా? ఆశ్చర్యంగా అన్నాడు విజయ్

తను ఆమెకు పెండ్లే కాలేదనుకున్నాడు '

అనితకు పదహారేళ్ళు నిండగానే తన అక్క కొడుక్కు ఇచ్చి పెండ్లి చేశాడు ప్రసాదరావు కాని రెణ్నెల్లు తిరక్కుండానే అల్లుడు యాక్సిడెంటులో మరణించాడు కూతురు జీవితం మోడుగా వుండడం చూడలేక కొన్నాళ్ళు తర్వాత చెల్లెల్ని అడిగాడు ఆమె కొడుక్కు చేసుకోమని

ఏమిటి, దానికి రెండో పెండ్లి చేస్తావా? అంటూ మండి పడిందామె ఆమె కొడుకు మొగుడు చచ్చినదాన్ని చేసుకొనేందుకు నేనేం గతిలేని వాణ్నికాదు ' అన్నాడు

'నీవు గతిలేని వాడివని కాదురా జాలి దలచి దాని జీవితంలో వసంతం తెస్తావనుకున్నాను అని వెనక్కు వచ్చాడు ప్రసాదరావు

అయిన వాళ్ళే అలా మాట్లాడితే ఇక ఎవర్నైనా అడిగితే ఏమంటారోనని

రాయి —
కొబ్బరికాయ

నీ
నా
పుణ్యంకోసం
పాపం
అవి తలలు
బ్రద్దలు కొట్టుకుంటున్నాయ్!

—కొమ్మినేని ప్రసాద్

తర్వాత పెండ్లి ప్రయత్నాలు చెయ్యలేదు అనిత చదువుకుంటానన్నది కాలేజిలో చేర్పించాను బ్రతుకు నేర్పిన పాఠాలు, లోకంలో చూస్తున్న విషయాలు ఆమెకు వూహాజ్ఞానాన్ని పెంచాయి కథలల్లడం మొదలు పెట్టింది చదువు పూర్తయ్యేనాటికే ఆమె రచయిత్రిగా పేరు తెచ్చుకుంది ఆమె వుద్యోగం చెయ్యడం డబ్బుకోసం కాదు అలసటకోసం ఆ వాతావరణంలో తనను తాను మరిచి పోయేందుకోసం ప్రసాదరావు అంటుండగానే అనిత వచ్చింది

ముఖం కడుక్కొని రావడం వల్లేమో ఆమె ముఖంలో విచార రేఖలే కనిపించడం లేదు వుత్సాహంగా వుంది

'టిఫిన్ తీసుకోండి తర్వాత మాట్లాడుకోవచ్చు ట్రేలో ప్లేట్లు టీపాయ్‌మీద పెడుతూ అంది వాళ్ళు తన గురించే మాట్లాడుకుంటున్నారని తెలిసినా బైట పడలేదామె ఆమె అక్కడినుండి వంటింట్లోకి వెళుతున్నప్పుడే విజయ్ మాటలు విని తన గురించే మాటలు సాగుతాయని తెలుసుకుంది తనకా మాటలు వినాలనిపించలేదు వేగంగా లోపలికి వెళ్ళిపోయింది తన జీవితంలో వెన్నెలే లేదనుకుంటే తనకు బాధ '

'తింటూ మాట్లాడగూడదాండీ?' అమాయకత నటిస్తూ అన్నాడు విజయ్

అనిత నవ్వింది,

మీరు చదివే రోజులలో బాగా అల్లరిచేసి వుంటారు "

'ఆ రోజులే వేరండి బాధ్యతలు లేని రోజులు నిన్న కాలేజిలోకి అడుగు పెడుతూంటే నేను కాలేజిలో చేరిన రోజు గుర్తొచ్చింది పెద్దవాడినయ్యానన్న భావన పెద్ద చదువు చదవబోతున్నానన్న గర్వం ఇప్పుడు తలుచుకుంటే నవ్వొస్తుంది టిఫిన్ కాఫీలయ్యాక గూడా చాలాసేపు కబుర్లతో గడిపి ఇంటికి వచ్చాడు విజయ్

అనిత పెండ్లి, సంసారమే జీవితం అనుకుంటోంది అందుకే ఆమెకు బాధ అనిత గురించే ఆలోచిస్తున్నాడతడు

"అనుభవిస్తున్న జీవితంలో ఆమెకు తృప్తి లేదు సంతోషం లేదు ' కారులో విషాదమూర్తిలా కూర్చున్న అనిత గుర్తొచ్చింది ఆ వెంటనే కుదుపుకు ఆమె తన మీద పడడం కూడా గుర్తొచ్చింది

భుజం తడుముకున్నాడు

అనిత చూపుల్లో అప్పుడెంత కలవరం? నవ్వుకున్నాడు

(ఇంకా ఉంది)

....కేకుల కోసం....




పంది మాంసం ఎంత రుచిగా ఉంటుందో చెప్ప-డానికి బాగా ప్రచారంలో ఉన్న చీనా దేశపు కథను గుర్తుకు తెచ్చుకుంటే చాలు ఇళ్లలో పందులను పెట్టి తగలబెట్టడం ప్రాచీన చీనాలో తరచుగా జరిగేదని చరిత్ర ఆధారాలు కూడ ఉన్నాయి ప్రపంచ ప్రజలు స్వీకరిస్తున్న మాంసాహారంలో ఎద్దులు పందులు మేకలు, గొర్రెలు, కుందేళ్ళు, కోళ్ళు మొదలైన జంతువులెన్నో ఉండడం తెలిసిన విషయమే పందులను వాడడం ఎక్కువేనని కూడ చెప్పవచ్చు

పంది క్రొవ్వుతో చాలారుచిగా ఉండే లార్డ్ కేకులను అమెరికా ప్రాంత మంతటా చేస్తారని రాల్ఫ్ విట్లాక్ అనే పత్రికా రచయిత ది గార్డియన్ లో రాసారు ఈ లార్డ్ కేకుల పట్ల వేలం వెర్రిగా ఉన్న క్రేజ్‌ని గురించి ఆయన ఉటంకిస్తూ పందిని పట్టు-కోవడం చంపడం క్రొవ్వును సేకరించడం, కేక్‌ను తయారు చేయడం వగైరా అంశాలకు సంబందించి ఆయన నెనుపుకు తెచ్చుకొన్న చిన్ననాటి విశేషాలను ది ప్రాపిటబుల్ పిగ్ అనే వ్యాస రూపంలో వివరిం-చారు

నోరూరించే లార్డ్ కేక్‌ను అమెరికా అంతటా నవంబరు సీజన్‌లో పండుగ భోజనంలాగా చేసుకొని తినడం ఎంతో ఆసక్తి కరంగా ఉంటుందని విట్లాక్ చెబుతారు ప్రఖ్యాత నవలా రచయిత థామస్ హార్డి జూడ్ ది అబ్‌స్క్యూర్ లో చెప్పినట్లు అందరికీ లార్డ్ కేక్ రుచి కనిపిస్తుందే తప్ప– పంది పడే బాధ కాని మనం పెట్టే హింస కాని ఎవరికీ కనిపించవు కొన్ని అంశాలు చదువుతూ ఉంటే ఆశ్చర్యం వేస్తుంది కూడా!

పందులను చంపి పెట్టడానికి పల్లె పల్లెకు కసాయివారు జీతాల మీద నియమింపబడే వారని అయిదారు దశాబ్దాల క్రితం నుండీ తెలుస్తోందని విట్లాక్ చెబుతూ, తన తండ్రి కూడ అలాంటి వృత్తిని చేపట్టిన వాడని అతనికి హీన పక్షం సాలీనా వంద పౌన్ల జీతం వచ్చేదని పేర్కొన్నాడు పందు-లకు ఇన్సూరెన్సు సౌకర్యం కూడ ఉండేదట! వాణిజ్య స్థాయిలో పందుల పెంపకానికి ఒక ప్రత్యేక ప్రతి-పత్తిని కలిగిస్తూ ప్రమాణాత్మకమైన విలువలను కాపాడడానికి వీలుగా కొన్ని స్వచ్ఛంద సంస్థలు కూడ అందుబాటులో ఉండేవట! వాల్టర్ గేబ్రియల్ బెనిఫిట్ సొసైటీ అటు వంటిదేనని తెలుస్తోంది

పందులను చంపడం మాత్రం మొరటుగానే ఉంటుంది ముగ్గురు, నలుగురు వ్యక్తులు కలిసి పందిని పట్టుకొంటారు ముట్టెకు గట్టి త్రాడును



కడతారు వెనుక కాళ్లను బాగా చాచి పట్టు-కొంటారు మెడను, చెవులు గట్టిగా పట్టుకొని, సాగేటట్టు చేస్తారు అదును చూచి బాగా వాడిగా ఉన్న కత్తితో ఒకే ఒక దెబ్బకు తల, మొండెం వేరు-పడేలా చేస్తారు వేడిగా, ధారగా పొంగుకొచ్చే రక్తంతో రకరకాలైన వంటకాలను ఎంతో రుచిగా చేస్తారట! పందులను చంపడం సాధారణంగా రాత్రిపూటే జరుగుతుంది రాత్రంతా ఆ మొండాన్ని, తలను కాపలా కాయడం మామూలే దేహాన్ని కత్తితో కోసి మెదడును, హృదయం, ప్రేగులు, వృష-ణాలు, మూత్రపిండాలు, తొడ కండరాలు, క్రొవ్వు పదార్థాన్ని వేరు చేస్తారు ఇక తరువాత జరుగ-బోయే తతంగంలో స్త్రీలే ఎక్కువగా పాలు గొంటారు క్రొవ్వును సేకరించడంలో ఎంతో నేర్పును కనబరచవలసి వస్తుంది మాంసపు ఖండాలను ఎంత బాగా గిలకొడితే క్రొవ్వు పదార్థం అంతా బాగా వస్తుంది ఈ క్రొవ్వుతోనే కేకులను తయారు చేస్తారు అసలు పంది మాంసంతో ఏమి చేసినా రుచిగానే ఉంటుందని చాలామంది అంటారు!

రుచిగా ఉండే క్రొవ్వు కేకుల కోసం పందులను పాశవికంగా హింసించడం నేటికీ కొనసాగుతున్నట్లు వార్తలు అందడాన్ని బట్టి చూస్తే ఎంతో బాధ వేస్తుంది ఆహారం కోసం పందులను వాడుకోవ-డాన్ని ఎవరూ ఆక్షేపించరు దేశ కాల పరిస్థితులకు అనుగుణ్యంగా మానవ జాతి బద్రత కోసం క్రిమి కీటకాలనైనా తినక తప్పదు భవిష్యత్తులో కీట-కాలను మానవుడు భక్షించవలసి వస్తుందని శాస్త్ర-వేత్తలు జోస్యం చెబుతున్నారు కాబట్టి మాంసా-హారం సబబు కాదనే అంశం అప్రస్తుతమని గ్రహిం-చాలి ఇక పోతే పంది మాంసం కోసం దానిని చంపక తప్పదు కాని, హింసించి చంపవలసిన అవసరం లేదు పందిని చంపే పద్ధతులలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయని వింటున్నాము ఇది ఒక రకంగా సంతోషాన్ని కలిగించే విషయమే జీవ కారుణ్య సంఘం వారు పందుల హింసను గురించి బాగానే ప్రచారం చేస్తున్నారు

పంది క్రొవ్వుకున్న విశిష్టత దృష్ట్యా పందుల పెంపకం నేడు ప్రపంచ వ్యాప్తంగా చోటు చేసు-కొంది అమెరికా వాణిజ్య వ్యవస్థ బలాన్ని పుంజు-కోడానికి ఈ పందుల పెంపకం కూడ ఒక కారణమని వింటూ ఉంటే నిజమా అనిపిస్తుంది రాల్ఫ్ విట్లాక్ అన్నట్లు ది ప్రాఫిటబుల్ పిగ్ అన్న మాట వాస్తవ-మేనని తోస్తుంది ఈ సందర్భంగా పందుల క్రొవ్వు మాంసం రుచి గురించి పెద్దన మనుచరిత్రలో వివరించిన సంగతి జ్ఞప్తికి వస్తుంది ★

(ది గార్డియన్ లో వ్యాసం చదివాక!)

– డాక్టర్ గుమ్మనూరు రమేష్‌బాబు

నచ్చేవారికి నచ్చే చీరలు
ఊహాల నెమళ్ల బారులు
ఆప్కో కాటన్ చీరలు

అలికిడి వింటే చాలు అందాలు ఆరబోస్తాయి.
ఆప్కో చీరలు కట్టుకుంటే చాలు కలలు
కంటాయి పరువాలు. ఆప్కో జరీ అంచు
మీ సొగసును రెండింతలు పెంచు.
ఎవరిచ్చారు ఆప్కోకు ఈ వన్నెచిన్నెలు.
ఎవరికోసమో ఈ ఎదురు తెన్నులు ?.



APSHWCSL

దీ ఆంధ్రప్రదేశ్
స్టేట్ హేండ్లూం వీవర్సు
కోఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
హైదరాబాద్-500 029

kiron/apco/84 g10

వింత పశువు

పాలకూర సీతాలత

జ్ఞానేశ్వరరావు స్కూల్‌బాగ్ భుజాన తగిలించుకుని మెట్లు దిగుతుంటే అరుగుమీద వడ్లు కొలుస్తూ నాగన్న కనిపించాడు ఆశ్చర్యంగా వాడివైపు చూస్తూ

ఏరా? ఈ రోజు స్కూలుకి రావా! ఇంకా ఇక్కడే పని చేస్తున్నావు అన్నాడు

ఒకసారి తలఎత్తి మిత్రుడి వైపు చూసి తలదించుకున్నాడు నాగన్నా

"లేదు దొరా నేను సదువు మానెత్తన్నాను అన్నాడు

ఎందుకని? అడిగేడు జ్ఞానేశ్వరరావు

అది అంతే అన్నట్టుగా తలవంచుకుని పనిలో పడిపోయేడు నాగన్న

'ఏరా? ఇంకా స్కూలుకి వెళ్లలేదూ? అంటూ గుమ్మందగ్గరకు వచ్చాడు జ్ఞానేశ్వరరావు తండ్రి వీరాంజనేయులు

వెళ్తున్నా నాన్నా అంటూ మెట్లు దిగి స్కూలుకి వెళ్లిపోయాడు జ్ఞానేశ్వరరావు

జ్ఞానేశ్వరరావు, నాగన్నలు ఇద్దరూ పదేళ్ల వయసు వాళ్ళు భూస్వామి వీరాంజనేయులు దగ్గర పనిచేసే రైతు సూరన్న కొడుకు ఈ నాగన్న తను ఎలాగూ చదువుకోలేకపోయాడు గదా కొడుకుకైనా కొంత విద్యాగంధం అబ్బుతుందని నాగన్నను స్కూల్లో చేర్చాడు సూరన్న అప్పుడప్పుడు నాగన్న వచ్చి వీరాంజనేయులుగారి ఇంట్లో చిన్న చిన్న పనులు చెయ్యడం మామూలే

జ్ఞానేశ్వరరావు ఆ రోజు స్కూలుకి వెళ్లాడన్న మాటేగానీ అతని దృష్టి అంతా నాగన్న మీదే ఉంది ఇద్దరూ మంచి స్నేహితులు నాగన్న చదువు ఎందుకు మానేశాడు? వాడు ఇక ముందు స్కూల్లో తనకు కనిపించకపోతే తను మాత్రం చదువుకోగలడా? వాడు ఈ ఒక్కరోజు క్లాసులో లేకపోతేనే తనకు ఏదోలా ఉంది ఇక ముందు ప్రతీ రోజూ ఇలాగే వుంటే ఎలా? అయినా వాడు చదువు ఎందుకు మానేస్తున్నాడు? అంత అవసరం ఏ మొచ్చింది?

స్కూల్లో ఆ రోజంతా అన్య మనస్కంగానే గడిపాడు జ్ఞానేశ్వరరావు

★ ★ ★

స్కూలునుంచి ఇంటికి రాగానే పుస్తకాల సంచీ ...కుని, కాళ్ళు కడుక్కున్నాడు జ్ఞానేశ్వరరావు ... ఇచ్చిన చెగోడీలు జేబులో పోసుకున్నాడు ...డికో బయలుదేరుతుంటే తల్లి అడిగింది

నాగన్నను కలుసుకుందుకమ్మా వాళ్ల ఇంటికి అన్నాడు

వాడు ఇక్కడే గొడ్లసావిడిలో ఉన్నాడు 'గేదెల్ని కడుగుతున్నాడు అంది తల్లి

అమ్మా! వాడు స్కూలుకి రాడా? అన్నాడు

రాడురా పదిరోజుల క్రితం వాళ్ల నాన్నని పొలంలో ఎద్దు పొడిచింది కదా మొన్న సూరన్న చచ్చిపోయాడు వాళ్లమ్మ కుంటిది కావడంతో ఇల్లు విడిచి రాలేదు అందుకే నాగన్న స్కూలు మానేసి మనింట్లో పాలేరుగా చేరాడు ఇల్లు గడవాలి కదా అంది

పాపం సూరన్న చచ్చిపోయేడా? అన్నాడు బాధగా జ్ఞానేశ్వరరావు అవునన్నట్లు తల ఊపింది తల్లి

సరే ఒకసారి వాడితో మాట్లాడి వస్తాను అంటూ గొడ్లసావిట్లోకి వెళ్లాడు జ్ఞానేశ్వరరావు

నాగన్న ఎండుగడ్డితో గేదెల్ని కడుగుతున్నాడు

నాగన్నా పిలిచాడు జ్ఞానేశ్వరరావు

నాగన్న తల ఎత్తాడు

ఎరా? ఎందుకని స్కూలుకురావు? నిజమే చెప్తున్నావా? అన్నాడు

అసత్తెం సెప్పనేదు దొరా అన్నాడు నాగన్న

ఎందుకని?

"మా అయ్య పోయిండు గందా — కూడు ఎట్టొత్తది? ఏదో ఒక పని సేసుకోవాల గంద పెద్దదొర మంచోడు గనక నాకు పని ఇచ్చిండు అన్నాడు నాగన్న

జేబులోంచి చెగోడీలు తీసి నాగన్నకు ఇయ్యబోయాడు

సేతులు మట్టిగున్నాయి నువ్వు తిను అన్నాడు నాగన్న

అయితే ఇక ఎప్పటికీ స్కూలుకి రావా?

ఊహూ అన్నట్లు తల ఊపాడు నాగన్న

మన తెలుగు మాష్టారు ఏమన్నారో నీకు గుర్తులేదా? అడిగేడు జ్ఞానేశ్వరరావు

ఏమన్నారు? అన్నట్లు కనుబొమ్మలు ఎగరేశాడు నాగన్న

'విద్యలేనివాడు 'వింత పశువు' అన్నారు అంటే చదువుకోనివాడు రెండుకాళ్ల పశువు అని అర్థం విద్య మనిషిలో వివేకాన్ని పెంచుతుంది మంచిని, చెడుని విడివిడిగా గుర్తించగల జ్ఞానాన్ని ప్రసాదిస్తుంది మూఢత్వాన్ని దూరం చేస్తుంది తను నేర్చుకున్న పాఠాన్ని తనకు అర్థం అయినా కాకపోయినా విన్నది విన్నట్లు వల్లించాడు జ్ఞానేశ్వరరావు

దొరా నేను పసువుల మద్దెన తిరగాలిసన మడిసిని నేనూ ఒక పశువునే అయిపోతే నట్టం ఏటున్నాది? నన్ను ఇంత పసువని ఎవురన్నా పిలిచినా నేను బాదపడేదినేదు అన్నాడు నాగన్న

నువ్వు చదువు మానేస్తే నాకూ చదువుకోవాలని లేదురా అన్నాడు జ్ఞానేశ్వరరావు

అట్టనకు దొరా నువ్వు దొరల ఒంశంలో పుట్టినోడివి సక్కగా సదువుకోవాల ఉద్యోగాలు సెయ్యాల ఊల్లు ఏలాల అన్నాడు నాగన్న

చిన్నగా నిట్టూర్చాడు జ్ఞానేశ్వరరావు

నాగన్నను ఒప్పించడం కష్టం అని తేలిపోయింది అతనికి

సరేరా నీ ఇష్టం 'అన్నాడు జ్ఞానేశ్వరరావు

★ ★ ★

సంవత్సరాలు గడిచిపోయాయి కాలం చాలా మార్పులే తెచ్చింది

వీరాంజనేయులుగారు ఏదో కోర్టు కేసులో ఇరుక్కున్నారు ఆస్తిపోయినా ఫరవాలేదు కానీ తనకు చెడ్డపేరు రాకూడదనుకుని చాలా ఎకరాల భూమిని ఆ కేసుకోసం ఖర్చు చేశారు జ్ఞానేశ్వరరావుకి రెండు ఎకరాల పొలం మాత్రం ఇయ్యగలిగారు జ్ఞానేశ్వరరావు చదువుకుని డిగ్రీ తెచ్చుకుని ఆ పల్లెకు దగ్గర్లో ఉన్న పట్నంలో ఉద్యోగం చేసుకుంటున్నాడు పెళ్లిచేసుకున్నాడు అతనికి ముగ్గురు ఆడపిల్లలు

నాగన్న ఆ పల్లెలోనే పెరిగాడు జ్ఞానేశ్వరరావు రెండు ఎకరాల భూమీ కౌలుకి తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు వ్యవసాయపు పనులు చేసుకుంటూనే చదువు మీద ఆసక్తి చంపుకోలేక పుస్తకాలు చదువుకుంటూ జ్ఞానం వృద్ధి చేసుకున్నాడు అతని భార్య కొంచెం చదువుకున్నది కావడంతో భర్తయాస భాషను పూర్తిగా మార్చేసింది అతనికి ఇద్దరు అమ్మాయిలు

ఒకరోజు విత్తనాలు కొనడంకోసం పట్నం వెళ్లిన నాగన్న జ్ఞానేశ్వరరావు ఇంటికి వెళ్లాడు

నమస్తే దొరా అన్నాడు

రారా కూర్చో అంటూ కుర్చీ చూపించాడు జ్ఞానేశ్వరరావు కానీ నాగన్న మాత్రం నేలమీద కూర్చున్నాడు

విత్తనాలు కొనడంకోసం వచ్చాను అన్నాడు నాగన్న

'అలాగా' అన్నట్లు తలఊపాడు

అమ్మగారు లేరా? అడిగాడు నాగన్న

ఉందిరా దానికి ఒంట్లో నీరసం ఇంటి పనులు కూడా సరిగ్గా చేసుకోలేకపోతోంది పైగా ఇప్పుడది ఒట్టిమనిషి కూడా కాదు ' అన్నాడు జ్ఞానేశ్వరరావు

నాగన్న మాట్లాడలేదు

మి ఆవిడ, పల్లలు బాగున్నారా? అడిగేడు జ్ఞానేశ్వరరావు

పరిమిత కుటుంబం సంతోషంగానే ఉన్నాం అన్నాడు నాగన్న

అంటే ఆశ్చర్యపోతున్న జ్ఞానేశ్వరరావుతో

అవును దొరా పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించుకున్నాను. అన్నాడు నాగన్న

అదేమిట్రా కొడుకు పుట్టనే లేదు కదా తొందరపడ్డావు

లేదు దొరా! నా తాహతు నాకు తెలుసు ఇద్దరి-కంటె ఎక్కువైతే పోషించలేను మళ్ళీసారి కొడుకే పుడతాడన్న నమ్మకం ఏముంది? కూతురు అయి-నంత మాత్రాన మనమీద ప్రేమ వుండదా దొరా? ఎందరు కొడుకులు పెళ్ళాం మోజులో పడి తల్లి-దండ్రుల గుండెల్లో చిచ్చు పెట్టడం లేదు? ఎందరు కూతుళ్ళు పెళ్ళి జరిగి వెళ్ళిపోయినా కూడా తల్లి-దండ్రులకోసం ప్రాకులాడటంలేదు?'

లేదురా ఈ రేడియోలు, ప్రకటనలు నిన్ను చెడిపాయి

లోపల్నుంచి జ్ఞానేశ్వరరావు భార్య వసంత ఈ సంభాషణ అంతా వింటోంది లేదు దొరా నాకు ఒకళ్ళు చెప్పడం ఎందుకు? నా గురించి నేను ఆలోచించుకోలేనా? అనవసరంగా సంతానం పెంచు-కుని వాళ్ళని పోషించలేక నేను అవస్థ పడుతూ నా పిల్లలకు అసంతృప్తి ఇస్తూ, ఎందుకు దొరా ఇది పైగా మా ఇంటిదాని ఆరోగ్యం. కూడా దృష్టిలో ఉంచుకుని

వసంత ఆశ్చర్య పోయింది

పెంచే ఓపిక భర్తకు ఉన్నా, కనే ఓపిక తనకు లేదని భర్తకు నచ్చచెప్పింది ముగ్గురు కూతుళ్ల తర్వాత మళ్ళీ ఇప్పుడు తనకు కడుపు ఈసారి కూడా అమ్మాయి అయితే మరొకసారి కూడా ఈ బరువు తప్పదు తన ఆరోగ్యం ప్రతి కాన్పుకీ క్షీణించి-పోతోంది భర్తకు ఎంతగా చెప్పినా వినడు కొడుకు కావాలట అలాంటిది పల్లెటూల్లో పొలందున్ను-కుంటూ. చదువుకి దూరం అయిన ఈ నాగన్నలో ఎన్ని ఆదర్శాలు!

నీ ఖర్మ అయినా ఆపరేషన్ చేయించేసు-కున్నాకా నీకు ఇంకేం బోధించను? తప్పు చేశావనీ తొందర పడ్డావని చెప్పగలను

అది మీ ఉద్దేశ్యం దొరా కాని తప్పుచేశానని నేను అనుకోవటంలేదు తొందర పడ్డాననీ భావించటం-లేదు నా మనసు చెప్పింది ఆచరించాను నా మనసుకి తృప్తి కలిగించాను నాకు అదేచాలు సరే వస్తాను దొరా అంటూ లేచాడు నాగన్న

వసంత ఓపిక తెచ్చుకుని గుమ్మం దగ్గరకు వచ్చి

ఆగు నాగన్నా! కాఫీ తాగి వెళ్దువుగాని.' అంది

ఒద్దులే తల్లీ విశ్రాంతి తీసుకో మీకు అసలే నీరసంగా ఉందట కదా అంటూ మరొకసారి జ్ఞానేశ్వరరావుకి నమస్కారం చెప్పి వెళ్ళిపోయాడు నాగన్న

వసంత లోపలకు వెళ్తుంటే-

నాకు ఇయ్యి కాఫీ అన్నాడు జ్ఞానేశ్వరరావు

కాఫీ చెయ్యడంకోసం వంటింట్లోకి వెళ్ళిన వసంత భర్త మూర్ఖత్వాన్నీ నాగన్న వివేకాన్నీ తలుచు-కుంది

జ్ఞానేశ్వరరావు చదువుకున్నాడు కానీ జ్ఞానం సంపాదించుకోలేదు

నాగన్న చదువుకోలేదు జ్ఞానాన్ని మాత్రం ఆర్జించుకున్నాడు

నిజానికి జ్ఞానేశ్వరరావు వింత పశువు

ఈ జ్ఞానేశ్వరరావే అజ్ఞానేశ్వరరావు □





పెళ్లికొడుకు కన్నా అతని తండ్రి కుర్రాళ్లా కనిపించటానికి కారణం- ఆయన నటుడు

"ముచ్చటగా ముగ్గురు"


డిసెంబర్ 1 నుంచి 20 వరకు తొలిషెడ్యూల్ పూర్తి చేశాం మలి షెడ్యూల్ జనవరి 1 నుండి 10 వరకు అన్నారు నరసింహారావు రేలంగి ఈయన దర్శకత్వంలో ఎ ఎన్ ఆర్ అల్లుడు డి రామానాయుడు బావమరిది అయిన యార్లగడ్డ సురేంద్ర నిర్మించే ఎస్ ఎస్ క్రియేషన్స్ హాస్య ప్రధాన చిత్రంలో చంద్రమోహన్ తులసి పూర్ణిమ అల్లు రామలింగయ్య నూతన్‌ప్రసాద్ రమాప్రభ నిర్మల రాజేంద్రప్రసాద్ విజయవాడ రంగస్థల కళాకారులు బాబూరావ్ కబీర్‌దాస్ గెస్ట్‌గా సత్యనారాయణ పాత్రధారులు డి వి నరసరాజు సంభాషణలు వేటూరి గీతాలు చక్రవర్తి సంగీతం హరనాద్ ఛాయ, భాస్కరరాజు శిల్పం రాజగోపాల్ కూర్పుతో నిర్వహణ బాధ్యతలు వహించే అక్కినేని వెంకటరత్నం ఈ చిత్రం ఫిబ్రవరి నెలాఖరుకు విడుదలవుతుందన్నారు

రాఘవేంద్రరావు, చిరంజీవి కాంబినేషన్‌లో "అడవి దొంగ"

యండమూరి వీరేంద్రనాద్ పరుచూరి బ్రదర్స్ కలం సమకూర్చిన టార్జాన్ టైప్ చిత్రం" అన్నారు చలసానిగోపి ఈయన నిర్మించే గోపి ఆర్ట్ పిక్చర్స్ అడవి దొంగ చిత్రం మొదటి షెడ్యూల్ డిసెంబర్ 6 నుంచి 10 వరకు హైదరాబాద్‌లో జరిగింది జనవరి 20 నుంచి 30 ఫిబ్రవరి 21 నుంచి 28 మార్చి 11 నుంచి 20 షెడ్యూల్స్‌తో చిత్రీకరణ పూర్తి ముగుస్తుంది చిరంజీవి రాధ, రావుగోపాలరావు, అల్లు రామలింగయ్య అన్నపూర్ణ ఆదిగాగలవారు పాల్గొంటున్నారు చక్రవర్తి సంగీతం, కె ఎస్ ప్రకాష్ ఛాయ సలీం నృత్యాలు భాస్కరరాజు శిల్పం వెంకటరత్నం కూర్పుతో కె రాఘవేంద్రరావు దర్శకుడు

భారీ పురాణ వర్ణ కావ్యం "నరసింహావతారం"

హిరణ్య కశిపుడుగా ప్రముఖ కన్నడ హీరో రాజ్‌కుమార్ అసమాన చాతుర్యంతో నటించారు ఆయన పుత్రుడు మాస్టర్ సునీల్ భక్త ప్రహ్లాదుడుగా తండ్రికి తగ్గ తనయుడనిపించుకునే రీతిలో అభినయించాడు యాభై లక్షల వ్యయంతో భారీ ఎత్తున తయారైన భక్తిరస ప్రధాన చిత్రం స్వర్గీయ ఎస్ ఎస్ లాల్ తాంత్రిక ఛాయా గ్రహణం



విశేషాకర్షణ అన్నారు శ్రీ రామా ఇంటర్నేషనల్ ఫిలిమ్స్ అధినేత శ్రీరాం వెంకటేశం ఈయన నిర్మించే నరసింహావతారం చిత్రంలో సరిత అంబిక కాంచన అనంత్‌నాగ్ తదితరులు నటవర్గం వసంత కుమార్ మాటలు వేటూరి పాటలు లింగప్ప - అప్పలరాజు సంగీతం ప్రభాకర్ నిర్వహణతో విజయారెడ్డి దర్శకుడు



చక్రవర్తి, బాలకృష్ణ కాంబినేషన్‌లో "కత్తుల కొండయ్య"

తన తండ్రి శాశ్వతంగా దూరమై పోవడానికి కారకులైన వారిమీద పగబట్టి ప్రతీకారం తీర్చుకో-డానికి కలం బలంతో ఏదైనా సాధించవచ్చునే ఆత్మ విశ్వాసం గల జర్నలిస్టు కిరణ్ కత్తుల కొండయ్య గా మారుతాడు ఇది బాలకృష్ణ కు చాలా వెరైటీ అయిన పాత్ర యాక్షన్‌తో పాటు సెంటిమెంట్‌కి ఎంతో

ఇంపార్టెన్స్ ఉండే సబ్జక్టు అన్నారు ఎన్ బి చక్రవర్తి- ఈయన కథ స్క్రీన్‌ప్లే దర్శకత్వ బాధ్యతలు వహించే ప్రసన్న ఆర్ట్స్ కత్తుల కొండయ్య చిత్రం షూటింగ్ డిసెంబర్ 1న మొద-లైంది డిసెంబర్ 17 నుండి 27 వరకు రాజమండ్రి ఏలేరు కాకినాడ ప్రాంతాలలో కొన్ని పాటలు ఫైట్స్ పతాక సన్నివేశాలు చిత్రకరింప బడ్డాయి బాలకృష్ణ



"కొంగుముడి"లో దీప సుహాసిని



ఆధునిక యువతుల మనోభావాలకి అద్దంపట్టే నవవనితా పక్షపత్రిక కలువబాల! (ఫోటో: రవిచందర్)

సత్యనారాయణ గుమ్మడి గొల్లపూడి మారుతీరావు నూతన్‌ప్రసాద్ కె కనకారావు రాజేంద్రప్రసాద్ వేలు వీరభద్రరావు బాలాజీ సుమలత, సిల్క్ స్మిత శుభ పాత్రధారులు సత్యానంద్ మాటలు

వేటూరి పాటలు, చక్రవర్తి సంగీతం కన్నప్ప ఛాయ భాస్కరరాజు శిల్పం సలీం నృత్యాలు, సాహుల్ సాహసాలు రావు గోపాలరావు సహదర్శకత్వంతో కె రాంబాబు సహనిర్మాత తిరుమలశెట్టి సత్య-నారాయణ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ ఎస్ వెంకటేశ్వర-రావు ప్రొడక్షన్ కె కనకారావు నిర్వాహకుడు కత్తుల కొండయ్య-మాస్ టైటిల్ అయినా-అన్ని తరగతుల ప్రేక్షకులను ఆకట్టుకునే అంశాలన్నీ

ఉన్నాయి ఉగాదికి విడుదల చేయాలనుకుంటున్నాం అన్నారు నిర్మాత కెళ్ల రామస్వామి



చిరంజీవి, విజయశాంతి, ' చిరంజీవి 'లో



"పదండి ముందుకు"లో గీత

సినిమా

డాక్టర్ ఎం. ప్రభాకరరెడ్డి కథ, సమర్పణలో "కుటుంబబంధం"

జయదేవ్‌కు తొలిసారిగా దర్శకత్వాన్ని అప్పగించాం ఆయనే స్క్రీన్‌ప్లే కూడా తయారు చేశారు రెండవ షెడ్యూల్ జనవరితో చివరిషెడ్యూల్ ఫిబ్రవరితో అన్నారు డా ప్రభాకరరెడ్డి ఈయన కద సమర్పణలో కార్తీకదీపం అనంతరం కవితా ఆర్ట్ ప్రొడక్షన్స్ తయారు చేసే "కుటుంబ బంధం చిత్రంలో రాజేష్ భానుప్రియ ప్రభాకరరెడ్డి అంజలీదేవి రామ్‌జీ ఆదిగా గలవారు పాల్గొంటున్నారు డిసెంబర్ 5 నుంచి నెలాఖరు వరకు మొదటి షెడ్యూల్ జరిగింది మద్దిపట్ల సూరి మాటలు సత్యం సంగీతం సత్తిబాబు చాయ మార్తాండ్ కూర్పు కృష్ణ శిల్పంతో శ్రీనివాస్ మురళి ప్రొడక్షన్ బాధ్యతలు వహిస్తున్నారు

సుచిత్రవారి సస్పెన్స్ థ్రిల్లర్

వదినా మరుదులుగా సుజాత సుమన్ నటిస్తున్నారు సుమన్ సరసన ఓ యువ నటి నాయికగా నటిస్తోంది అన్నారు ప్రసాద్ (బి ఎల్ వి ప్రసాద్) ఈయన స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో ఎం ఎస్ సుబాష్ నిర్మించే పై సంస్థ చిత్రం డిసెంబర్ 13న సెట్స్‌కు వెళ్ళింది సత్యనారాయణ, గిరిబాబు వేలు శ్రీలక్ష్మి, అనూరాద శ్యామలగౌరి ఇతర భూమికలు నిర్వహిస్తున్నారు బెంగుళూరులో డిసెంబరు 21 నుంచి 31 మద్రాసులో జనవరి 21 నుండి 31 వరకు జరిగే షెడ్యూల్సుతో షూటింగ్ పూర్తయింది సత్యానంద్ వేటూరి చక్రవర్తి, బి కోటేశ్వరరావు తోట తరణి, మాదవరెడ్డి అజయ్‌కుమార్ ప్రభృత సాంకేతిక వర్గంతో ఎం ఎస్ ప్రసాద్ ఆదుర్తి బాస్కర్ నిర్మాణ సారద్యం వహిస్తారు



అనూరాధ, "జనవరి-1"

దూరపు కొండలు"

"లవ్ విత్ సెంటిమెంట్ అండ్ సస్పెన్స్, అన్నారు నల్లంరెడ్డి ప్రసాద్ ఈయన కద దర్శకత్వంలో ఎన్ ఎల్ దేవి నిర్మించిన రాదికా ఆర్ట్ పిక్చర్స్ వారి పై చిత్రం షూటింగ్ పూర్తయింది శరత్‌బాబు రమణమూర్తి పద్మప్రియ రమాప్రభ రాళ్ళపల్లి, అన్నపూర్ణ కృష్ణవేణి నటించారు అప్పలాచార్య మాటలు శంకర్‌జీ సంగీతం లక్ష్మణ్‌గోరే చాయ వేణుగోపాల్ నృత్యాలు వీరప్ప కూర్పు బి వెంకట్రావు నిర్వహణతో బొమ్మలూరి రామారావు సమర్పణ

త్యాగరాజ్, అనూరాధ, కాలరుద్రుడు"



మురళీమోహన్, సుమలత, సుమన్'





"లంచావతారం"లో దాసరి, శ్రీవిద్య



బాలకృష్ణ, చంద్రమోహన్, ప్రభ, మాస్టర్ అర్జున్ "భలే తమ్ముడు'

శోభన్‌బాబు, బి. వి. ప్రసాద్ కలయికలో "ఊరికి సోగ్గాడు"

గ్రామంలో జరిగే అన్యాయాలను ప్రతిఘటించే ఓ యువకుని కథ వినోదం పాలు ఎక్కువే ఉంటుంది" అన్నారు బి వి ప్రసాద్ ఈయన కథ స్క్రీన్ ప్లే దర్శకత్వంలో పరుశురామయ్య సీతారామయ్య నిర్మించే స్వామి పిక్చర్స్ వారి ఊరికి సోగ్గాడు చిత్రం షూటింగ్ డిసెంబర్ 24 నుంచి జనవరి 7 వరకు జరిగింది తదుపరి షెడ్యూల్స్ ఫిబ్రవరి 1 నుంచి 12 మార్చి 7 నుంచి 18 రాజమండ్రి ప్రాంతాలలో పాపి-కొండల వద్ద గ్రామీణ వాతావరణంలో ఎక్కువ భాగం చిత్రీకరింపబడుతుందనీ ఏప్రిల్‌కు విడుద-లవుతుందనీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ పి సత్య-నారాయణ చెప్పారు శోభన్‌బాబు శరత్‌బాబు, రావు గోపాలరావు, నూతన్ ప్రసాద్, మాధా విజయశాంతి రమాప్రభ నిర్మల పండరీబాబు నటిస్తున్నారు సత్యమూర్తి సంభాషణలకర్త చక్రవర్తి స్వర-కల్పనలో సి నారాయణరెడ్డి వేటూరి గీతాలు రాశారు చెంగయ్య ఛాయ సలీం నృత్యాలు, కళాదర్ శిల్పం పరమశివన్ సాహసాలు కె వెంకటేశ్వరరావు కూర్పు నిర్వహిస్తున్నారు

"డేంజర్‌లైట్" జయమాలిని



పి. సి. రెడ్డి దర్శకత్వంలో "ఉక్కు సంకెళ్ళు"

"సుమన్ పక్కన పవిత్ర అనే అందమైన అమ్మాయిని పరిచయం చేస్తున్నాం ఈమె పాతిక పైగా మలయాళ చిత్రాల్లో హీరోల సరసన నటించింది మరో హీరోయిన్ కూడా నటిస్తుంది జనవరికి షూటింగ్ ఫినిష్ చేస్తాం" అన్నారు పి చంద్రశేఖర-రెడ్డి ఈయన స్క్రీన్ ప్లే దర్శకత్వంలో చందన్ ఆర్ట్స్ ఎస్ అబ్దుల్ ఖాదర్ వర్మ విజయ ఎక్చర్స్ తృతీయ చిత్రం "ఉక్కు సంకెళ్ళు"లో గుమ్మడి పండరీబాయి రాజశేఖరరెడ్డి సత్యరాజ్ రాళ్ళపల్లి ఎలోన్ మనోహర్ స్మిత ఆదిగాగల వారు పాల్గొంటు-న్నారు సాయినాద్ ఆత్రేయ రాజ్ - కోటి దశరద-రామ్ రంగారావు ఎ అంకిరెడ్డి ప్రకాష్, మన్నెం రాధాకృష్ణ పొన్నతోట రఘురాం కె ధ్రువకుమార్ ఎ హెచ్ కృష్ణకుమారి తెరవెనుక కృషి చేస్తున్నారు షేక్ ఫజులుల్లాహక్ నిర్మించే ఈ చిత్రానికి లీలా చంద్రశేఖరరావు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ షేక్ రహంతుల్లా షేక్ షంషుద్దీన్ సహ నిర్మాతలు

"మాంగల్యబంధం లో దేవి, సుహాసిని, చంద్రమోహన్



"సంసారం ఓ సంగీతం"లో చంద్రమోహన్, నిర్మల





Imageads M-1868

సినిమా

సినిమాస్కోప్ చిత్రం "హంతకుడి వేట"

తెలుగు తమిళ భాషల్లో ఒకేసారి సినిమాస్కోప్‌లో తీస్తున్నాం పూర్తి యాక్షన్ హారర్ సస్పెన్స్ చిత్రం షూటింగంతా రాత్రి వేళల్లోనే జరుపుతున్నాం డిసెంబర్ 7 నుంచి 17 వరకు మొదటి షెడ్యూల్‌ను పూర్తి చేశాం తిరిగి జనవరి ఫిబ్రవరి నెలల్లో 1–10 తారీఖుల మధ్య జరిగే షెడ్యూల్స్‌తో షూటింగ్ ముగిస్తాం వచ్చే మార్చి 29న నా పుట్టిన రోజునాడు రిలీజ్ చేస్తాను, - అన్నారు కె ప్రసాద్‌బాబు ఈయన కథ సమకూర్చి నటించే సాయిబాబా మూవీ క్రియేషన్స్ వారి ఫై చిత్రానికి ప్రముఖ ఛాయా గ్రాహకుడు నివాస్ తొలిసారిగా దర్శకత్వం నెపుతున్నారు భానుచందర్ హీరో ఈశ్వరరావు గోకిన రామారావు, సిల్క్‌స్మిత అనూరాధ, జయమాలిని, జ్యోతిలక్ష్మి విజయలలిత మిరాయి చిట్టి కావలి రామకృష్ణ, విక్రమ్ తక్కిన నటవర్గం ప్రకాష్ మాటలు చంద్రశేఖర్ సంగీతం రంగారావు శిల్పం, మోహన్ కూర్పు, గంగాధర్ సహ దర్శకత్వం ఎం పి ఆంజనేయులు సహకార దర్శకత్వం నిర్వహిస్తున్నారు శివరామయ్య నిర్మాణ సారధి ఎ రామచంద్రరావు సమర్పణలో సి హెచ్ చంద్రశేఖరరెడ్డి నిర్మాత

తొలి షెడ్యూల్ పూర్తయిన "వజ్రాయుధం"

కృష్ణ, శ్రీదేవిలమీద ఒక సాంగ్ పిక్చరైజేషన్ కోసం జూబిలీహిల్స్‌లో అన్నపూర్ణా స్టూడియో నుండి పద్మాలయ స్టుడియోకి వెళ్ళే మార్గంలోని ఓ కొండమీద అద్దాల మేడ' సెట్ వేయడానికి మూడు లక్షలకుపైగా అయింది నవంబర్ 4 నుంచి 10 వరకు ఫస్ట్ షెడ్యూల్ పినిష్ చేశాం డిసెంబర్ 11 నుండి 31 వరకు జరిగే మలి షెడ్యూల్ కోసం పద్మాలయా స్టూడియో వెనుక వైపున ఉన్న సరస్సులో హీరో భవంతిని నిర్మించడం జరిగింది తదుపరి షెడ్యూల్స్ జనవరి 16 నుండి 25 ఫిబ్రవరి 1నుండి 15 ఈ షెడ్యూల్స్‌తో మొత్తం షూటింగ్ పూర్తవుతుంది అన్నారు కె రాఘవేంద్రరావు ఈయన దర్శకత్వం వహించే లక్ష్మి ఫిలిమ్స్ డివిజన్ వజ్రాయుధం చిత్రంలో రావు గోపాలరావు సత్యనారాయణ ప్రభాకరరెడ్డి, నూతన్ ప్రసాద్ పి ఎల్ నారాయణ సిల్క్ స్మిత తదితరులు ముఖ్య భూమికలను నిర్వహిస్తున్నారు పరుచూరి సోదరులు కథ సంభాషణలు సమకూర్చారు వేటూరి గీతాలు చక్రవర్తి సంగీతం, కె ఎస్ ప్రకాష్ ఛాయ, భాస్కరరాజు శిల్పం, సలీం నృత్యాలు కోటగిరి వెంకటేశ్వరరావు కూర్పు తెర వెనుక హంగులు ఏప్రిల్ విడుదల □



'ఇల్లాలే దేవత' అక్కినేని. భానుప్రియ

సీరియల్

మౌన విపంచి

ఆర్ పద్మజా చౌదరి

(గత సంచిక తరువాయి)

ఆ రోజు కార్యక్రమం పూర్తి కాగానే ప్రయాణం కమ్మంటున్న అమ్మమ్మను ఆశ్చర్యపోయి చూచింది మనుమరాలు

"ఎక్కడకు?" అంది ఆశ్చర్యంగా

"మన యింటికి "

ఈసారి ఆశ్చర్యం అధికమయ్యింది. 'నిజంగానే తీసుకువెళ్తుందా?' అమె మనసులో వుదయించిన ప్రశ్నకు ప్రభావతమ్మ కనులే జవాబిచ్చాయి. మారు మాటాడకుండా బట్టలు తీసి ట్రంకు పెట్టెలో సర్దుకుంది.

ఆ యింట్లో ఆ ట్రంకుపెట్టె గాక శిధిలావస్థలో వున్న చాప, పరుపు, ఒకటి రెండు దుప్పట్లు, చాలా కొద్దిగా అల్యూమినియం సామాను, పాత డబ్బాలు తప్పించి ఎక్కువ సామానేమీ లేవు వాటన్నింటిని ప్రభావతమ్మ ఆ రోజు పని చేసిన వారికి యిచ్చింది. అద్దె చెల్లించి, ఒకట్రెండు చిన్న బాకీలు వుంటే తీర్చింది. డాక్టరుకు కృతజ్ఞతలు తెలియజేసి ఫీజు యిచ్చింది

ఖాళీ అయిన యింటికేసి ఒక్కసారి చూచుకుంది ప్రభాత.

ప్రపంచమే శూన్యమైపోయింది ఆమెకు.

వీడ్కోలు యివ్వడానికి వచ్చిన వారి వద్ద నిర్లిప్తంగా సెలవు పుచ్చుకుని అమ్మమ్మతో పయనమయ్యింది ఆ ప్రయాణంలో తన జీవితం పెద్ద మలుపు తిరగబోతోందని ఆమెకు తెలియదు. వర్తమానం దుఃఖంగా, భవిష్యత్తు ప్రశ్నగా ఆమెకు గోచరిస్తుంటే తన ముందు జీవితానికై తానేమి చేయాలో ఆలోచించగల వయసుగానీ మనసుగానీ లేవామెకు. అందుకే అమ్మమ్మతో మౌనంగా పయనించింది.

* * * * *

ఆటో దిగిన మనుష్యుల్ని చూస్తూ వాకిలి వూడుస్తున్న రాము చీపురు అక్కడే పడేసి పరుగెత్తుకు వచ్చాడు బాగ్ వాడి చేతికిస్తూ "ఇప్పుడు దాకా యేం చేశావురా?" అంది ప్రభావతమ్మ.

"కాఫీల పని యిప్పుడే అయ్యిందండీ" అన్నాడు వాడు ఆటోలో నుండి పెట్టె తీసికుంటూ.

పోర్టికోలోనికి రాగానే కృష్ణ చైతన్య వరండా మెట్లు దిగుతూ యెదురయ్యాడు. ఎక్కడికో వెళ్తున్నట్లున్నాడు. చేతిలో బ్రీఫ్‌కేస్ ఉంది. వైట్ పాంటు మీద నలుపు తెలుపు చిన్న గడి వున్న షర్ట్‌ను టక్ చేశాడు. షాంపు చేసినట్లున్నాడు తలకు జుట్టు తడిగా వుంది తల్లిని చూడగానే అతనిలో కలిగిన ఆనందం ప్రభావతమ్మ చూపుల్ని దాటుకు పోలేదు. మూడు పదులు నిండిన తనయుడు మూడేండ్ల పిల్లవానిలా తల్లి కోసం యెదురు చూస్తుంటే, అంతకు మించిన భాగ్యం యే తల్లి కోరుకుంటుంది?

కృష్ణ చైతన్య చూపులు మరుక్షణం తల్లి వెనుక ఒదిగి నిల్చున్న అమ్మాయిని పట్టేశాయి. ఆ అమ్మాయినీ, తల్లినీ మార్చి మార్చి చూశాడు

తల్లి దగ్గరగా వచ్చి ఆమె భుజాలమీద చేయి వేసి తడుతూ "ఐయాం సారీ అమ్మా"" అన్నాడు.

రాజ్యలక్ష్మి పోయాక మొదటిసారిగా తనివితీరా యేడ్వాలనిపించింది ఆమెకు. ఆమె ఆశించిన ఓదార్పు లభ్యం కావడంచేత విచారాన్ని దిగమ్రింగటం సాధ్యం కాలేదు.

"అమ్మా! రికవర్... రికవర్"

"తొలిసారి నన్ను అమ్మా అని పిలిచింది అదేరా."

"ఆ పిలుపును మననం చేసికోవడం తప్పించి మనమేం చెయ్యగలం? నువ్వే బెంబేలు పడితే ఆ అమ్మాయిని యెవరు ఓదార్చుతారు?"

ప్రభావతమ్మ వెను వెంటనే తనను తాను నిగ్రహించుకుని "రాత్రికి వెళదాం" అంటూ లోపలకు దారి తీసింది.

డ్రైవింగ్ సీట్లో కూర్చుని కారు స్టార్ట్ చేయబోతున్న అతన్ని వెనక్కి తిరిగి చూచి "పెద్ద మామయ్య కాబోలు" అనుకుంది.

రామూ సామాను లోపల పెడుతూ సంతోషంతో గట్టిగా అరచి మరీ చెప్పాడు" అమ్మగారు వచ్చారు" అని. వాడికి పధ్నాలుగేండ్లు వుంటాయి. నిగనిగలాడే నలుపు, మిలమిల్లాడే కళ్ళు. ఎప్పుడూ నవ్వుతూ వుంటాడు. ఎవరే పని చెప్పినా చిటికెలో చేసేస్తాడు. తిట్టినా ముఖం మాడ్చుకోడు. వాడంటే అందరికీ అభిమానం.

వాడి ఎనౌన్స్‌మెంట్ వింటూనే రామస్వామిగారు బద్ధకాన్ని అవతల నెట్టి బయట హాల్లోకి వచ్చారు. అప్పటి వరకూ టిఫిన్‌కైనా లేవని రాధ ఆవులిస్తూ వచ్చింది. ఇంటిని యింట్లోని వారిని చూస్తూనే ప్రభావతమ్మ తన లోకంలోకి వచ్చింది.

"వాడు అప్పుడే బయటకు వెళ్ళాడు కూడాను. మీ తండ్రీ కూతుళ్ళు యింకా నిద్ర మంచాలమీదనుండి లేవనైనాలేదు" అంది.

"ఆదివారం కదే. అందుకనీ" రామస్వామిగారు సంజాయిషీ యిచ్చారు.

"అయినా అన్నయ్యేమీ రాచకార్యాలమీద వెళ్ళలేదు. వాళ్ళ ఫ్రెండ్సంతా కలసి రామప్ప చూడాలని వెళ్ళారు" రాధ కినుకగా అంది.

"రామప్ప వెళ్ళినా రాచ కార్యాలమీద వెళ్ళినా వాడి పద్ధతే వేరు."

"సర్లే . సర్లే. . యింతకూ నువ్వెళ్ళిన విషయం...." అన్నారాయన. ఆయన దృష్టి అప్పుడే ప్రభాత మీద పడింది. పెద్ద పెద్ద పువ్వులున్న బ్లూ కలర్ కాటన్ పరికిణీమీద తెల్ల జాకెట్, బ్లూ కలర్ సాదా వోణీ వేసికుంది. బిర్రుగా రెండు జడలు వేసికుని రిబ్బన్లతో పైకి మడచి కట్టింది. నల్లటి

జరిగిన కథ - 4 : రామస్వామి, ప్రభావతమ్మ దంపతుల పెద్ద కొడుకు కృష్ణ చైతన్య. చిన్నతనం నుంచీ దగ్గరకు తీసిన తన అక్క కూతురు రాజ్యలక్ష్మికి సీరియస్‌గా ఉందని టెలిగ్రామ్ అందుకున్న ప్రభావతమ్మ రాజ్యంను చూసిరావడానికి బయలుదేరి వెళుతుంది. దారిలో ఆమెకు గత స్మృతులు గుర్తుకు రాసాగాయి. ప్రభావతికి రామస్వామితో పెళ్ళి జరగడంతో రాజ్యలక్ష్మి దూరం అవుతుంది. రాజ్యానికి, వెంకటేశ్వర్లుకు సాన్నిహిత్యం బలపడసాగింది. రాజ్యం, వెంకటేశ్వర్లు ఇల్లు విడిచి వెళ్ళిపోయారు. వాళ్ళు ఎక్కడున్నదీ తెలుసుకోడానికి ప్రభావతి చేసిన ప్రయత్నం ఫలించలేదు. రాజ్యలక్ష్మి ఊరిలో దిగిన ప్రభావతమ్మకు భర్త పోయిన ఆమె దీనస్థితి చూస్తే ఆపుకోలేని దుఃఖం వచ్చింది. రాజ్యలక్ష్మి కూతురుకి ప్రభాత అని పేరు పెట్టుకొంది. రాజ్యలక్ష్మి చనిపోయింది.

వుంగరాల జుట్టు చెదరి నుదుటిమీద పడ్తోంది. రెండు చేతులకూ రబ్బరు గాజులు. కన్నులు విశాలంగా వుండి చుట్టూ పరికిస్తున్నాయి ఆ చూపులు కేవలం బాహ్యాన్నే గాక అంతరాలను కూడా గ్రహించేలా వున్నప్పటికీ ఆ సమయంలో అవి దీనంగా వున్నాయి తనకున్న యావత్ సంపదనూ కోల్పోయిన వ్యధ ఆ విశాల నయనాలు చాటి చెప్తున్నాయి.

ప్రభావతమ్మ భర్త కళ్ళలోకి సూటిగా చూచింది. ఆయన చూపుల్లో యెన్నో అభిప్రాయాలు గ్రహించాలని ఆమె ఆరాటం మొదటినుండీ ఆమె ఆయన చూపులను అనుసరించే ఆయినకు అనుగుణంగా నడుచుకుంది. అలాగే ఆయన కూడా ఆమె మనసు గాయపడేలా ప్రవర్తించలేదు. అయినా యెక్కడో ఒకచోట యెందుకో ఒకందుకు రాజీ తప్పలేదు. అదే జీవితం.

"దాన్ని అగ్ని పాలు చేసి వచ్చానండి ఈ అమ్మాయి రాజ్యం కూతురు" నిస్సత్తువగా కుర్చీలో కూలబడింది. వెంటనే రామస్వామిగారు కూడా కూర్చుంటూ "రామూ! అమ్మగారికి కాఫీ తీసుకురా అమ్మా రాధా! నువ్వు అమ్మాయిని నీ గదిలోకి తీసుకు వెళ్ళు. లెట్ హర్ గెట్ రిలాక్స్‌డ్" అన్నారు.

తన గదిలోకి దారి తీస్తూ "నీ పేరేమిటి?" అంది రాధ.

"ప్రభాత."

"అరే. అమ్మ పేరులా వుంది" ఆశ్చర్యం ప్రకటించింది. కాబట్టే తనకా పేరు లభించిందని ప్రభాత రాధతో చెప్పలేదు.

ఆ విధంగా ప్రభాత ప్రభావతమ్మ యింట్లోని వారందరికీ పరిచయం అయ్యింది. రోజులు గడుస్తున్న కొలది ప్రభాతకు బెరుకు సన్నగిల్ల సాగింది. ఇంట్లోని వారందరినీ వరుసలో పిలువ నారంభించింది. రాధను 'పిన్నీ' అని పిలుస్తుంటే ముందు చికాకు పడినా తరువాత ఆ పిలుపుకు అలవాటు పడింది.

"నీకెందుకు రాధా అంత విసుగు? పిన్ని అని పిలవగానే పెద్దదానివై పోతావా?" ఆట పట్టించాడు కృష్ణ చైతన్య

"మామయ్యా అని పిలిపించుకోవాలని నీ కెందుకు వుబలాట?"

"పిలుపుకు కాదు మొద్దూ. ఆ అమ్మాయి అమాయకత్వానికీ, హృదయపూర్వకమైన సంబోధనకూ."

"సంబోధనలో హృదయం యేమిటి? నా నెత్తి."

"నీ నెత్తి వుండదు కానీ మాట తీరునుబట్టి మనసు తెలుస్తుంది."

ప్రభాత సమీపంలో లేనప్పుడు అప్పుడప్పుడు ఆమెను గూర్చి ముచ్చటించుకుంటారు. అందరూ "ప్రభాత మంచి పిల్ల" అన్న యేకాభిప్రాయానికి వచ్చారు.

ప్రభాత ప్రొద్దున్నే లేస్తుంది. తన పనులన్నీ ముగించుకొని వంటింట్లో అమ్మమ్మకు సాయం చేయడానికి వెళ్తుంది. "వద్దు" అన్నా వినిపించుకోదు. పుట్టింది పెరిగింది పల్లెటూరు. పని పాటలకు అలవాటయ్యాయి దేహమూ, మనసూ సోమరిగా కూర్చోవాలంటే ఆమెకు అసలే గిట్టదు. క్రొత్తనే బెదురైనా లేకుండా యెంతో అలవాటున్న దానిలా చక చకా తిరుగుతూ అన్నింటిలో నేనున్నానంటూ పని చేసే ఆ పిల్లను అందరూ విస్తుబోయి చూశారు. చిన్నపిల్ల, తల్లిని కోల్పోయి మొదటిసారిగా బయట ప్రపంచంలోకి అడుగు పెట్టింది. తామెలా ఆమె విచారాన్ని మైమరింప జేయాలో నని అనుకున్నవారికి ప్రభాత చెలాకీతనం ఆశ్చర్యాన్ని కలిగించింది.

ప్రభాతకు తన పరిస్థితి యేమిటో, యీ లోకంలో తన గతి యేమిటో క్షుణ్ణంగానే తెలిసింది. తల్లి వియోగాన్ని ఆమె గుండెల్లోకి మ్రింగేసింది. ఆ క్రొత్త యింట్లో, క్రొత్త మనుష్యుల మధ్య తనకింత స్థానం దొరకడమే ఆమెకెంతో తృప్తిగా వుంది. తన యేడుపుతో, నిర్లిప్తమైన వర్తనతో వారందరికీ చికాకును, యిబ్బందినీ కలిగించదల్చుకోలేదు. వర్తమానాన్ని, వాస్తవాన్ని అర్థం చేసికొని తనకు కలిగిన విచారానికి తనను తానే వోదార్చుకుంది. తనకు కలిగిన కష్టానికి తనకు తానే ధైర్యం చెప్పుకుంది.

పరిస్థితులే మనిషికి బ్రతకడాన్ని నేర్పుతాయి.

కష్టాలే మనసుకు సాన బెడ్తాయి.

ఒకనాటి రాత్రి—రామస్వామిగారు, ప్రభావతమ్మ, కృష్ణ చైతన్య, రాధ కులాసా కబుర్లలో కాలక్షేపం చేస్తున్నారు మాటల మధ్య ప్రభాత ప్రసక్తి వచ్చింది.

"ఆ అమ్మాయి భవిష్యత్తు యేమిటి? ఆమెను యేమి చేయదలిచావు?" అని ప్రశ్నించారు రామస్వామిగారు.

ఈ ప్రశ్నకు నిరుత్తరురాలైంది. ఆ ప్రశ్న వెనుకనున్న ఆయన ఆంతర్యం ఆమెకు స్పష్టమౌతోంది,

రాధ కుతూహలంగా తల్లి జవాబు కోసం చూస్తోంది.


కృష్ణ చైతన్యకు తల్లి మనసులోని ఘర్షణ అర్థమయ్యింది.


"అమ్మ యేమి చెప్పగలదు? అక్కడ జరిగినదంతా మనకు చెప్పింది. మీరే ఆలోచించండి."

రామస్వామిగారు ప్రభాత బరువు బాధ్యతలు స్వీకరించడానికి సిద్ధంగా లేరు. అందులో యెన్ని యిబ్బందులున్నాయో, బంధువర్గం నుండీ యెన్ని విమర్శ లొస్తాయో, అసలా పిల్లకు పెళ్ళి చేయడం యెంత కష్టమో ఆయనకు బాగా తెలుసు. ప్రభావతమ్మకు మాత్రం యెందుకు తెలియదు? బాగా తెలుసు. అయినా మమతల పాశాన్ని ఆమె త్రెంచుకోలేక పోతోంది. కనీస మానవత్వాన్ని వదులుకోలేక పోతోంది.

కొడుకు సమాధానం తననే కోరడంతో ఆయన యిరకాటంలో పడ్డారు. ఆయన వుద్దేశం జవాబు ప్రభావతమ్మతో చెప్పించి, ఆమెను ప్రశ్నల వర్షంలో







మౌనవిపంచి

ముంచెత్తించి. ఆ పిల్ల బాధ్యత యెంత కష్టమో ఆమె నోటితోనే చెప్పించాలని.

ఒక్క నిమిషం బాగా ఆలోచించి "అది కాదురా. పరాయిపిల్ల. పైగా ఒక కులం కాదు. మనకు పట్టింపు లేకపోయినా సంఘానికి వుంది కదా! వెనకేమైనా ఆర్థిక స్థోమతు వుంటే అది వేరు. అలాగూ కాదు. చదువు లేదు. ఏదో వుద్యోగం చేసికుని తన కాళ్ళమీద తాను నిలబడగలదనుకోవడానికి" అన్నారు.

"రాజ్యం యే హరిజనుడికో యిచ్చి చేయమంది. అసలు మన పిల్ల అని కూడా తెలియనీయవద్దంది."

"ఏ కులస్థుడికి చేద్దాం అన్నది యిప్పటి సమస్య కాదు. అక్కయ్య చెప్పిందని మనమూ అమ్మాయిని యెవరో అనాథ అని చెప్పుకోలేము. ఆ అమ్మాయి నీ మనుమరాలిగా, మన యింటి వ్యక్తిగా గుర్తించబడాలి. అలా కానప్పుడు ఆ అమ్మాయిని తీసికు రావడంలో అర్థం లేదమ్మా" అన్నాడు కృష్ణ చైతన్య.

అతని వైపు కృతజ్ఞతగా చూచింది తల్లి. తాను చెప్పలేక పోయిన విషయాన్ని యెంత సూటిగా, నిక్కచ్చిగా చెప్పాడు.

రామస్వామిగారు యీజీచైర్‌లో అనీజీగా కదిలారు. కృష్ణచైతన్య యిచ్చిన ఆసరాతో ప్రభావతమ్మ విజృంభించి తన మనసులోని పథకాన్ని అమాయకంగా విప్పి చెప్పింది.

"రాజ్యం తన దారి తాను చూచుకున్నాక దాని అతీ గతీ పట్టించుకున్న-వాడు లేడు. కనీసం అక్క పసుపు, కుంకుమల ఆస్తి అయినా రాజ్యానికి చెందాలి. అదొక్కటే ఆడపిల్ల అక్కకు. దాని ఆస్తి అంతా ప్రభాతకు యిప్పిస్తాను" అంది ఆవేశంగా.

ఆమె ఆలోచనా విధానానికీ, ఆవేశానికీ చకితులయ్యారు రామస్వామి, కృష్ణ చైతన్య. రాధ చప్పట్లు కొట్టి, "భేష్ అలా వుండాలమ్మా, ఆడవారికి అన్యాయం జరిగితే సహించగూడదు" అంది.

తండ్రి కొడుకులు ముఖా ముఖాలు చూసుకుంటుంటే అయో-మయంలో పడిపోయింది. తానేమైనా తప్పు మాట్లాడానా అని తర్కించుకుంది.

"చూడు మీ అక్క మనుమరాల్ని చేరదియ్యి. ఆమెను నీ యిష్టం వచ్చినట్లు చేసికో. నీ యిష్ట మొచ్చినంత యిచ్చి పెళ్ళి చెయ్యి. నా పిల్లలకు మిగల్చక పోయినా పర్వాలేదు. నువ్వు మాత్రం మా అక్క ఆస్తి అంటూ ఆమె కొడుకులతో కలహించవద్దు. బంధువులతో కొట్లాటలు తగవు."

"కొట్లాట లెందుకు?"

"ఎందుకేమిటి? ఆస్తి కోసం. మీ రాజ్యం వెళ్ళిపోతే మీ అన్నలు మిన్నకుండటంలో స్వార్థం లేదంటావా? నిస్వార్థపరులైతే, ఆమె సుఖాన్ని కాంక్షించే వారైతే ఆమె దారిన ఆమెను వదిలేసేవారా? భర్త పోయాడని తెలిసి కనీసం పలుకరించనైనా లేరా? రాజ్యం నీకైనా తెలిపింది. అందుకే తన మరణాన్ని యెవ్వరికీ తెలియబర్చ నవసరం లేదంది. తన కూతురు వునికిని గుట్టుగా వుంచమని కోరింది."

"అక్కయ్య వుండగానే లేదు. ఇప్పుడామె సంతానానికి వారసత్వపు ఆస్తి అంటూ మనం వాజ్యాలు వేసూ్త కూర్చోలేము. వారికై వారుగా యిచ్చే వుదార స్వభావం వారికి లేదు. అందుకని అమ్మా ఆ విషయం వదిలేసెయ్యి. ఆ అమ్మాయిని గూర్చి యదార్థ స్థితిలో నే యోచించు" అన్నాడు కృష్ణ చైతన్య.

తన వూహలన్నీ తారుమారౌతుంటే మౌనంగా కూర్చుందామె. భార్యను ఆ స్థితిలో చూస్తే జాలి వేసింది రామస్వామిగారికి.

"ఇప్పుడేదో ఆస్తుల నష్టం సంభవించినట్లు దిగులెందుకు? ఆ అమ్మాయిని కొంతకాలం మనతోనే వుంచుకుందాం. తర్వాత పరిస్థితులను బట్టి ఆలోచిద్దాం" అన్నారు.

తండ్రి తేలిగ్గా ఒక నిర్ణయానికి రావడం, ఆ నిర్ణయం తల్లికి ఆనందాన్నిచ్చేది కావడంతో తేలిగ్గావూపిరి పీల్చుకున్నాడు కృష్ణచైతన్య. తల్లి చేసిన ప్రపోజల్ తుస్సున యెగిరి పోవడంతో నిరుత్సాహం చెందింది రాధ. ఆ సమయంలో యీ సంభాషణతో సంబంధం లేకుండా హాయిగా నిద్ర పోతోంది ప్రభాత.

* * * * *

ఆ విధంగా ఆ యింట్లో స్థానం సంపాదించుకో గలిగిన ప్రభాత రాధకో చిక్కును తెచ్చి పెట్టింది. వచ్చిన దగ్గర్నుండీ ఆమె రాధ గదిలోనే పడుకొంటోంది. రాధ అందుకు అభ్యంతర పెట్టలేదు. "ఏదో నాలుగు రోజుల్లే" అనుకుంది. ప్రభాత వారితోనే వుంటుందని నిర్ధారణ అయ్యాక సణుగుడు మొదలు పెట్టింది. తల్లితో మొర పెట్టుకుంది. ఎప్పటికీ తన గదిని ఆమెతో షేర్ చేసికోవడం రాధకేమాత్రం యిష్టంగా లేదు. ఆమె చదువుకోవడానికీ, తన స్నేహితులు వచ్చినప్పుడు కూర్చోబెట్టడానికీ ఆ గదినే వుపయోగిస్తుంది. ఇప్పుడామె ప్రైవసీకు భంగం కల్గుతోంది. నిజానికి ఆ యిల్లు ఒక సామాన్యపల్లె యువతికి స్థానం చూపించలేనంత చిన్నదేమీ కాదు. క్రింద మూడు విశాలమైన పడకగదులు ఎటాచ్డ్ బాత్‌రూమ్స్‌తో వున్నాయి. అతి విశాలమైన డ్రాయింగ్ హాలు, పెద్దదైన లైబ్రరీ గదిగాక, చిన్న ఫంక్షన్‌గానీ కాన్ఫరెన్స్‌గానీ యేర్పాటు చేసికోను వీలైనంత పెద్దదైన డైనింగ్ కం సిట్టింగ్ హాలు వున్నాయి. వంట ఇంటి సంగతి సరేసరి. ఏ మధ్య తరగతి కుటుంబీకులైనా అందులో నాలుగు మంచాలు వేసికుని హాయిగా పడు-

ఇదీ.... నా బదులు!

అప్పుడప్పుడూ అంటుంటావు నువ్వు-
-మనసు బాగో లేదని
మనసు లేనిది మనిషే లేడని....
-ప్రేమ ఫలించలేదని
అందుకే బ్రతుకు చెట్టు చిగిర్చడం మానేసిందని...
-స్నేహం సృష్టిలోకెల్లా అతి తీయనిదని
స్నేహానికి స్నేహమే సాటి అని.
ఏవీ... ఆ మనసు, ప్రేమ, స్నేహాలెక్కడో చూపించు
వెర్రివాడా!
అవి అభౌతికాలు
అందుకే నీలో 'తికమకాలు'
అలాగే విశ్వసమూనూ!
అది రంగూ రేఖలకు అతీతం
అది అస్పష్ట దశలో వున్న శరాఘాతం
అది జన జీవనాంతర బడబానల జీమూతం
అది కనిపించక వినిపిస్తుంది
అది వినిపించక వినిపిస్తుంది
అది కనీ వినీ ఎరుగని రీతిని
గుండె ప్రమిదలను వెలిగిస్తుంది
ఉదయ వీణలను పలికిస్తుంది
ఇంకోసారి అడక్కు-
"ఏదీ... ఎక్కడ నీ విశ్వసం చూపించూ?" అని

-పైడిశ్రీ

మౌనవిపంచి

కుంటారు. క్రింద పడగ్గదుల్లో ఒకటి రామస్వామిగారిది, ఒకటి రాధది- మూడవది కృష్ణ చైతన్యది. పైన స్పెయిర్ కోసను అనుకుని మరో బెడ్‌రూం వుంది. అది అతిథులకని నిర్దేశింపబడినది. ఎక్కువగా దాన్ని వుపయోగించేది జయకి. ఆమె తరచు తన భర్తా పిల్లలతో వస్తూనే వుంటుంది. వచ్చినప్పుడల్లా మీదనున్న గదిని వాడుకుంటుంది. నందకిషోర్ వచ్చినా కృష్ణచైతన్య గదిలోనే స్థావరం వేస్తాడు. పనివాడు రాము ముందు వరండాలోగానీ, స్పెయిర్ కేసులోగానీ పడుకుంటాడు. వాడిష్టం.

కూతురు మాటలను గట్టిగా ఖండించింది ప్రభావతమ్మ. రాధ కూడా తన మొండితనం తగ్గించుకోలేదు.

"అన్నయ్యను పైన గదిలోనికి మారమను. అన్నయ్య గదిని ఆ అమ్మాయి-కివ్వండి. లేకుంటే యే మెట్ల గదిలోనో, వంటింట్లోనో పడుకోమను."

"నోరు ముయ్యి."

తల్లిగట్టిగా కేక వేయటంతో ముఖం చిన్నది చేసికుని విసవిసా వెళ్ళిపోయింది. ఈ సంభాషణంతా ప్రభాత విన్నది. తాను మరొకరికి యెంత భారమో అర్ధం చేసుకుంది. అంత పెద్ద యింట్లో యే మూల పడుకున్నా సరిపోతుంది. కానీ అలా చేయడానికి వీల్లేదనీ వారి జీవన విధానమే వేరని చప్పున గ్రహించింది. ఆ సాయంత్రం ప్రభావతమ్మ కృష్ణచైతన్యతో రాధ అయిష్టాన్నీ, మొండితనాన్ని చెప్పింది. రాధ అలవాట్లు అన్నీ అందరికీ తెలుసు. ఇప్పుడామె పద్ధతికీ, యిష్టానికీ వ్యతిరేకంగా జరిగితే సహించ-బోదు. ఆగ్రహంతో యేమైనా మాట మీరితే ప్రభాత బాధపడుతుంది. ఆ పిల్లను తీసుకు వచ్చింది మరింత కష్టపెట్టడానికి కాదు. కృష్ణచైతన్యకు పైకి మారటం యేమంత యిష్టంగా లేదు. అలా వెళ్తే యింటితో సంబంధం తగ్గిపోతుందని అతని ఆలోచన. అదీ నిజమే. ఆ ఇల్లెప్పుడూ నవ్వులతో, హాస్యాలలో, ఆప్యాయతలతో కళకళలాడుతూ వుంటుంది. స్నేహితులు యెప్పుడూ వస్తూ పోతూ వుంటారు. కుటుంబ సభ్యులంతా యెవరి గది వారి-కున్నా సాధారణంగా సిట్టింగ్ హాల్లో మసలుతూ వుంటారు. పై గదికి మారటం అంటే యీ వ్యవహారాలన్నింటికీ కనీసం ఒక్క అడుగైనా దూరం జరగడమే. అదీగాక జయశ్రీ వాళ్ళు వస్తే సమస్య మళ్ళా మొదటి కొస్తుంది.

కొద్దిసేపు ఆలోచించి కృష్ణచైతన్య ఒక నిర్ణయానికి వచ్చాడు.

"అమ్మా మన లైబ్రరీ గదిని వాడుకోమందాం" అన్నాడు.

"మరినీ కెట్లారా?"

లైబ్రరీ అన్నది కామన్ రూం అయినా ఆ గదిని ఆ యింట్లో కృష్ణచైతన్య తప్పించి మరెవ్వరూ వుపయోగించరు. రామస్వామిగారు పేపర్ చదవాలన్నా లోపల-హాల్లోనే చదువుతారు. ఇతర పుస్తకాలు తన గదిలోనే చదువు-కుంటారు. అవసరమైన వాటిని లైబ్రరీగదినుండీ తెచ్చుకుని, అవసరం తీరేక పెట్టేస్తూ వుంటారు. రాధ కూడా అంతేను. ఇక ప్రభావతమ్మ సరేసరి. ఆమెకు చదివే తీరిక, యింట్రస్టు కూడా లేవు. మధ్యాహ్నం ఒక గంట వ్యవధి దొరికితే యెప్పుడైనా యే వారపత్రికో తిరగేయబోయినా వెంటనే నిద్రకమ్మేస్తుంది.


కృష్ణచైతన్య అందువలన లైబ్రరీ రూంను పర్సనల్ చేసుకున్నాడు. అతనితో ప్రత్యేకంగా పాఠాలు చెప్పించుకోవాలని విద్యార్థులు యెవరొచ్చినా ఆ గదిలోనే ఇంగ్లీషు సాహిత్య పాఠాలు జోరుగా సాగుతాయి.

"ఇబ్బందేముందమ్మా. ఆ అమ్మాయి ఆ గదిలో పడుకుంటుంది. అంతేగా. ఆమె పడుకునే సమయంలో నాకా గదిలో పనేముంది" అన్నాడు.

మరునాడే లైబ్రరీ గదిలోని కుర్చీలనూ, టేబుల్‌నూ ఒక ప్రక్కకు జరిపించి మంచం పట్టే స్థలాన్ని యేర్పాటు చేశాడు. ఒక షెల్ఫ్ కూడా ఖాళీ చేసి యిచ్చాడు. అంత పెద్ద షెల్ఫ్‌లో తన చిన్న ట్రంకుపెట్టి మాత్రం పెట్టుకుంది. ఒక అరలో చినప్పుడు తాను. అమ్మా నాన్నలతో తీయించుకున్న ఫోటో ఒకటి పెట్టుకుంది. ఇక అంతా ఖాళీ.

"ఈ గదిని నువ్వు వాడుకో." అంటున్న కృష్ణచైతన్యను కృతజ్ఞతగా చూసింది. తనకోసం అతనెంతో త్యాగం చేసినట్టుగా భావించింది. అతని పట్ల ఆమెకు గల కృతజ్ఞతాభావం రోజులు గడచే కొలదీ అధికం కాసాగింది. ఆ ఇంట్లో తన స్థానం యేమిటో, తనను వారంతా యెలా ట్రీట్ చేస్తారోనని భయపడిన ప్రభావతి అతిత్వరలోనే ఆ యింట్లో సభ్యురాలయ్యింది. రామస్వామి గారు ఆ అమ్మాయి విషయంలో ఆసక్తి ప్రదర్శించలేదు; అలాగని అనాసక్తం-గానూ లేరు. రాధ స్నేహ పూర్వకంగానే వున్నా ఒట్టి మొండి మనిషి. కృష్ణచైతన్య తల్లిలా ఆదరిస్తాడు. తాను ఒంటిగా తీసికున్న నిర్ణయాన్ని కుటుంబ సభ్యులంతా ఆదరించటంతో సంతుష్టురాలైంది ప్రభావతమ్మ. ఆమెకు కించిత్ గర్వం కూడా కలిగింది.

బ్రతుకు సాఫీగా సాగిపోతోంది. ప్రభాత వచ్చినాక సుమారు ఒకనెల గడిచాక జయ పిల్లల్ని తీసికుని వచ్చింది. ఆమె భర్త విజయవాడలో డాక్టరు



పదవ భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలని జనవరి 3వ తేదీన కొత్తఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ప్రారంభిస్తూ ముఖ్యఅతిధి, ప్రఖ్యాత నటుడు శ్రీ దిలీప్‌కుమార్ జ్యోతిని వెలిగిస్తున్న దృశ్యం. నటి జయప్రదను కూడా చిత్రంలో చూడవచ్చు.

అడపాదడపా పుట్టింటికి రావడం పరిపాటి ఆమెకు ఒక కొడుకు, కూతురు ఏదీ దాచుకునే స్వభావం కాదు

వచ్చి రావడంతోటే కబుర్లలోకి దిగింది కృష్ణచైతన్యను "పెళ్ళెప్పుడు?" అంది

"అదే ప్రయత్నం "

"లైనే దొరకటంలేదు "

"మా ఆడపడుచును చేసికోరాదు బోలెడంత ఆస్తి "

"మైగాడ్!"

"ఎందుకంత భయం ఆస్తిని చూశా?"

"కాదు అమ్మాయిని చూచి"

"నీదీ మరీ బడాయి సుమనకేమి? చక్కగా వుంటుంది"

వీరి సంభాషణ సాగుతూనే వుంది జయశ్రీ వచ్చిన దగ్గర్నుండీ ప్రభాతను వో కకంట కనిపెడుతూనే వుంది దేనిలోనూ తనకు నిమిత్తం లేనట్లు తన పనితాను చేసికు పోతూంది కాఫీ, ఫలహారాలు చకచకా అందిస్తోంది వంట యింట్లో ప్రభావతమ్మకు హెల్పు చేస్తోంది

"ఈ అమ్మాయి వచ్చాక మనకు ప్రొద్దున్నే యిడ్లీ గాక వడ, దోసెలాంటివి దొరుకుతున్నాయి కదన్నయ్యా" అంది రాధ ప్రభాత పెట్టి వెళ్ళిన డిష్‌లో నుండి మరో వడ వేసికుంటూ

"మొత్తానికి అమ్మ భలే పిల్లనే పట్టింది అయినా అమ్మకు పని వాళ్ళెప్పుడూ బాగా చేసి పెడ్తారు అది కూడా వొక అదృష్టం" అంది తన పని మనిషిని తలచుకుని నిట్టూరుస్తూ జయశ్రీ

జయశ్రీకు ప్రభాత విషయం తెలియదు. ఆమె కెవ్వరూ యీ విషయం వుత్తరమన్నా వ్రాయలేదు

నోట్లో పెట్టుకోబోతున్న వడను అలాగే పట్టుకున్నాడు కృష్ణ చైతన్య రాధ యేమో చెప్పాలని ప్రయత్నించింది కానీ అదేమిటో ఆమెకే తెలియలేదు ప్రభాత వెనక్కు తిరిగి అందర్నీ పరిశీలనగా చూచి గబగబా కిచెన్‌లోకి వెళ్ళిపోయింది

"ఏడవబోతున్నట్లుంది" అంది రాధ కృష్ణ చైతన్యతో గుస గుసగా

"షటప్ గట్టిగా అరిచాడు

జయకు యీ మారిపోయిన వాతావరణం బొత్తిగా అర్థం కాలేదు

ఏడవటం యేమిటి? ఎందుకు?" అంది అయోమయంగా

"ఆమె రాజ్యం అక్కయ్య కూతురు" అంది రాధ

"ఏ రాజ్యం అక్కయ్య? ఓహో " జయశ్రీకు రాజ్యం అక్కయ్య గుర్తుకు రావడానికి అట్టే సమయం పట్టలేదు

అయినా యీలోపు కృష్ణ చైతన్య అక్కడ్నుంచీ లేచి వెళ్ళిపోయాడు

విసురుగా వంట గదిలో వున్న తల్లి వద్దకు వెళ్ళాడు గారెలు వండుతున్న ప్రభావతమ్మకు యీ గొడవేమీ తెలియదు కనీసం చిన్నబోయిన ముఖంతో వున్న మనుమరాల్ని గమనించనైనా లేదు

"అమ్మా! రామూ యేం చేస్తున్నాడు? వాడికీమధ్య బద్ధకం ప్రబలిపోయింది నువ్వీ అమ్మాయికి అంత పని చెప్పకు చిన్న పిల్ల ఎంత పని చేస్తుంది?"

ప్రభావతమ్మకు వెంటనే కొడుకేం చెబుతున్నాడో బోధ పడలేదు అర్థం అయిన వెంటనే ఆమె చిన్నబోయింది సిగ్గు పడింది

"నేనామెను కష్టపెడుతున్నానా?" అనుకుంది

అందుకు తన కొడుకు ఆ పిల్లను వెనకేసుకొచ్చి ఆమె యెదుటనే తన నన్ని మాటలనటం అవమానంగానూ అనిపించింది

"తనకన్నా ఆ అమ్మాయిమీద కృష్ణకు యెక్కువ అభిమానమా?" అనే స్త్రీ సహజమైన అనుమానం కూడా కలిగింది

నిశ్చేష్టురాలై చేతిలో వున్న పిండి ముద్దను అలాగే పట్టుకుని కొడుకు కళ్ళల్లోకి తదేకంగా చూచింది తల్లి అలా చూస్తుంటే కృష్ణ చైతన్య యిబ్బందిగా ఫీలయ్యాడు ఆమె కేదో నచ్చచెప్పాలని పెదవి కదిపాడు "అసలు " ఎదురుగా ప్రభాత నీళ్ళు నిండిన కళ్ళతో ఆరాధనగా అతనికేసి చూస్తూ నిలబడివుంది అతని మాటలు ఆగిపోయాయి


ఆమె కన్నీళ్ళు తుడిచి లాలించాలన్న బలీయమైన కోరికను నిగ్రహించుకుని "నీ పని కానీయమ్మా" అంటూ వెళ్ళిపోయాడు

ప్రభావతమ్మ మనుమరాల్ని చూస్తూ "నువ్వెళ్ళి కూర్చో తల్లీ" అంది నిష్ఠూరంగా

కళ్ళు దించుకుని వ్రేళ్ళకు పమిట కొంగు చుడుతూ అలాగే నిల్చుంది ప్రభాత ఆమె కళ్ళనుండీ నీరు జారి క్రిందకు పడడానికి సిద్ధంగా వున్నాయి "మామయ్య యిలా మాట్లాడకుండా వుంటే యెంత బాగుండేది" అనుకుంది

ప్రభావతమ్మకు బయట హాల్లో యేం జరిగిందో తెలియదు కొడుకు యేదో అన్నాడు అందుకే చిన్నపిల్లను కష్టపెట్టడమేమిటి అనుకుంది వెంటనే తన మామూలు స్థితికి వస్తూ "కానియ్యి తల్లీ! ఆలస్యం అయితే హడావుగా అందరూ చిందులేస్తారు అంది తన పనిలో నిమగ్నమౌతూ

(ఇంకా ఉంది)



ఏ. సి. హెచ్. ఎస్.–చింతాడ

నాకు తరచుగా నాలిక బద్దలయినట్లు నోరు పూయుట జరుగుతున్నది. నోరు పూత కనీసం వారం రోజుల వరకూ తగ్గుటలేదు. తగ్గినా మరల రెండు మూడు రోజులలో వస్తూనే వున్నది.

★ పుండ్లు వున్న భాగంలో పైపూతగా ఒక శాతం సిల్వర్ నైట్రేట్ మాదితో అద్ది వెను వెంటనే నోటిని ఉప్పు నీళ్ళతో పుక్కిలించి వెయ్యాలి.

లోనికి బి–కాంప్లెక్స్ మాత్రలు వాడటం మంచిది. ఆహారంలో కామంచి ఆకు వాడితే ఈ పుండ్లు త్వరగా మానే అవకాశం ఉంటుంది.

ఈ పుండ్లు రావటానికి ఎన్నో కారణాలు పేర్కొనబడుతున్నాయి. అంటే నిశ్చయంగా ఇవి ఎందువల్ల వస్తాయో చెప్పటం కష్టం.

కె. వి. యస్.–వరంగల్

నేను ప్రస్తుతం వరంగల్ సెంట్రల్ జైల్‌లో 5 సం. ల శిక్ష అనుభవిస్తు-న్నాను. 7 సం. ల క్రితం బోదకాలు వాపు వచ్చింది. ప్రస్తుతం చాలా లావయింది. పాదాలమీద, గుత్తిలోను వాపు ఎక్కువ. వత్తితే గుంటలు పడుతుంది. 3 సం. లు హెట్రజాన్ మాత్రలు వాడుతున్నాను. దీనిని ఆపరేషన్ ద్వారా తీసివేయవచ్చునా? వివాహం చేసుకొంటె ఈ రోగం నా భార్య పిల్లలకి సంక్రమిస్తుందా? వివాహానికి ఇది ఆటంకమా?

★ ఫైలేరియా వల్ల వచ్చిన వాపు వత్తితే పెద్దగా గుంటలు పడదు. హృద్రోగం, అనీమియా, లివర్ వ్యాధులు, మూత్రపిండాల వ్యాధులు ఇలా వాపు రావటానికి కారణా లున్నాయి. దీనికి ఆపరేషన్ లేదు. ఇక హెట్రజాన్ మాత్రలు అనవసరం. వివాహానికి ఆటంకం అంటూ లేదు గాని రోగ నిర్ధారణ తర్వాత చేసుకొంటే మంచిది. ఈ రోగం భార్యా, పిల్లలకి సంక్రమించదు.

కె.వి.కె.–నూజివీడు

నా వయస్సు 17 సంవత్సరములు. నా కుడికంటిలో మెల్ల వున్నది. చేతి అద్దములో ముఖము చూచు కొనునప్పుడు మెల్ల వుండదు. సూటిగా 1 2 మీటర్ల లోపులో వున్న వస్తువులను చూచుచున్నప్పుడు మెల్ల వుండదు. కొంచెము మసక గూడా వున్నది. దీనికి చికిత్స ఏమిటి?

★ మీరు నేత్ర వైద్యులను సంప్రదించవలసి ఉంటుంది. కళ్లజోడు వాడటంవల్లగాని, ఎక్సరసైజులను నేర్పటం మూలంగాగాని, శస్త్ర చికిత్స వల్లగాని వారు నయం చేసే వీలుంటుంది. మసక రావటానికి కళ్లలోని దృష్టి లోపం గాని, మెల్ల కన్నుగాని కారణం అవుతాయి.

పి. ఎ. – తుళ్ళూరు

నాకు అరికాళ్ళల్లోనూ., వ్రేళ్ళమధ్య, మడమలు పగిలి బాగా నెప్పిగా వున్నాయి. దీనికి ఏ మందులు వాడాలి?

★ ప్రతి రోజు మూడు పూటలా కాళ్ళ చర్మానికి బెంజోయిక్ యాసిడ్ (విట్‌ఫీల్డ్) ఆయింట్‌మెంటు పూస్తూ రావటంవల్ల ఇవి తగ్గిపోతాయి.

నీళ్లలో పని చేయటం కొన్ని రోజులపాటు ఆపవలసి వస్తుంది. □

'ఉత్తరాలు' శీర్షికకి
రాసే వారు


తమ పేరు, పూర్తి చిరునామా
తెలుగు లిపిలో రాయాలని
మనవి చేస్తున్నాము.

—సంపాదకుడు.


ప్రవేశపెడుతున్నాం
జై కిసాన్
సామ్రాట్
18:46:0
JAI KISAAN
SAMRAT
18 : 46 : 0
GRS 40.4KG NET 40KG
ZUARI AGRO CHEMICALS LTD
GOA
JAI KISAAN
మీ పంటలను ఉవ్వెత్తున పెరిగేటట్లు
చేసేందుకు అత్యధిక ఫాస్ఫేట్ గలది.
* 18% నత్రజని, 46% ఫాస్ఫేట్ (డీఏపీ)
జోరుగా, తొందరగా పెంచగల బలవర్ధకమైన
సంకీర్ణ రసాయనిక ఎరువు.
* వరి, చెరకు, ప్రత్తి, నూనె గింజలు,
పప్పు ధాన్యాల్లాంటి పంటలు బాగా ఏపుగా పెరగటంకోసం,
అధికంగావున్న ఫాస్ఫేట్ తోడ్పడుతుంది.
* నీటిలో పూర్తిగా కరుగుతుంది—దాని పూర్తి లాభం మీ పంటలకు అందుతుంది.
* అత్యధిక పోషక పదార్థాలు....అతి తక్కువ ఖర్చులో!
* నత్రజని పూర్తిగా అమ్మోనియా రూపంలో ఉండటంవల్ల, నష్టపోవడం అంటూ ఏమీ ఉండదు.
జై కిసాన్ ఎరువులు
అత్యధిక దిగుబడుల కోసం అత్యధిక పోషణ.
జువారి అగ్రో కెమికల్స్ లిమిటెడ్, గోవా.
ప్రాంతీయ విక్రయ కార్యాలయాలు : సికింద్రాబాద్, విజయవాడ, బెంగుళూరు, హుబ్లి, నాగ్‌పూర్, పుణె, ఇండోర్, ఆగ్రా, జువారినగర్.
LINTAS ZUA 112 2315 TL (R)

నువ్వు పెంచిన మొక్క

– ఎమ్. దివాకర్ బాబు



'కిట్టూ' మూడో సారి కేకపెట్టింది వర్ధనమ్మ.

మొదటి రెండుసార్లు సౌమ్యంగానే పిలిచింది. ఈసారి పిలవడంతో కొద్దిగా విసుగు, కోపం ధ్వనించాయి.

వర్ధనమ్మకి చాలా కోపంగా వుంది – చెప్పా పెట్టకుండా ఎగ్గొట్టిన పని మనిషి మీద, అయిపోయిన సబ్బుమీద.

పనిమనిషి వస్తుందన్న నమ్మకంతో బట్టలన్నీ నానపెట్టింది.... ఇప్పుడా బట్టలన్నీ వుతుక్కోవాలి! తెల్లవారిన దగ్గర్నించి వంచిన నడుం ఎత్తకుండా ఏదో ఒక పని. భర్తని ఆఫీసుకి పంపించేసరికి దినచర్యల్లో ఓ ఘట్టం సమాప్తమయింది.... ఇప్పుడీ బట్టలన్నీ వుతకాలి. సాయంత్రం పనిమనిషి వచ్చేవరకూ వుంచితే నాని పాడయిపోతాయి. ఓపిక లేకపోయినా తప్పదు కనుక చీర కుచ్చెళ్ళు పైకి దోపుకుని బట్టలు వుతికే కార్యక్రమంలోకి దిగింది. తీరా అన్నీ సిద్ధం చేసుకుని చూస్తే సబ్బులేదు.... చిరెత్తుకొచ్చింది వర్ధనమ్మకి!

'కిట్టూ....' మళ్ళీ కేకపెట్టింది.

వీధిలో ఆడుకుంటున్న కిట్టూకి తల్లి పిలవడం వినిపించినా ఆటల ధ్యాసలో బదులు పలకలేదు.

లేవక తప్పలేదు వర్ధనమ్మకి.... 'కిట్టు.... నిన్నే.... పిలుస్తుంటే వినిపించడంలేదూ...' అంటూ వీధిగుమ్మం దగ్గరికి వచ్చింది.

'ఏవిటమ్మా....' ఆడుకుంటూనె జవాబిచ్చాడు కిట్టూ....

'శ్రీరాముడి కొట్టుకు వెళ్ళి బట్టల సబ్బు పట్రా...."

"నేనాడుకోవాలి.... వెళ్ళను....' ఠక్కున సమాధానం చెప్పాడు కిట్టూ....

"ఎంతసేపు.... ఇక్కడేగా వెళ్ళిరావయ్యా.... వచ్చాక ఇష్టం వచ్చినంతసేపు ఆడుకోవచ్చు.... బట్టలు నానిపోతున్నాయి....' వర్ధనమ్మకి త్వరత్వరగా బట్టలు వుతికేసి కాసేపు నడుం వాల్చాలని వుంది.

కిట్టుకి ఆటలు వొదిలి వెళ్ళాలని లేదు. వెళ్ళనని మరోసారి చెప్పాడు.

అసలే అలసట ఆ పైన విసుగు వర్ధనమ్మకి కోపం వచ్చింది, 'వెధవా వెళ్ళవూ....' అంటూ కిట్టూని పట్టుకోబోయింది. కిట్టూ తల్లిని తప్పించుకుని ఇంట్లోకి పరుగుతీసాడు.... 'పట్టుకోచూద్దాం' అని కవ్విస్తున్నాయి కిట్టూ మెరిసే కళ్ళు.... కిట్టువెంట పరిగెత్తింది.... ఎలాగైతేనేం ఎట్టకేలకు పట్టుకుంది.' పట్టుకోలేననుకున్నావా.... ఇప్పుడెక్కడికి పోతావ్' రొప్పుతూ అంది.

'అమ్మా.... అమ్మా.... ప్లీజ్.... నన్నొదిచి పెట్టమ్మా ఆడుకోవాలి....' బ్రతిమాలుకోవడం కిట్టూ వంతయింది.

'అలాగే వదిలేస్తాను. మరి సబ్బు తెచ్చిస్తావా....?'

కిట్టూ క్షణంలో సగం ఆలోచించి 'ఓ మరి డబ్బులియ్యి....' అన్నాడు.

వర్ధనమ్మ కిట్టూ చెయ్యి వదిలి బీరువా వైపు నడిచింది.

'అమ్మా.... ఇప్పుడు పట్టుకోచూద్దాం....' అంటూ ఇంట్లోకి పరిగెడితే దొరికిపోతానని వీధిలోకి పరిగెత్తాడు కిట్టూ.

వర్ధనమ్మకి కిట్టూతో సమానంగా పరిగెత్తే ఓపికలేదు....ఓపిక

పరిగెట్టాడు తనెలా పరిగెట్టగలదు వీధిలో బట్టల గొడవే లేకపోతే ఈపాటికి ఓ కునుకు తీసేది రాని పనిమనిషిని. అయిపోయిన సబ్బునీ మరోసారి కసిగా తిట్టుకుంది

పోనీ తనే షాపుకి వెళ్ళి తెచ్చుకుంటే కిట్టూని ప్రతిమాలేకన్నా అదే సులువు అనీ బైటకి కదలాలంటే చీర మార్చుకోవాలి తలదువ్వుకోవాలి అన్నింటినీ మించి తాళం ఎక్కడుందో వెతుక్కోవాలి ఈ పన్నునీ చేయడం కన్నా కిట్టూని బ్రతిమాలుకోవడమే సులువు కిట్టూ చెప్పగానే వినేవాడే ఇప్పుడు ఆటల రంధిలోపడి వెళ్ళినంటున్నాడు ఎలా ఇప్పుడు? కష్టమైనా తప్పదు తనకి ముందు తాళం ఎక్కడుందో వెతుక్కోవాలి

అని లోపలకి వెళ్ళబోతున్న వర్ధనమ్మకి ఆపద్బాంధవుడిలా కనిపించాడు అప్పుడే వీధి మలుపు తిరిగిన ఐస్‌ఫ్రూట్ బండివాడు! బండి వీధిలోకి రావడం ఆలస్యం ఇద్దరు ముగ్గురు పిల్లలు ఐస్‌ఫ్రూట్ కొనుక్కున్నారు

కిట్టూ తల్లివంక చూసాడు. ఆ చూపులో తనకీ ఐస్‌ఫ్రూట్ కొనిపెట్టమన్న అర్థం గ్రహించింది వర్ధనమ్మ ఐస్‌ఫ్రూట్ బండి చూడగానే తనకి వచ్చిన ఆలోచనని అమలు జరపడానికి అటువైపునించే ప్రోత్సాహం వచ్చింది

తన పనీ అవుతుంది!

వాడి కోరికా తీరుతుంది!

"ఐస్‌ఫ్రూట్ కావాలా?" అడిగింది

కిట్టూ వేగంగా తలాడించాడు కావాలన్నట్టు

'బట్టల సబ్బు తెచ్చిస్తేనే ఐస్‌ఫ్రూట్ కొనిపెడతాను ' ఆశపెట్టింది కొడుక్కి

నాలుగు నిమిషాల తర్వాత వర్ధనమ్మ బట్టలమీదా, కిట్టు ఐస్‌ఫ్రూట్ మీదా దాడి ప్రారంభించారు

* * *

"వర్ధనం. ఓయ్ నందివర్ధనం ఇలా రావోయ్ ఓసారి." సగం గడ్డం చేసుకున్న వెంకట్రావు వంటింట్లో వున్న భార్యకి వినబడేలా బిగ్గరగా అరిచాడు. చేస్తున్న పనిని వదిలేసి పరిగెత్తుకుంటూ వచ్చింది వర్ధనమ్మ

"ఏవోయ్ నా షేవింగ్ సెట్లో కొత్త బ్లేడు వుండాలి ఏమైంది?"

అనవసరంగా తనని హడావుడి పెట్టడమే కాకుండా బ్లేడు గురించి అడుగుతున్నందుకు అరికాలమంట నెత్తికొచ్చింది వర్ధనమ్మకి. 'బావుంది ఇది అడగడానికా అంత ముద్దుగా 'వర్ధనం' అంటూ పిలిచారు ఇప్పుడడిగితే అడిగారు కానీ ఇంకెప్పుడూ అడగకండి . అయినా మీ బ్లేడు సంగతి నాకెలా తెలుస్తుంది? ఎక్కడ పెట్టుకున్నారో ఏవో' అని వెనుతిరిగింది.

'తెలియదు సరే వొప్పుకున్నాను పోనీ అట్లా -నాలుగడుగులువేసి కొత్త బ్లేడు తెచ్చిపెట్టరాదూ

'హవ్వ' నోరు నొక్కుకుంది వర్ధనమ్మ!' ఎవరన్నా వింటే నవ్విపోతారు నేను వెళ్ళడం ఏమిటి!

'నవ్విపోతే సగం చేసుకున్న నా గడ్డాన్ని చూసి నిలబడిపోయి మరీ నవ్వుతారు వెధవ బ్లేడు ఎడ్వర్‌టైజ్‌మెంట్ చూసి మోసపోయి కొన్నాను ఆరు గడ్డాలకి వస్తుందన్నారు అర గడ్డం కూడా రాలేదు కొత్తబ్లేడు ఇంకోటి వుండాలి అదెక్కడుందో కనబడటంలేదు ఎట్లా ఇప్పుడు?

వర్ధనమ్మ ఖండితంగా చెప్పింది, 'నేను వెళ్ళనంటే వెళ్ళను ' అని!

వెంకట్రావుకి దిగులు పట్టుకుంది ఈ అరగడ్డంతో బైటికి వెళ్ళడం ఎలాగా అని!

వెంకట్రావుని చూస్తుంటే జాలివేసిందేమో వెళుతూ వెళుతూ ఓ సలహా ఇచ్చి వెళ్ళింది వర్ధనమ్మ 'అట్లా ఆలోచిస్తూ కూర్చోకపోతే కిట్టూని వెళ్ళి తెమ్మనకూడదూ ' అని

ఎగిరి గంతేసినంత పని చేసాడు వెంకట్రావు

ఇటీవల విశాఖపట్నంలో "శ్రీ గీతా నృత్య కళాశాల" (విజయనగరం) వారు ప్రదర్శించిన "ఈర్ష్య" నృత్య నాటికలో శ్రీమతి ఉమాసంపత్ ఈ నాటిక విశాఖ మేయర్ శ్రీ ఎస్ ఎస్ ఎన్ రెడ్డి రచించారు



అంతవరకూ తనకా ఆలోచన ఎందుకు రాలేదా అని తర్కించుకున్నాడు

'కరణేషు మంత్రి' అని భార్యని పొగిడాడు కిట్టూని పిలిచి బ్లేడు తెమ్మన్నాడు

'నేను హోమ్‌వర్కు చేసుకోవాలి నాన్నా అన్న కిట్టూ చెప్పిన సాకు విని నీరుగారిపోయాడు

కిట్టూని కోప్పడిగానీ, కొడతానని బెదిరించిగానీ లాభంలేదు ఆ రెంటినీ లక్ష్యపెట్టే స్థితిని ఎప్పుడో దాటిపోయాడు కిట్టూ అదీకాక పిల్లల్ని కొట్టి, తిట్టి భయపెట్టే పద్ధతికి బద్ధ వ్యతిరేకి తను!

భర్త అవస్థ గమనించి వంటింట్లోంచి వచ్చి భర్తతో రహస్యంగా కిట్టూచేత తను సబ్బు ఎలా తెప్పించిందో చెప్పింది కిట్టూ తెలివికి మురిసిపోయాడు వెంకట్రావు

వర్ధనమ్మ ప్రయోగించిన అస్త్రాన్ని ప్రయోగించాడు కిట్టూమీద!

కిట్టూ ముఖం వెలిగిపోయింది

రెండు నిముషాల్లో కొత్తబ్లేడు వెంకట్రావు చేతిలోకి వచ్చింది కాకుంటే మరో ఇరవై పైసలు ఖర్చు అదనంగా అయింది!

కిట్టూ స్కూలుకి వెళ్ళేటప్పుడు పదిపైసలు, ఇరవై పైసలో ఇవ్వడం ఎలాగూ తప్పదు అది ఈ రూపేణా ఇచ్చాడు తను! ఎలా అయితేనేం? అనుకున్నాడు

నిన్నగాక మొన్న పుట్టిన వెధవకి అప్పుడే ఎన్ని తెలివితేటలో అనుకుని కొడుకు తెలివితేటలకి మురిసి, తెగ ముచ్చటపడిపోయా రిద్దరూ!

★ ★ ★

"కిట్టూ ఒరేయ్ కిట్టూ "

"కిట్టూ ఏవిఁటమ్మా.. నేనింకా చిన్న పిల్లాడినా కృష్ణమూర్తి అని పిలు .' అన్నాడు కృష్ణమూర్తి

కృష్ణమూర్తి ఇప్పుడు గవర్నమెంటు వుద్యోగి! నెలకి పదిహేను వందలపైనే జీతం

ఆడపిల్లల తండ్రులు వెంకట్రావు ఇంటి చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు అందర్లోకీ తాడేపల్లిగూడెం వాళ్ళ సంబంధం బాగా నచ్చింది వర్ధనమ్మకి పిల్ల లక్షణంగా సంసార పక్షంగా వుంది. అన్నీకలుపుకుని అర లక్షవరకూ ముట్టచెప్తాం అంటున్నారు అడగాలే కానీ ఇంకాస్త పెచ్చు ఇమ్మన్నా ఇస్తారు వర్ధనమ్మకి నచ్చితే వెంకట్రావుకి నచ్చడం సంప్రదాయం! వెంకట్రావుకీ నచ్చింది అయితే అమ్మాయి నచ్చవల్సింది. 'ఊఁ' అనవల్సిందా కృష్ణమూర్తి

ఆ సంగతి ముచ్చటిద్దామనే 'కిట్టూ' అని వర్ధనమ్మ ఎప్పట్లా పిలిస్తే అలా పిలవద్దని చెప్పాడు కృష్ణమూర్తి

వర్ధనమ్మ వెంకట్రావు కృష్ణమూర్తికి చెరొక పక్కనా కూర్చుని అమ్మాయి ఫొటో చూపించి, ఎంతకట్నం ఇస్తారో, ఏ ఏ లాంఛనాలు జరుపుతారో అన్నీ వివరంగా చెప్పారు

నీరసం

ప్రతి నటుడూ నవరసాలనూ
అభినయించగలడేమో కాని
మేటి నటుడు కూడ
ఒప్పించలేని రసమొకటుంది
అదే 'నీరసం'
కడుపు నిండిన వాడికి
కొరుకుడు పడదది.
దాన్ని తేలిగ్గా ఒప్పించి
ప్రేక్షకులను మెప్పించగలడు
అన్నార్తుడు.
వాడికి జీవితమంతా రిహార్సల్సే
కాని వాని కడుపుకింత గంజి లేదు
అందుకే
వాడు నీరసాన్ని
అంత బాగా
అభినయించగలడు?!

—కిరణ్

నువ్వు పెంచిన మొక్క

మీరేం ఇదవకండి....'అయ్యగోరు బెయిల్‌మీద వచ్చేత్తారు....వచ్చిందాంట్లో సగం మనది కాదనుకుంటే కేసూ, గీసూ ఏమీలేదు.... వొత్తానండీ....అయ్యగోరు వచ్చేసరికి ఆలీసెం అవుద్దేమో సెప్పిపోదామని వచ్చానండి....' అని ఏకబిగిన చెప్పేసి వెళ్లిపోయాడతను.

వెంకట్రావుకి తన చెవుల్ని తనే నమ్మ బుద్ధి కాలేదు.

అంతా విని 'మీ ఇష్టం...' అన్నాడు కృష్ణమూర్తి.

వర్ధనమ్మ అప్పటివరకూ కొడుకు ఏమంటాడోనని భయపడుతూ వుంది. 'వర కట్నాన్ని రూపుమాపాలి' అన్న యువతుల నినాదాలకు భయపడో, ఆదర్శం అవకాయ అనో కొడుకు కట్నంవద్దని ఎక్కడంటాడోనని భయపడుతున్న ఆమెకి కొడుకు మీ ఇష్టం అనడం కొండెక్కినంత సంబరాన్ని కలిగించింది.

"అయితే ఓ షరతు...." అన్నాడు కృష్ణమూర్తి.

మళ్లీ షరతంటున్నాడేవిటి? హడలిపోయింది వర్ధనమ్మ.... కొడుకు కట్నం వద్దనకుండా వుంటే కొండకి వస్తానని మనసులోనే మొక్కుకుంది.

"షరతేవిటోయ్" అన్నాడు వెంకట్రావు.

"నాకు ఉద్యోగం వచ్చాక స్కూటరు కొనిస్తానన్నారు. ఇంతవరకూ కొనలేదు. స్కూటరు కొంటేనే పెళ్లి చేసుకుంటాను...."

వర్ధనమ్మకి కృష్ణమూర్తి కిట్టులాగానే కనిపించాడు. నిండుగా నవ్వేసింది. 'ఓరి వెర్రినాగన్నా.... దానికోసమా..... ఆ వచ్చే కట్నం డబ్బంతా నీదే-కాదుట్రా....నీ ఇష్టం. ఏం కావాలంటే అది కొనుక్కో. అయినా అది ముట్టుకోవడం ఎందుకు? స్కూటరు కొనివ్వమని మీ మామగార్నే అడుగుదాం.... ఏమంటారండీ...."

నీమాటే నామాట అన్నట్టు తలూపాడు వెంకట్రావు.

'వాళ్లుకొని పెట్టేట్టయితే స్కూటరు వద్దు. మోటార్‌బైక్ కొనిపెట్టమని చెప్పు....' అన్నాడు కృష్ణమూర్తి.

'నానాయనే.... నాకా ఆలోచనే రాలేదు....నువ్విలా ఇది కావాలమ్మా అని అడుగు.... వాళ్లచేత కొనిపిస్తాను.... ఏం? పదిహేనొందలు సంపాదించుకునే అల్లుడికి ఆ మాత్రం కొనిపెట్టలేరూ..... ఎంత ఇస్తే వాళ్ల పిల్లే అంత సుఖపడుతుంది.... స్కూటర్ కొనాలి. అలా అవుతే సంబంధం ఖాయం అయినట్లే లెఖ్ఖ అని ఉత్తరం వ్రాయండి' అంది వర్ధనమ్మ.

నెలరోజులు తిరక్కుండానే కృష్ణమూర్తి పెళ్లి జరిగింది.

కట్నం డబ్బు పైసా అయినా ఖర్చు పెట్టకుండా మొత్తం భార్య పేర బాంక్‌లో వేశాడు కృష్ణమూర్తి!

★ ★ ★

కృష్ణమూర్తి కారు కొన్నాడన్న వార్త ఆకాశవాణి అమ్మలక్కల కేంద్రాలనుండి ప్రసారం అయి వీధి వీధంతా క్షణాల్లో తెల్సిపోయింది. ఏదేయినా వర్ధనమ్మ అదృష్టవంతురాలని అత్తలు వ్యాఖ్యానిస్తే, కోడలొచ్చిన వెళావిశేషం అలాంటిది అని కోడళ్లు గుసగుసలాడుకున్నారు.

వర్ధనమ్మ సంగతి సరేసరి కొడుకు ప్రయోజకత్వం గురించి దారిన పోయే వాళ్లని ఇంట్లోకి పిలిచి కాఫీ వగైరాలిచ్చి మరీ మరీ చెప్తోంది.... వాళ్లకి తన కొడుకు కొన్న టి. వి., ఫ్రిజ్, ఫర్నిచర్ అన్నీ చూపెడుతోంది! పెళ్లయిన సంవత్సరం లోపునే తన ముచ్చట్లన్నీ తీరుతున్నందుకు తనంత అదృష్టవంతురాలు మరెవరూ లేరని మురిసిపోతోంది కోడలు సరళ.

వెంకట్రావుకి కూడా సంతోషంగా వున్నప్పటికీ.... ఇలా చీటికీ, మాటకీ అవసరం వున్నదీ, లేనదీ గొప్పలకోసం ఆఫీసులో అప్పు తీసుకుని కొనడం నచ్చలేదు.... జీతమంతా ఆలోనుకనీ, ఈ లోనుకనీ కట్ అయిపోతే ఇక చేతికొచ్చేది ఏముంది? తన పెన్షన్‌తో సంసారం గడవదు. కానీ అన్నిటికీ ఆయనే వున్నాడు అని వెంకటేశ్వరస్వామికి ఓ దండం పారేసి కొడుకు తీసుకు రాబోయే కొత్త కారుకోసం భార్య, కోడలు, ఇరుగు పొరుగులతోపాటు తనూ ఎదురు చూస్తూ కూర్చున్నాడు.

కారుకోసం ఎదురు చూస్తున్నారు అందరూ.... సాయంత్రం అయిదు కొట్టినప్పటినించీ వీధిగేటు దగ్గరే నిలబడ్డారు ఆత్రంగా.

ఇక రెండు మూడు నిమిషాల్లో కారులో కృష్ణమూర్తి వస్తాడనుకుంటూండగా కృష్ణమూర్తి ఆఫీసు ప్యూను ఓ పిడుగులాంటి వార్త తెచ్చాడు.

ఆ వార్త విన్న ముగ్గురి గుండెల్లో శత ఘ్నిలు పేలాయి...

మిన్ను విరిగి మీద పడ్డట్లు, కాళ్ల క్రింద భూమి కృంగిపోయినట్లు అనిపించింది.

అందరికన్నా ముందుగా తేరుకున్న వెంకట్రావు. మా అబ్బాయిని అరెస్ట్ చేశారా?! ఎందుకు???!" హీనస్వరంతో అడిగాడు.

"అసలిది అందరూ సేసే పనేనండి. ఆడు సీమ్ మినిస్టరవనీండి, స్వీపర్ అవనీండి అందరూ సేసే పనేనండి. అయ్యగోరి అదురుట్టం బాగోక దొరికిపోయారు. నన్నడిగితే అసలు లంచం తీసుకోని వోడు ఈ భూ పపంచంలో వోలు మొత్తంలో వోడున్నాడో-చెప్పండి.... ఏంటండి బాబూ అలాగయిపోయారు.

వేలి ముద్రల గుర్తింపుకి లేసర్‌బీమ్

అనేక ప్రయోగాలలో లేసర్‌బీమ్స్‌ను ఉపయోగించి ఎలాంటి వస్తువుల మీదనైనా గల వేలి ముద్రలను గుర్తించడంలో జపాన్‌లో పోలీసు శాఖ నియమించిన పరిశోధకుల బృందం కృతకృత్యులయ్యారు.

ఇలాంటి లేసర్‌బీమ్ ప్రయోగాలు జపాన్‌లో విజయవంతం కావడం యిదే ప్రథమమని, దీనివల్ల వేలి ముద్రలను స్పష్టంగా, త్వరితగతిని కనుగొనడానికి వీలైందని, నేర పరిశోధకులకు యిది ఎంతగానో తోడ్పడుతుందని పోలీసులు చెప్పారు.

ప్రస్తుతం పోలీసు ప్రతినిధులు వేలి ముద్రలపై అల్యూమినం పొడరును వేసి, ఎమ్మట వానిని గెలాటిన్ పేపరు మీదికి 'ఎక్కిస్తారు. అయితే మరకలను తుడిచివేసి నూనె, లక్క లాంటి పదార్థాలతో కప్పి వున్న వస్తువులపై గల వేలి ముద్రలను కనుగొనడానికి ఈ సంప్రదాయ పద్ధతి పనికి రావడం లేదు. ఈ సమస్యను యిక్కడ లేసర్ కాంతి కిరణ ప్రయోగ పద్ధతి పరిష్కరించింది. కాగితం, కప్పులు, గ్లాసు ముక్కలు, లోహపు బొమ్మలు, ప్లాస్టిక్ టేపు తదితర వస్తువులను ఈ ప్రయోగాలలో ఉపయోగించి వానిపై వేలి ముద్రలను వేసి, ఈ వేలి ముద్రలను లేసర్ కాంతి కిరణాలను ప్రసారం చేయడం ద్వారా ఫొటోలు తీశారు.

వేలి ముద్రలను సేకరించడం అసాధ్యమైనప్పుడు దానిపై ఒక ప్రత్యేక రసాయనిక పదార్థాన్ని చల్లుతారు. అది మానవ స్వేదంలో అమినో యాసిడ్ కలిసినందువల్ల నీలం రంగుగా మారి, వేలి ముద్రలను సేకరించడానికి వీలు కల్పిస్తుంది. (జ.వా.)

"అలాగే – ఓకే."

"మాస్టరుగారు – నాదో చిన్న సవరణ – మీరు భోజనాలకని శృంగవరపు కోటలో ఏమి ఏర్పాటు చేయవద్దు. నేను పులుసుప్పిడి పిండి, దద్యోజనం, పూరీలు, కూరచేసి ఉంచుతాను. తీసుకుని వెళ్లండి." అని కామేశ్వరమ్మ చెప్పేసరికి పిల్లలందర్కి ఆనందమైంది.

"మరి నేను ఏర్పాటు చేస్తున్న పిక్‌నిక్ కదండి." సుబ్బారావు వాపోయేడు. అతని నిరుత్సాహాన్ని చూసి అందరు నవ్వుకున్నారు.

"దానికేంలేండి. మీ పిక్‌నిక్ గనుకే మీ జీపులో మేమంత వస్తున్నాం." అని నవ్వుతూ రామారావు చెప్పేడు.

కామేశ్వరమ్మ, జనార్ధనయ్య ఆ గదిలోంచి వెళ్లిపోయేరు. రామారావు సుబ్బారావు మేస్టర్ని కాస్త ఆడిద్దాం అన్న ఉద్దేశంతో –

"మరి మేస్టరుగారు – నా గ్రేట్ లవ్ సంగతి మీకు తెల్సిపోయింది కదా. మరి మీ లవ్ సంగతి మాకు చెప్పండి. మీ ఎస్. కోటనుండి ఏ అమ్మాయిని పిక్‌నిక్‌కి తెస్తున్నారు – చెప్పండి సిగ్గు పడకుండ?" అడిగేడు.

"చెప్పడానికేముంది – నా కుంటికాలు చూసి వివేకమున్న ఏ ఆడది నన్ను ప్రేమిస్తుంది చెప్పండి? అందుకే నేను వంటరిగానే వస్తున్నాను." అని కాస్త బాధతో నే అన్నాడు. అందరు గతుక్కుమన్నారు. అక్కడితో ఆ సంభాషణ ముగించేరు.

ఆ రాత్రి సుభద్ర ఆలోచన ధోరణి వేరేగా ఉంది. ఆ రిజర్వాయరులో మెల్లగ జారిపోతే సరి. అయిదు నిముషాలలో అంతా అయిపోతుంది. అందరు పొరపాటు జరిగిపోయిందనుకుంటారు. ఎవ్వరికి తలవంపు లుండవు పైగా సానుభూతి కూడ లభిస్తుంది. జయలక్ష్మిని అన్న హాయిగ పెండ్లాడవచ్చు ఏ ఆటంకము లేకుండ.

19

ఆదివారం చాల ఉత్సాహంగ వచ్చింది జయలక్ష్మి. ప్రొద్దున్న పాసింజరులో కంటకాపల్లి వచ్చింది. పదిగంటలకు జీపులో సుబ్బారావు మేస్టరుగారు వచ్చేరు. అతడు తెచ్చిన రెండు భోజన కారియర్లలో, రామారావింట్లో ఉన్న మరో కారియర్‌లో భోజనమంతా సర్దుకున్నారు. రామారావు, జయలక్ష్మి, సుభద్ర, కనకం, వెంకటరమణ, సుబ్బారావు జీపులో తాటిపూడి బయల్దేరేసర్కి ద్వారంవద్ద నిల్చుని కామేశ్వరమ్మ జనార్ధనయ్య వీడ్కోలు చెప్పేరు. నవ్వుతూ. అందరు చాల ఉత్సాహాన్ని ప్రదర్శిస్తున్నప్పటికి సుభద్ర ముఖంలో విచార ఛాయలున్నాయి.


వీరందరు తాటిపూడి చేరేసరికి పదకొండున్నర అయింది. త్రోవలో ఎస్ కోటలో సుబ్బారావు స్వీట్లు, పండ్లు కొన్నాడు.

తాటిపూడి శృంగవరపు కోటకు 12కిలో మీటర్ల దూరంలోను, విశాఖపట్నంకు 65కిలో మీటర్ల దూరంలోను ఉంది. 118 చదరపు కిలో మీటర్ల వైశాల్యంగలది తాటిపూడి మంచినీటి రిజర్వాయర్. మూడు వైపుల కొండలు, తూర్పున రిజర్వాయరు గట్టు, డామ్ ఉన్నాయి. వర్షాలు పడగానే చుట్టు ఉన్న పర్వత శ్రేణులనుండి నీరు జారి రిజర్వాయరులోకి పారుతుంది. ఈ రిజర్వాయరులోని మంచినీటిని, సుమారు పదిలక్షల జనాభా గల్గిన విశాఖపట్నంకు సరఫరా చేస్తారు పెద్ద, పెద్ద ఇనుప గొట్టాల ద్వారా. పైగా చుట్టు ప్రక్కల ఉన్న పొలాల సాగుకి ఈ జలాశయంకు తూర్పునున్న డామ్ తలుపులు తెరచి నీరు కాలువల్లోకి వదులుతారు. శృంగవరపు కోటతాలూకా, వియ్యంపేట తాలూకాల్లోని పొలాలన్ని సాగుకి ఈ నీటిపైన ఆధారపడి ఉన్నాయి ఈ రిజర్వాయర్‌లో 3175 మిలియన్ల ఘనపు టడుగుల నీరు నిల్వ ఉంటుంది.

తాటిపూడి జలాశయం, చుట్టు ఉన్న పర్వతాలు, చెట్లు, ఓ ప్రక్క ఎత్తైన గట్టు, డామ్ – నీటిలోనికి చొచ్చుకునున్న ఓ సన్నటి బ్రిడ్జి – ఆ దృశ్యం చాల అందంగ ఉంటుంది. విజయనగరం, విశాఖపట్నంనుంచి కూడ వాన్‌లో వచ్చి సరదాగా పిక్‌నిక్‌లు చేసుకుని సాయంత్రం దీపాలు పెట్టగానే వెళ్లిపోతారు.

సుబ్బారావు ఇంతకు ముందు ఒకసారి తోటి మాస్టర్లతో, వాళ్ల కుటుంబాలతో వెళ్లేడు. ఇప్పుడు వెంకటరమణ ద్వారా ఆ కుటుంబ సభ్యులందరితో స్నేహమైంది. వాళ్ల ఆప్యాయత అతణ్ణి ఆకట్టుకుంది. అతణ్ణి ముఖ్యంగ ఆకర్షించింది సుభద్ర. సుభద్రకు పెండ్లి కుదరక ముందుగా ఆమె చెల్లెలు పెండ్లి జరిగిందని సుబ్బారావుకి తెల్సింది. ఆమె యెందు ఎంతో జాలికల్గింది. తను ఓ విధంగ జాలి పడవల్సినవాడే. ఆమె చూపులోని నైర్మల్యం, ఆమె ప్రవర్తనలోని సభ్యత, ఆప్యాయత అతడు ఆమెకు సన్నిహితుడవడానికి దోహదం చేసేయి. కాని సుబ్బారావులో ఓ జంకు ఉండిపోయింది ఒక వేళ తన మనస్సులోని కోరికను ఆమెకు వ్యక్తపరుస్తే తన కుంటికాలును చూసి ఆమే పరిహసించి నిరాకరిస్తుందేమో. తన మనస్సులోని భావాల్ని అక్కడే దాచి ఆమెకు మరింత సన్నిహితుడవడానికి ప్రయత్నిస్తున్నాడు. ఆమె సౌమ్యత అతణ్ని బాగా ఆకర్షించింది. సుభద్ర తనకు భార్య అయితే తన జీవితం ఆనందదాయకంగ పోతుందని అతడికి ఆశగ ఉంది. కాని తన అవిటితనంవల్ల తను అర్హతను కోల్పోయేడని అనుకున్నాడు. అలాగని తన ఆశను పూర్తిగ చంపుకోలేక పోయేడు. ఆ కుటుంబం మధ్య చరించాలన్న కాంక్షతో నే ఈ తాటిపూడి పిక్‌నిక్ ఏర్పాటు చేసేడు.

రామారావు, జయలక్ష్మి చాల ఉత్సాహంగ ఉన్నారు. ఇద్దరు చెప్పుకోవల్సిన ఎన్నో కబుర్లను స్వేచ్ఛగా తాము ఒక జట్టుగా విడిపోయి



కాగితపు పడవలు

మాపంగ నడుస్తూ చెప్పుకుపోతున్నారు. ఆ కబుర్లలో ఎన్నో ఆశలు, ఎన్నో కాంక్షలు దాగివున్నాయి. ఒకరి సాన్నిత్యము మరొకరికి చాల సంతోషాన్ని కల్గిస్తూంది.

అలా అందరు కాస్సేపు తిరిగిం తరువాత ఒంటిగంట అయింది. అక్కడ ఉన్న మండపంలో భోజనం చేద్దామనుకున్నారు. వెంకటరమణ, కనకం అరటాకులు పరచి వడ్డించడానికి ఉపక్రమించేరు. కాస్త దూరంలో నించుని జయలక్ష్మి రామారావు ఏదో విషయం చెప్పుకుని నవ్వుతున్నారు.

"తమ్ముడు! ఆ కాన్ ఇలా అందియ్యి – మంచినీళ్ళు తెస్తాను," అని నీళ్లకాన్ అందుకుంది సుభద్ర.

సుభద్ర గంటయింది ఆలోచిస్తూంది ఎలా సందర్భం చేసుకుని నీళ్లలోకి జారిపడ్డామా అని – కాని వీలు చిక్కడంలేదు ఏవో కబుర్లు చెప్తూ సుబ్బారావు మేష్టరు ఆమెను విడనాడడంలేదు. ఇంకా ఆలస్యం చేస్తే పిక్నిక్ కని మధ్యాహ్నం ఇంకా ఏవైన గుంపులు రావచ్చు. అందరి ముందర చావడం సుభద్రకు సిగ్గనిపిస్తూంది. బట్టలు తడిసిపోయి ఒంటికి అంటుకుని ఉంటే తన శవాన్ని చూసి అందరు ఏవేవో విమర్శలు చేయొచ్చు. తను చచ్చిపోయిందే అన్న బాధకన్న వాళ్లందరి విమర్శలు తన కుంటుంబం వారికి మరీ దుఃఖహేతువు కావచ్చు. ఎవ్వరూ లేకుండ తనిప్పుడే చచ్చిపోతే... తన అన్నకు బాగా ఈతవచ్చు. అతడు వచ్చి తనను ఆదుకునేలోగా తను మరి కాస్త దూరంలో రెండు మునకలు తీస్తే సరిపోతుంది. అప్పుడు అన్నయ్యే తనను బయటకు తీస్తాడు. అందరు కలసి తనని ఆ జీపులోనే కంటకాపల్లి తీసుకునిపోతారు. 'పాపం – కాలుజారి పడిపోయింది' అని జాలిపడ్తారు.

సుభద్ర నిర్ణయించుకుంది అప్పుడే చనిపోదామని. ఆ నీళ్లకాన్ తీసుకుని బయలుదేరింది. గట్టు దిగుతుండగ రెండవ కాన్ తీసుకుని సుబ్బారావు మాస్టరు కాలు కుంటుకుంటూ సుభద్రను అనుసరించేడు. సుభద్ర ఆశ్చర్యపోయింది.

"మీ కెందుకండీ ఆ శ్రమ. ఆ కాన్ కూడ నాకిలా ఇవ్వండి. నేను తెస్తాను. మీరు గట్టుమీదే కూర్చోండి."

"నా కాలు చూసి భయపడుతున్నారా? ఫరవాలేదు నేను గట్టు దిగగలను – ఎక్కగలను. నా కలవాటే."

"అది కాదండి నా ఉద్దేశం. నేనెలా తెస్తున్నాను కదా – మళ్ళీ మీ కెందుకు శ్రమని."

"మిమ్మల్ని అనుసరించడంలో నాకే శ్రమా లేదండి. పైగా ఆనందం కూడ." సుభద్ర ఆగిపోయి ఆశ్చర్యంగ సుబ్బారావు మేష్టరు ముఖంలోకి చూచింది.

"ఎందుకలా వింతగ చూస్తున్నారు. నేనన్నది నిజమే. నామాటవల్ల మీకేమైనా బాధ కల్గిస్తే నన్ను క్షమించండి."

సుభద్ర తలవంచుకుని గట్టంత దిగి నీటి అంచుకు చేరింది ఏదో ఆలోచిస్తు. సుబ్బారావు మేష్టరు చేరేడు. వీరిరువురు మంటపంలో కూర్చున్న వారికి అగుపించరు. సుభద్ర అలా పరిశీలించి తన ముఖంలోకి చూస్తున్నప్పుడు సుబ్బారావుకి ఆమె చాల అందంగా తోచింది. ఇదే సమయం ఆమెకు తన మనస్సులోని మాటల్ని చెప్పేయాలి. ఆమె తనని తిరస్కరించినా, ఈసడించినా ఏదో ఒకటి ఇవాళ తేల్చుకోవాలి. ఇట్టాంటి తగిన సమయం మరి దొరకక పోవచ్చు.

"సుభద్రగారు! మిమ్మల్ని నేను ఎంతగానో ప్రేమిస్తున్నాను," ఆఖరికి తెగించి అనేసేడు.

సుభద్ర అమితమైన ఆశ్చర్యంతో ఆ కాన్‌ని అక్కడే వదిలేసి నించుని సుబ్బారావు కండ్లలోకి చూసింది.


"నిజం సుభద్రగారు నన్ను నమ్మండి. మిమ్మల్ని చూసిన మొదటి

ఇప్పుడు లభిస్తున్న

డిలక్స్

నిరోధ్

మరింత నునుపైనది



సున్నిత మనస్కులైన దంపతులకు

అయిదింటికి
రూ. 1/-

★ ఉత్తమమైన నాణ్యత గలది.
★ ఎలక్ట్రానిక్ సాధనాలతో పరీక్షింపబడినది.

అన్ని పెద్ద పట్టణాలలో
విక్రయింపబడుచున్నది

davp 84/28

పోలిక

అదిగదిగో మండుతోంది
బాబోయ్!.... అదేమిటి?
అది సూర్యగోళం!
ఇదిగిదిగో మండుతున్నాయి
బాబోయ్!.... ఇవేమిటి?
ఇవి భూలోక ధరలు!!

—బుర్రి మధుసూదనరావు

కాగితపు పడవలు

రోజు కంట మిప నా భార్య అయితే ఎంత బాగుండును అనుకున్నాను. మిమ్మల్ని చూసి మాట్లాడదామన్న కోరికతోనే తరచు మీ ఇంటికి వచ్చేవాడిని. మీకు నామీద కోపంలేదు కదా?"

సుభద్ర ఆలోచిస్తూనే తల ఆడించింది అడ్డంగ కోపంలేదని. దాంతో సుబ్బారావుకి ధైర్యం కల్గింది.

"సుభద్రగారు! మిమ్మల్ని నేనెంతగానో ప్రేమిస్తున్నాను. మీరు నాతో ఎంతో సానుభూతితో మాట్లాడేవారు. నేను ఏ అమ్మాయితో మాట్లాడినా నా కుంటికాలు చూసి మాట్లాడేదేగాని నా ముఖంలోకి చూసి మాట్లాడేది కాదు. మీకు చేరువవుదామని నేనెంతగానో తాపత్రయపడ్డాను. ఈ పిక్నిక్ కూడ మీ కోసమే యేర్పాటు చేసేను. మీరు నా కుంటికాలు చూసి నన్ను అసహ్యించుకోడం లేదు కదండి?"

లేదండి. మీరంటే నాకెంతో గౌరవం."

"చాల సంతోషం. మీరూ నన్ను అసహ్యించుకున్నారంటే నేను ఈ రిజర్వాయరులో పడి చద్దామనుకున్నాను."

సుభద్రకు హఠాత్తుగ నవ్వు వచ్చింది. సుబ్బారావు ఆశ్చర్యపోయేడు.

"నా మాటలుకి మీరు నవ్వుకుంటున్నారు కదూ – కాని నేనన్నది నిజం. మీరు నా ప్రేమను తిరస్కరిస్తే నేనెంతగ కృంగిపోతానో మీకు తెలియదు. దయచేసి నన్ను పెండ్లి చేసుకునేందుకు ఒప్పుకోగలరా?"

సుభద్ర మనస్సంతా గజిబిజిగా అయిపోయింది. కాని ఒక్కటి మాత్రం ఆమెకు కల్గింది. ఊపిరి సల్పని గదిలోంచి ఒక్కసారి వెలుగులోకి నిర్మలమైన గాలిలోకి వచ్చి గుండెలనిండా ఊపిరి పీల్చుకోగల్గింది. ఆమె మనసు చాల తేలికైంది. తను ఎంత అవివేకంగ చనిపోదల్చింది. మరో అయిదు నిముషాలు ఆలస్యమైతే హాయిగ బ్రతుకును గడపడంపోయి దుర్మరణం చెందవల్సి వచ్చునే! ఆమె ఒళ్ళు జలదరించింది.

"సుభద్రగారు! ఏ అరమరిక లేకుండ మీ మనస్సు లో మాట నాకు చెప్పాలి. ఈ సంధిగ్దావస్థ నన్ను చంపుతూంది. మీకు నేనంటే ఇష్టంలేదా?"

సుభద్ర చిరునవ్వుతో తెలికైన హృదయంతో సుబ్బారావు ముఖంలోకి చూసింది –

"మీరంటే నాకూ ఇష్టమే," అని చెప్పింది.

ఆనందోద్రేకంతో ఆమె చేతుల్ని పట్టుకున్నాడు.

"నిజంగా?"

"ఆ – మనస్పూర్తిగా చెప్తున్నాను."

"మరి నన్ను వివాహం చేసుకుందుకు మీకు అభ్యంతరము లేదు కదా?"

"అభ్యంతర మేమిటి – నాకు పూర్తిగ సమ్మతమే."

అంతలోనే సుబ్బారావుకి ఏదో జ్ఞాపకానికి వచ్చి నిరుత్సాహ పడ్డాడు.

"మరి నా సొట్టకాలు?"

"చూడండి సుబ్బారావుగారు! మాటి మాటికి 'నా కుంటికాలు, నా కుంటికాలు' అని మిమ్మల్ని మీరు కించపరుచుకోకండి. చాలమంది మనస్సులు మీకాలు కన్న చాల సంకీర్ణంగ, వంకరగా నున్నాయి. వాళ్లకు కట్నాలమీద వధువు సంపద మీదున్న దృష్టి ఆమె మంచి యందు, సంస్కారమందు లేదు. మీ మనస్సు చాల మంచిది, చాల ఆరోగ్యకరమైంది, చాల ధృఢమైంది. మీకు విశాల దృక్పథముంది. మీ సహృదయతే నన్ను మీదాన్నిగ చేసింది. మీరు ఇక ముందు మీ కాలు ప్రస్తావనతేనని నాకు ఒట్టువేసి చెప్పాలి."

"కోపగించుకోకండి. మీ మధుర మాటలు వింటుంటే నాకేమనిపిస్తుందో తెల్సునా? అమాంతంగా ఇక్కడే ము...."

"ఆగండాగండి – అదిగో మా అన్నయ్య గట్టుమీద!"

"ఆ!" చేతుల్ని వదిలేసేడు. తలెత్తి గట్టువైపు చూచేడు.

అక్కడ ఎవ్వరూ లేరు. ఈలోగా సుభద్ర తన కేన్ను నీళ్లతో నింపేసి బయలుదేరింది.

"సుభద్ర! నువ్వు చాల తుంటరివి" అని నవ్వుతో గెంతులేసే హృదయంతో తను తెచ్చిన కాన్నిండా నీళ్ళు నింపి సుభద్రతో కలసి మంటపంలో చేరేడు.

వాళ్లిరువురి మెరిసే కండ్లను, ఆనందంతో వికసించిన ముఖాల్ని చూచి రామారావు సన్నగ నవ్వుకున్నాడు.

అసలు జరిగిందేమంటే వాళ్ళు పిలచినా జవాబు రాకపోయేసరికి రామారావు మంటపం నుండి గట్టుమీదకు వచ్చి చూసేడు. ఆ సరికి సుబ్బారావు సుభద్ర చేతుల్ని పట్టుకుని ఆవేశంతో ఏదో మాట్లాడుతున్నాడు. సుభద్ర చిరునవ్వుతో జవాబు చెప్తూంది. రామారావు ఆశ్చర్యపోయేడు. వీళ్ళిద్దరు ప్రేమలో ఎప్పుడు పడ్డారు చెప్మా అని ఆలోచనలో పడ్డాడు. సుబ్బారావు మేస్టారు చాల మంచివాడని తన తమ్ముడు రమణ ద్వారా తెల్సుకున్నాడు. సుబ్బారావు మేస్టారు ఆరోగ్యంగ, అందంగానే ఉంటాడు. చిన్నప్పుడు పోలియో వచ్చి ఒక కాలు సన్నంగా ఉండిపోయింది. అందుకే చెయ్యి అనుకుని కుంటుతూ నడుస్తాడు. సరే సుభద్ర అతడ్ని ప్రేమిస్తే తనకి సమ్మతే. ఒక్క ఆ కాలు మినహా అతడు అన్ని విధాల యోగ్యుడే. వెంటనే తిరిగి మంటపం వద్దకు వచ్చి కూర్చున్నాడు.

"ఇంకా వాళ్ళు రారేమి?" అని విసుగ్గా చెల్లెలు వేసిన ప్రశ్నకు జయలక్ష్మి వైపు చూసి చిరునవ్వుతో –'వచ్చేస్తున్నారు కాస్త ఓపిక పట్టు" అని జవాబిచ్చేడు.

జయలక్ష్మి 'అదా సంగతి' అన్నట్టు కనుబొమలు ఎగర వేసింది. సుభద్ర, సుబ్బారావులు రాగానే జయలక్ష్మి వాళ్ళ ముఖాలలోకి చూచింది. ఇద్దరి ముఖాలు కాంతివంతంగా నుండడం గమనించింది. కాస్త వాళ్ళను ఏడిపించాలని బుద్ధి పుట్టింది జయలక్ష్మికి.

"వదినా! ఏమింత ఆలస్యమైంది? మేము భోజనంకు ఉపక్రమిస్తే మీరు నీళ్ళు తెచ్చేసరికి మా భోజనాలు అయిపోను. ఇంతకీ మాకు ఆకలి వేసి గిజగిజలాడి పోతుంటే మీరిద్దరు అక్కడ జల క్రీడలాడేరా లేక ఏమైనా మంతనాలు సల్పుతున్నారా?"

"అది కాదండి–మేము త్వరగానే వచ్చేం కదండి,"

"అన్నగారు! మీరు సమర్థిస్తున్నారు గాని మనలో మన మాట. మధ్యాహ్నమంత ఉంది కదండి మనస్తుతీర మాట్లాడుకుందికి. మరి మమ్మల్నిలా ఆకలితో మాడ్చి మాట్లాడుకుంటు కూచుంటే ఎలా?"

"జయలక్ష్మిగారు! మీరు మహా ఘటికుల్లండి–అందుకే మా రామారావుగారు అమాయకంగా మీ వలలో పడ్డారు."

"అన్నగారు! చూస్తాంగా మీ బుట్టలో ఎవరు పడ్తారో," సుభద్ర ముఖం సిగ్గుతో ఎర్రబడింది. అందరూ హాయిగ నవ్వుకున్నారు.

(ఇంకా ఉంది)

వారఫలం

★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★

18–1–1985 శుక్రవారం మొదలు 24–1–1985 గురువారం వరకు

★ మేషం ఉపకారం చేసినవారే అపకృతికి తిరుగుతారు దాయాది వర్గాన్నుండి యిబ్బందులు. అనుకొన్న రీతిగా ధనం రాకపోవటం గమనిస్తారు నూతన వ్యాపారం బాగా సాగిందా? గ్రహించారా? లాభమేనా? ఓర్మితో వ్యాపార వ్యవహారాలు సర్దుబాటు చేసికోండి స్త్రీలకు ధన లబ్ధి, ఉద్యోగ మార్పునకు అవకాశం గల వారం

★ వృషభం : నలుగురులో ప్రతిష్ఠ హెచ్చుతుంది. ఆదాయానికి ఆటంకంలేదు హెచ్చు ధరకు మీ సరకు అమ్ముడు పోతుంది రక రకాల వ్యవహారాలలో దృష్టి మరల్చుతారు ప్రతిభా వ్యుత్పత్తులు వికసిస్తుంది స్త్రీలకు బంధు ప్రీతి, నూతనాంశాలు గ్రహింపునకు రాగలవు

★ మిథునం ఒకరో యిద్దరో మీకు అపకారం చేయనున్నారు గ్రహించి మెలగండి సమయం మంచిది గమనించి శ్రమించండి విరోధి వర్గీయులన్నుఒక కంట కనిపెట్టండి ప్రయాణం అవశ్యం చేయవలసి ఉంటేనే సాగించండి స్త్రీలకు ఎంతో కాలంగా యత్నించిన వస్తువులు సేకరించుకోగలుగుతారు వ్యవహార రీత్యా మేలున్న సమయం రాబడికి లోటు రాదు

★ కర్కాటకం : నూతన విషయాలు గ్రహిస్తారు ఆదాయానికై ఒకటి రెండు మార్గాలలో ప్రాకులాడుతారు ఏం లాభం? శ్రమే మిగులుతుంది క్రయ విక్రయాలలో కూడ అనానుకూలతకు అవకాశం గల గ్రహస్థితి కలదు స్త్రీలకు అనుకూల వాతావరణం సంభవం కళారంగానుభవం ప్రకాశిస్తుంది ధన లబ్ధి, ఉదోగ మార్పు సంభవం

★సింహం . అప్రయత్నంగా ధన లబ్ధి, కృషి మూలకానందం, ఉత్తరాల మూలంగా పలు విషయాలు గ్రహించటం సంభవం ఎంతో కాలంగా అందని వాహనమో, విలువగల వస్తువో అందుతుంది, గ్రహించాలి స్త్రీలకు వృధా కాలక్షేపం, వృత్తి యందు లోపం, శుభ కార్యాలు వాయిదాపడటం గ్రహిస్తారు

★ కన్య . సులభంగా ఒకానొక వ్యవహారం నెరవేరుతుంది శుభ వర్తమానం అందుతుంది రాజకీయరంగాన మీకు శుభ వర్తమానం అందుతుంది వ్యవహార రీత్యా మేలైన వారం, గ్రహించేది స్త్రీలకు శుభ వర్తమానం ఉద్యోగానికి సంబంధించినది వినగలుగుతారు వ్యర్థంగా కాలక్షేపం చేయరాదుగా ప్రయాణాలు కూడ ఆపుకోవటం మేలే

★ తుల : ఎవరో ఏమో చేస్తారని, ఊరక కూర్చోకండి విధి విరామ మెరుగక శ్రమించాలి శ్రద్ధాసక్తులతో పని పాటలు చేసికోవాలి టివి, ఆకాశవాణిలాంటి సంస్థలతో చిక్కిన అవకాశాలు సద్వినియోగం చేసికోండి స్త్రీలకు పోయిన వస్తు సామాగ్రి భోగట్టా తెలిసికొంటారు. ఉద్యోగం, రాజకీయ యత్నాలు ఫలవంతం కాగలవు

★ వృశ్చికం : అనుకొనేదొకటి అయ్యేదొకటిగా ఉంటుంది ఆశించిన వర్తమానం అందటం, డబ్బు చేతికి రావటం గమనించగలరు కుడి భుజంగా ఉన్న ముఖ్యుడు దూరం కావటం గ్రహిస్తారు స్త్రీలకు - గృహ మార్పు గాని, వృత్తి మార్పు గాని సంభవం ప్రయాణాలందు కొందరకు అనుకూలమున్నది

★ ధనుస్సు గ్రహించండి ఏ వ్యవహారం క్రితం ఎదురు తిరిగినదో అది యీ వారాంతానికి అనుకూలం కాగలదు స్తోత్రప్రియులను దాపునకు రానీయకండి మీ మాటలు యిదివరకు నమ్మినవారు, క్రమంగా జారుకొంటారు రాజకీయంగా మీకు ఎలాంటి మేలు సాధ్యపడదు స్త్రీలకు సదవకాశాలు, సర్వ రంగాలలో సంభవం

★ మకరం : ప్రయాణించటం ఏమంత క్షేమకరంగాదు అత్యవసరమైతేనే తప్ప ప్రయాణించకండి ఆరోగ్యమందు కొందరకు లోపం కూడా కనిపించుతుంది ధన లబ్ధికై చేసిన యత్నం విఫలం కాగలదు స్త్రీలకు వస్తు సేకరణ, ధనలబ్ధి, యత్న కార్యసిద్ధికి అవకాశమున్నది

★ కుంభం : ప్రసిద్ధులనో, ధనాఢ్యులతో, రాజకీయ రంగానుభవం గల వారినో కలిసికోనున్నారు బంధు మిత్రులు కొందరు అనుకోకుండా యింటికి రాగలరు ఇటీవల వ్యాపార రంగాన మీరు గావించిన యత్నాలు సాగిరానున్నవి అయాచితంగా ఎవరో సహాయ పడనున్నారు స్త్రీలకు ఉద్యోగరీత్యా మేలున్నది స్వల్పాదాయం లేకపోలేదు

★ మీనం చుట్టు ప్రక్కల వారిని, ఉద్యోగ సహచరులను, బాగా పరిచయమైన వారిని గమనించి మెలగాలి లేనిపోని వ్యవహారాలలో తలదూర్చకండి వ్యర్థంగా ప్రాప్పు పుచ్చుకండి స్త్రీలకు ధర్మ కార్యాసక్తి, వ్యాపారమందో, ఉద్యోగమందో అభివృద్ధి సంభవం

—విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

వ్యక్తిగతం




వయసుకు తగినట్లు తగు పాళ్లలో పోషకాహారం స్వీకరిస్తూ ఉంటే ఎక్కువ కాలం బ్రతికే అవకాశం ఉందని అనులా బ్రానీ అభిప్రాయపడుతున్నారు బొంబాయి నివాసి అయిన ఈయనకి ప్రస్తుతం 109 సంవత్సరాలు! అయినప్పటికీ ఎంతో చలాకీగా, ఉల్లాసంగా కనిపిస్తారు దీనికంతా "బాలెన్స్‌డ్ డయిట్" ప్రధాన కారణమంటారు ఈయన

ముసలితనం వచ్చే కొద్దీ జీవ క్రియా వేగం తగ్గుతునే ఉంటుంది కంటికి శుక్లాలు రావడం, చెవులు వినిపించకపోవడం, చర్మం మీద ముడతలు పడడం, కీళ్ళు సడలి నొప్పి పెట్టడం వంటివి- వయసు మళ్ళినవారికి సహజం

వయస్సు పైబడ్డాక ఎవరైనా సరే రోజుకి 70 గ్రాముల మాంసకృత్తులని, 40 గ్రాముల పిండి పదార్థాలని, 40 గ్రాముల క్రొవ్వు పదార్థాన్ని వాడవలసి ఉంటుంది అయితే క్రొవ్వు పదార్థంలోమటుకు కొలెస్ట్రాల్ లేకుండా చూచుకోవాలి ఎందుకంటే కొలెస్ట్రాల్ ఎక్కువైతే రక్త ప్రసారంలో తీవ్రమైన లోపాలు ఏర్పడి మరణం సంభవించే అపాయముంది

పనిలో పనిగా కాల్షియమ్ ధాతువునీ, ఇనుప లవణాన్ని స్వీకరిస్తే మరీ మంచిది జీర్ణ వ్యవస్థకి సంబంధించిన కొన్ని రుగ్మతలు నయమవుతాయి కూడ! నీళ్ళు ఎంత ఎక్కువగా తాగితే అంత మంచిది మూత్ర నాళాలలో యూరియా, యూరిక్ ఆమ్లపు స్ఫటికాలు పేరుకొని మూత్రకోశానికి సంబంధించిన వ్యాధులకి కారణాలవుతాయి నీరు త్రాగడం వల్ల ఈ స్ఫటికాలు కరిగిపోయి మూత్ర విసర్జనలోని లోపాలు పరిహరించబడతాయి

తాజా ఆకు కూరలు, పళ్ళు, ఫలాలూ వృద్ధాప్యంలో యవ్వనాన్ని అందిస్తాయని బ్రానీ అంటున్నారు ☐



కాకినాడ నుండి సామర్లకోట చేరడానికి న్యాయంగా పట్టుమని పావు గంట పట్టదు. కాని రాజారావుగారూ కుటుంబమూ మంచి ముహూర్తం చూసి బయలు దేరడంవల్ల కాబోలు, అడుగడుగునా ఆటంకాలే. 'వెధవ బస్సుకి మనం ఎక్కిన రోజే అన్ని జబ్బులూ రావాలా' అని దాదాపు ప్రతి రోజూ ప్రయాణీకులందరూ విసుక్కుంటూనే ఉంటారు. ఆర్టీసీ బస్సులు ఎప్పుడూ జబ్బులతో తీసుకుంటూనే ఉంటాయన్న విషయం ఆర్టీసీ వాళ్ళకే తెలిసే రహస్యం. అయితే, రైళ్ళు కూడా రైట్ టైమ్‌కి రావు కాబట్టి బస్సు లేటయినా ఇక్కడ పెద్ద ప్రమాదం లేదు.

ఆ రోజూ అలాగే జరిగింది. కాని సరిగ్గా టైము ఎటాముటీ అయిపోయింది. వాళ్ళు స్టేషనులోకి రావడమేమిటి. మెయిలు వీడ్కోలు కూత కూసేసింది. వెంట ప్యూన్ కూడా వచ్చాడు కాబట్టి అతణ్ణి టికెట్లు తెమ్మని దౌడాయింపించి, రాజారావుగారూ భార్యా పిల్లలూ ఎదురుగా ఉన్నది టూటయర్ కంపార్ట్‌మెంట్ అయినా ఎక్కేశారు.

మరేమీ ఆలోచించకుండా – ట్రయిను కదిలిన తర్వాత పరిగెత్తుకుంటూ వచ్చి టిక్కెట్లూ చిల్లరా చేతికి అందించాడు ప్యూన్. ప్లాట్‌ఫారం వదిలి స్టేషను దాటేక ఊపిరి పీల్చుకున్నారు అంతా.

హఠాత్తుగా పడింది ఈ ప్రయాణం. లేకపోతే రిజర్వేషను లేకుండా రైలు ప్రయాణానికి ఎప్పుడూ ఒప్పుకోడు రాజారావుగారు. తప్పలేదు. అయినా బండి దగ్గరే కండక్టర్‌ని అడిగితే సర్దుబాటు చెయ్యక పోతాడా అన్న ధైర్యంతో బయలుదేరిపోయారు. కాని దేనికీ టైమేదీ?

"పోనీలెండి, ఇప్పుడొచ్చి అడిగితే చెప్పండి! కనీసం సీట్లైనా ఇమ్మందాం" అంది ఆయన భార్య.

"సీట్లేలే. టూ టయర్ కదా ఇది! అయినా చెప్పకుండా ఎక్కినందుకు ఏం అంటాడో!" సంకోచించారు రాజారావుగారు.

పావుగంట మౌనంగా గడిచింది. పిల్లలకి ఎవరో సర్దుకుని సీట్లిచ్చి కూర్చోపెట్టుకున్నారు. దంపతులిద్దరూ నిలబడే ఉన్నారు. ఇంకా అయిదారుగురు ఈ గేటు దగ్గరా మరో గేటు దగ్గరా తచ్చాడుతున్నారు. వాళ్ళూ రిజర్వేషను లేని బాపతే అయి ఉంటుంది.

అప్పుడు వచ్చాడు టి. టి. ఇ. అంతవరకు కూర్చున్న వాళ్ళకి సీట్లు ఎలాట్‌చేసి గేటు దగ్గరకి వచ్చాడు. వస్తూనే నిలబడ్డవాళ్ళని చూసి, "ఏం, రిజర్వేషను లేదా? లేకుండా ఎందుకెక్కేరు ఇందులో" అని గద్దిస్తూ అడిగాడు.

రాజారావుగారికి ఇలాంటి సంఘటనలు ఎదుర్కోవడంలో అనుభవం లేదు. ఆయనకి మాట తడబడింది.

ఈలోగా ప్రక్కనే నిలబడ్డ మరో వ్యక్తి, "తుని వరకేనండి" అన్నాడు నానుస్తూ.

"తుని వరకైతే మాత్రం?" అని వీళ్ల వైపు తిరిగాడు టి. టి. ఇ. "ఏమండీ మీ రేమిటి?" అన్నాడు దురుసుగా.

"మాకు....నాలుగు సీట్లు కావాలి సార్. పలాస దాకా వెళ్ళాలి" తడబడుతూ అడిగేడు రాజారావుగారు.

"కావాలంటే ఎక్కడినుంచి వస్తాయండీ? ఒక్కటి కూడా ఖాళీ లేదని ప్లాట్‌ఫారం మీదే చెప్పేను కదా! మళ్ళీ ఎందుకెక్కేరు?" రైలు హోరువల్ల, చికాకువల్ల గొంతు పెంచి మరీ అరుస్తున్నాడు టి. టి. ఇ.

రాజారావుగారికి ఇబ్బందిగా ఉంది. "మేం వచ్చేసరికి లేటయిందండి. ట్రయిను కదిలిపోతూంటే.... ఇందులో ఎక్కేసాం" అన్నాడు అనునయంగా.

"ఆఁ, ఆఁ! ప్రతివాడూ ఇలాగే చెప్తాడు లాస్ట్ మూమెంట్‌లో వచ్చేమని! ఏం, ఐదు నిముషాలు ముందు రాకూడదూ? వస్తారు. వచ్చి వర్దన్నా కూడా ఇందులో ఎక్కిపోతారు. టి. టి. ఇ. గాడు మన్నేం చేస్తాడ్లే అని...." వ్యంగ్యంగా, కోపంగా అన్నాడు టి. టి. ఇ.

రాజారావుగారికి ఏం చెప్పాలో తోచలేదు. పక్కనున్న వ్యక్తి ఏదో సర్ది చెప్పబోయాడు. "మరి మీరలా అంటే ఎలా సార్! ఏదో కొంత ఇచ్చుకుంటాం. దయచేసి సీట్లు ఎడ్జస్ట్ చెయ్యండి సార్!" అన్నాడు.

టి. టి. ఇ. వెంటనే కోపాన్ని అభినయించాడు. "ఏంటయ్యా - ఇచ్చేది? తప్పుడు పనులు చెయ్యడమూ, రూపాయో అర్ధో చేతిలో పెట్టడమూనా? మిమ్మల్ని దింపెయ్యకుండా ఇక్కడ ఉండనిస్తే పెట్టెలో మిగతా వాళ్ళు ఊరుకుంటారా, నా –" అని ఓ బూతుమాట వాడేడు.

రాజారావుగారికి ముళ్ళమీద ఉన్నట్లు ఉంది. అతను అలాంటి పదజాలం అనడానికీ వినడానికీ కూడా అలవాటు పడ్డవాడు కాదు. తలయెత్తి భార్య ముఖంలోకి చూడలేక పోయాడు.

టి. టి. ఇ. ఇంకేదో అంటున్నాడు. తృణమో పణమో రాలుతుందని కనిపెట్టేక మెత్తబడి తన వృత్తిలో ఇబ్బందులన్నీ ఏకరువు పెట్టడం మొదలెట్టేడు.(పాపం అందరికీ సాయం చెయ్యాలనే ఉంటుందట. కాని రూల్సు ఒప్పుకోవు. రిజర్వేషను ఉన్న పాసెంజర్లు ఒప్పుకోరట!) మధ్య మధ్య బూతుపద ప్రయోగం స్వేచ్ఛగా చేస్తున్నాడు.

రాజారావుగారు ఏమీ ఇస్తానని హింట్ చెయ్యకపోవడం చూసి. "ఏమండీ మాటాడరు?" అని గద్దించి అడిగాడు.

"ఎలాగోలా నాలుగుసీట్లు నెక్ట్స స్టేషన్‌లో అయినా ఎడ్జస్ట్ చెయ్యండి సార్" అన్నాడు రాజారావుగారు.

"ఎలాగండీ? చూస్తున్నారు కదా! ఒక్కటి కూడా లేదు" అని చార్టు చూపించాడు. అందులో కలగా పులగంగా ఉన్న అంకెలూ అక్షరాలూ వాటి అర్థాలూ రైల్వే వాళ్ళకి తప్ప ఇంకెవ్వరికీ బోధపడవు. అందుచేత అందులో ఖాళీలు ఉన్నా లేవనే నమ్మాలి. టి. టి. ఇ. అలా అంటున్నాడు కాబట్టి.

పక్కనున్న మనిషి మెల్లగా రాజారావుగారితో అన్నాడు. "సీటుకి టూ రుపీస్ ఇచ్చెయ్యండి సార్. సరిపోతుంది" అని.

రాజారావుగారికి అసహ్యం వేసింది. ఈ పెద్ద మనిషి ఇంత నిస్సిగ్గుగా ఎలా లంచం పుచ్చుకుంటున్నాడా అని. పోనీ కక్కుర్తి పడ్డా వందలూ వేలూ కాదు. రూపాయి. రెండు రూపాయలకోసం ప్రతి ప్రయాణికుడి ముందు చెయ్యి చాపడమా? డబ్బుకోసం గడ్డి తినడం అంటే ఇదే కాబోలు! ఇతను గడ్డే కాదు. ఇంకేమైనా తినే సమర్ధుడిలా ఉన్నాడు.

"సీటు పావలాయే కదా" అన్నాడు రాజారావుగారు, ధైర్యంగా, గట్టిగా.

టి. టి. ఇ. కి కోపం వచ్చింది. "అసలెక్కడున్నాయయ్యా సీట్లు? పావలా ఇస్తాట్ట పావలా...." అన్నాడు ఈసడిస్తూ.

రాజారావుగారికి కోపం వచ్చింది. "చూడండి, సీట్లు లేకపోతే తర్వాతి స్టేషన్‌లో దిగిపోతాం. కాని మీరు అమర్యాదగా మాట్లాడడం బాగులేదు. డోంట్

పూల బజారు

ఎన్నిపూవులో ఈ తోటలో
అన్ని పూవులూ తెలవారుతుండగా
విచ్చుకుంటే
ఈ పూవులు చీకటి పడుతుండగా
గుచ్చుకుంటాయి.
పెదవి రేకలమీది
చిరుగులు పడ్డ చిరు నవ్వుల్ని
మునిపంటి సూదితో
మునిమాపు దారంతో కుడుతూ
ఎన్ని పూవులో ఈ తోటలో....
తుప్పుపట్టిన కత్తిలాంటి
నిన్నటి పాత బడ్డ సోయగాల్ని
అద్దం ఆకు రాయి మీద నూరుతూ
గడప గడపకో పువ్వు!
నొసట వేదిక మీద నృత్యంచేసి చేసి
అలసట చెందిన రక్తం సూర్యుళ్లను సేద
దీర్చి
తళుకు వస్త్రాలలోపల
కొలలేని వేదనల్ని
వెలలేని అభిమానాల్ని దాచుకొని
ఆ కొమ్మకో తల్లిపూవు
ఈరెమ్మకో చెల్లిపూవు
రంగుల్నీ – పరిమళాల్నీ
నవ్వుల్నీ – సహనాల్నీ
అరువు తెచ్చుకున్న పువ్వులు
తొడి మల్లోని – కాడల్లోని పువ్వులు
ఆస్వాదనకు తప్ప – ఆరాధనకు
నోచుకోని పువ్వులు
విచ్చుకున్న నల్ల కలువ కాటుక కనులలోని
చీకటి గాథలు విన్నదెవరు?
విరిసిన మందారపు గుండెల్లో
రగులుతున్న జ్వాలను కనుగొన్నదెవరు
వికసించిన మల్లెల్లోని విరిగిన హృదయాన్ని
కుశల మడిగిన దెవరు?
మొగ్గ పువ్వుగా విచ్చుకుంటున్న శబ్దం
విన్న దెవరు?
దూరంగా మైకులో భాగవతారిణి గొంతు
యత్రనార్యస్తు పూజ్యంతే......

–శిఖామణి

యూజ్ సింగ్యులర్ విత్‌ౌట్ నోయింగ్ వాట్ అయామ్"
అన్నాడు తీవ్రంగా.

"నువ్వెవడివైతే నాకేంటయ్యా? ప్రోపర్ టికెట్ లేకుండా రైలెక్కి తిరిగి నన్ను డబాయిస్తున్నావా? నీలాంటి వాళ్ళందర్నీ అయ్యా బాబూ అని మర్యాద ఇవ్వాలా? మెడపట్టుకు కిందకి గెంటేసే వాడు లేకపోతే సరి...." అన్నాడు టి. టి. ఇ. పరుషంగా.

రాజారావుగారి హృదయం అవమానంతో దహించుకు పోయింది. ఆయన ఎవరిచేతా ఎప్పుడూ ఇంతమాట పడి ఎరగడు. అయినా....వివేకమూ విచక్షణా కలవాడు కాబట్టి తొందరపడలేదు. 'అనువుగానిచోట అధికులమనరాదు' అని తనని తాను నిభాయించుకున్నాడు. టి. టి. ఇ. అలా మాట్లాడ గులుగుతున్నాడంటే స్థాన బలిమి మరి! రైలు దిగిపోయాక వాడి మొహం ఎవడూ చూడడు కద! అందుచేత ఉన్న కొద్దిపాటి అధికారాన్నీ ఇక్కడే ప్రదర్శిస్తున్నాడు.

నిలబడ్డ వాళ్ళందరూ రెండేసి రూపాయలు తీసి సమర్పించుకున్నారు. రాజారావుగారు అదేం గమనించనట్టూ తనకేం పట్టనట్టూ బయటికి చూస్తూ ఉండిపోయాడు. టి. టి. ఇ. అతనికేసి కొరకొర చూస్తూ ఏదో వల్లిస్తున్నాడు

"చదువురాని వాళ్ళయితే తెలియక ఈ పెట్టి ఎక్కిపోతారనుకోవచ్చు. చదువుకున్న వాళ్ళకి ఆమాత్రం బయట రాసి ఉన్నది కనిపించదా? నీటుగా తయారైపోయి ఇంగ్లీషులో మాట్లాడేస్తే ప్రతివాడూ సలాం చేస్తాడనుకుంటారు కాబోలు! ఏదో మోటు సామెత చెప్పినట్టు...." అంటున్నాడు.

రాజారావుగారు వినిపించుకోలేదు.

టి. టి. ఇ. ఉక్రోషం పట్టలేకపోయాడు. "మీ టిక్కెట్లేవీ" అన్నాడు తెమ్మని సౌంజ్ఞ చేస్తూ.

రాజారావుగారు తీసి ఇచ్చాడు. టి. టి. ఇ. వాటి వెనక ఏదో గిలికి, "ఊం, పోనీ నాలుగు రూపా-

స్థానబలిమి

లివ్వండి" అన్నాడు.

"ఒక్క రూపాయికంటె ఎక్కువివ్వను. అదీ నిలబడడానికి కాదు. సీట్లు ఇస్తేనే" అన్నాడు రాజారావుగారు.

టిక్కెట్లు అతని చేతిలో విసరికొట్టి, "ఉంచుకోవయ్యా! నీలాంటోణ్ణి...." అంటూ వాక్యం పూర్తి చెయ్యకుండా అక్కడినుంచి వెళ్ళిపోయాడు. కొంచెం దూరం వెళ్ళి ఏవో బూతుమాటలనడం రాజారావుగారికి వినిపించకపోలేదు.

తునిలో రాజారావుగారూ, కుటుంబమూ దిగి జనరల్ కంపార్ట్‌మెంటులోకి మారిపోయారు. దిగేముందు టి. టి. ఇ. కోటుమీద నేమ్‌ప్లేట్ పరీక్షగా చూశాడు రాజారావుగారు. టి. టి. ఇ. పేరు ఎ. జె. రావు.

* * *

ఇంటికి తిరిగి వెళ్ళాక రైల్వే డివిజనల్ మేనేజరుకీ, రైల్వే మంత్రికీ కంప్లెయింటు రాసేడు. అని మామూలుగానే బుట్టదాఖలు చెయ్యబడ్డాయి.

* * *

జగన్నాధరావు చెట్టుక్రింద నిలబడ్డాడు. ప్రక్కనే అతని కొడుకున్నాడు. పదకొండు దాటింది. బి. ఎస్. సి. అడ్మిషన్లు ప్రాభించడానికి ఇంకా ఎంత టైం పడుతుందో తెలియదు. ఇంకే క్లాసువో అడ్మిషన్లు చూస్తున్నారట ప్రిన్సిపాల్‌గారు.

కాలేజి ఆవరణ అంతా కోలాహలంగా ఉంది. సీట్లొచ్చిన విద్యార్థులు ఆఫీసు రూమ్‌లో తమ సర్టిఫికెట్లు వెరిఫై చేయించుకుని ప్రిన్సిపాల్‌గారి రూములోకి వెళ్ళాలి. అక్కడ ఆయన ఒకసారి విద్యార్థినీ, అతడి కాగితాల్నీ తణిఖీచేసి, ఫీజు కట్టమని అనుమతి ఇస్తారు. శ్రద్ధగా, బుద్ధిగా చదువుకోవాలనీ, కాలేజికి చెడుపేరు తేకూడదనీ సలహాలాంటి హెచ్చరిక చేస్తారు. ఫీజు కట్టి అటెండెన్సు రిజిష్టర్లో పేరు వేయించుకుంటే విద్యార్థి జాయిన్ అయినట్టే.

జగన్నాధరావు కొడుకు ఇంటర్ పాసయ్యాడు. మంచి మార్కులే వచ్చాయి. బి. ఎస్. సి. లో చేరాలి. సీటు వచ్చింది. కాని ఇంటర్ ప్రొవిజనల్ సర్టిఫికెట్ ఇంకా రాలేదు. అది లేకుండా జాయిన్ చేసుకుంటారా? ప్రిన్సిపాల్‌గారిని కొన్ని రోజులు గడువివ్వమని అడగడానికే కొడుకుతో బాటు వచ్చాడు జగన్నాధరావు.

చాలాసేపు నిరీక్షణ అయ్యాక బి. ఎస్.సి. అడ్మిషన్లు మొదలు పెట్టేరు. జగన్నాధరావు కొడుకు ఓ. సీ. లో అయిదో వాడు. పేరు పిల్చినప్పుడు కొడుకుతో బాటు ఆఫీసులో కెళ్ళాడు. ఒక లెక్చరరూ, ఇద్దరూ క్లర్కులూ చూస్తున్నారు అప్లికేషన్ల వెరిఫికేషను. ప్రొవిజినల్ సర్టిఫికెట్ లేదనేసరికి పెదవి విరిచేడు ఆ లెక్చరరు. "రిక్వైర్‌మెంట్స్‌లో ఏ లోపం ఉన్నా అడ్మిట్ చేసుకోవడం కష్టమండీ. మెమోలో ఉంది కదా, ఏవి తక్కువైనా సీటు వదులుకోవాలనీ...." అన్నాడు.


చాలా అనునయంగా, వినయంగా విషయమంతా వివరించాడు జగన్నాధరావు. అతని కొడుకు చదివిన వి. ఎస్. కృష్ణా కాలేజీలో ఇలాగే కొంతమందికి పొవిజనల్ సర్టిఫికెట్లు రాలేదు. హైదరాబాదు రాసేరు కాలేజివాళ్ళు. ఇంకా ఏమీ జవాబు రాకపోయేసరికి మనిషిని పంపించేరు. ఇంటర్‌మీడియేట్ బోర్డుకి. ఇంకో మూడు నాలుగు రోజుల్లో రావచ్చు. అంతవరకు సీటు ఆపమని అభ్యర్థించేడు జగన్నాధరావు.

"అయితే మీరు వెళ్ళి ప్రిన్సిపాల్ గారిని కలవండి. ఆయన ఒప్పుకుంటే పర్వాలేదు. కాని అప్లికేషన్‌లో ఏ లోపం ఉన్నా కన్సిడర్ చెయ్యొద్దని చెప్పేరు మాకు. ఎందుకంటే సీట్లకి చాలా ఒత్తిడిగా ఉంది. సమయానికి మీరు అన్ని కాగితాలతో సిద్ధంగా ఉండకపోతే వెంటనే ఆ సీటు ఎగరేసుకు పోవడానికి వెనక బోలెడు మంది ఉన్నారు వెయిటింగు లిస్టులో.... సరే, వెళ్ళి ప్రిన్సిపాల్‌గారితో చెప్పి చూడండి...." అని లిస్టులో తరవాతి కేండిడేటుని పిలవమన్నాడు ఆ లెక్చరరు.

కొడుకుని కూడా తీసుకుని ప్రిన్సిపాల్ గదిలో కెళ్ళాడు జగన్నాధరావు. ప్రిన్సిపాల్‌గారిని ఎక్కడో చూసినట్టుంది. "నమస్తే సార్" అన్న మరుక్షణమే గుర్తొచ్చింది జగన్నాధరావుకి. ఆరోజు రైల్లో డబ్బులివ్వడానికి నిరాకరించిన వ్యక్తి ఈయనే! గుర్తు రాగానే ఖంగు తిన్నాడు.

'ర'మ్మన్నట్టు తల ఊపి, కూర్చోమని సౌంజ్ఞ చేశాడు ప్రిన్సిపాల్‌గారు. చేతిలో పెన్ పక్కన పెట్టి, "చెప్పండి" అన్నాడు.

సంకోచిస్తూనే విషయం అంతా చెప్పేడు



జగన్నాధరావు. కొద్ది రోజులు గడువివ్వమని ప్రాధేయపడుతూ అడిగినప్పుడు మాత్రం అతనికి చాలా సిగ్గు, అవమానం, దిగులూ కూడా వేసేయి. 'ఈయన గుర్తు పట్టినట్టు లేదు' అనుకున్నాడు మనసులోనే.

జగన్నాధరావు చెపిమనదంతా విని, ప్రిన్సిపాల్‌గారన్నారు. "కావలసిన కాగితాలన్నీ సిద్ధం చేసుకోవడానికి చాలా టైమే ఇచ్చాం కదండీ! మేం మీకు మెమో పంపి పన్నెండు రోజు లైంది. ఇంకా మీరు చాలదంటే ఎలా?"

జగన్నాధరావు బతిమాలుతున్న ధోరణిలో, "నిజమే సార్, ఏ రోజు కా రోజు పి. సి. వస్తుందనే చూస్తున్నామండి. మొన్న సాయంకాలం గోదావరికి హైదరాబాదు మనిషిని కూడా పంపించేమండి. రేపో ఎల్లుండో రావచ్చు. వెంటనే తెచ్చి సబ్మిట్ చేస్తాను. ఈలోగా సీటు ఇంకెవరికీ ఇవ్వకుండా ఆపండి సార్" అన్నాడు.

"సారీ! ఇలా అవకాశం ఇస్తే ప్రతి వాళ్ళూ ఏదో ఒక దానికోసం గడువు అడుగుతూనే ఉంటారండీ! అడ్మిషన్లన్నీ ఇలా వెనక్కి పెట్టుకుంటే వెయిటింగ్ లిస్టుల వాళ్ళకి ఏం సమాధానం చెప్తాం? వాళ్ళని ఎన్నాళ్ళు ఆపగలం, ఆశ పెట్టుకోవాలో నిరాశ చేసుకోవాలో చెప్పకుండా? ఇవాళ ఎందరు చేరలేదో అన్ని సీట్లు రేపు వాళ్ళకి ఇవ్వాలి కదా!" అన్నాడు ప్రిన్సిపాల్‌గారు.

జగన్నాధరావు మరికొంత ప్రాధేయ పడ్డాడు.

"నన్నెక్కడైనా చూసిన గుర్తుందా మీకు?" హఠాత్తుగా అడిగాడు ప్రిన్సిపాల్‌గారు, సూటిగా చూస్తూ.

జగన్నాధరావు ముఖంలో రంగులు మారేయి. తలవంచుకున్నాడు, అనాలోచితంగా. అతడికి ముళ్ళమీద కూర్చున్నట్టు ఉంది. మనసులో గిల్టీగా ఉంది.

"ఆరోజు మీరు పని చేసే చోట మీరు అధికారం చలాయించారు. నేను పని చేసే చోట నేనూ అలాగే చెయ్యగలను ఇవాళ. మీ అబ్బాయికి సీటు ఇవ్వడం కుదరదనగలను" అన్నాడు ప్రిన్సిపాల్‌గారు విలాసంగా.

జగన్నాధరావు ముఖం తెల్లగా పాలిపోయింది. మనసులో పొంగిన కోపాన్ని కష్టపడి అణచుకున్నాడు. కాని ఏమీ మాట్లాడలేక పోయాడు.

ప్రిన్సిపాల్‌గారే మళ్ళీ అన్నాడు, "కాని నేనలా అనను. మీరు నన్నవమానిస్తే పాపం ఆ అబ్బాయిని శిక్షించడం ఎందుకూ? వచ్చే సోమవారంలోగా ప్రొవిజనల్ సర్టిఫికేట్ ఆఫీసులో ఇచ్చి రిజిస్టర్‌లో పేరు రాయించండి. ఈవేళే ఫీజు కట్టెయ్యండి."


జగన్నాధరావు మనసు తేలిక పడింది.

"కాని, చూడండి రావుగారూ, నేను పనుండి మీ దగ్గరకొస్తే మీరు పోజు కొట్టడం, మీకు పనుండి నా దగ్గరకొస్తే నేను పోజు కొట్టడం— ఇదంతా అసహ్యంగా, నీచంగా లేదూ? మనం చదువుకున్న వాళ్ళం. బాధ్యతగల ఉద్యోగులం. మనలాంటి వాళ్ళమే స్వార్థంతోనూ, అహంతోనూ, అహంకారంతోనూ ప్రవర్తిస్తే మొత్తం వ్యవస్థ ఏమవుతుందో ఆలోచించండి. మీరూ, నేనూ మనలాంటి వాళ్ళందరే ప్రజలు. మీరూ, నేనూ మనలాంటి వాళ్ళే ప్రభుత్వం కూడా. మనందరికీ ఒకరితో ఒకరికి అవసరాలు ఉంటాయి. అందరం కలిసి ఒక సమాజంలో సభ్యులం. ఎవరి సర్కిల్‌లో వాళ్ళు నిరంకుశంగానూ, సర్వ స్వతంత్రంగానూ ప్రవర్తిస్తే సమాజం ఏమవుతుంది?

ఒక్కసారి ఆనాటి మీ ప్రవర్తన గుర్తు తెచ్చుకోండి. బాధ్యత గల ప్రభుత్వోద్యోగి ప్రవర్తించవలసిన తీరు అదేనా? ఆగేడు ప్రిన్సిపాల్‌గారు.

జగన్నాధరావు వంచిన తల ఎత్తలేదు. అతని-

'లంకా టైగర్' లక్ష్మీనారాయణ




శ్రీ లంకా లక్ష్మీనారాయణ ఆంధ్ర క్రీడారంగంలో పట్టుదల, కార్యదీక్ష, అకుంఠిత ధైర్య సాహసములు ప్రదర్శించి, ఆంధ్రా క్రీడా గ్రేసరునిగా ప్రఖ్యాతి పొందిన ఆదర్శప్రాయులు. ముఖ్యంగా కాలి బంతి ఆట, బాడ్మింటన్ ఆటల్లో 1930 నుండి 3 దశాబ్దములు ఆంధ్ర ప్రతిష్ఠను నిలబెట్టిన వీరుడు 1931 లో ఏలూరు సమ్మర్ రిక్రియేషన్ ఆఫ్ ఇండియా పోటీలలో ఆఖరి ఆటలో గేమ్ బాల్‌లో 5 పాయింట్లు కొట్టి విజయం సాధించారు. గేమ్ బాల్‌లో ఒక్కరే 5 పాయింట్లు సాధించడం ఈ ఆట చరిత్రలోనే లేదని చెప్పవచ్చు ప్రఖ్యాత క్రీడాగ్రేసరుడు బందరు పెద్దన్న తన జట్టులో రైట్‌బాక్‌గా వీరిని ఆడించి, వై. ఎమ్. జి. జట్టును, 5 సార్లు నూజివీడు అఖిలభారత పోటీలలో వరుసగా గెలిచారు. ఆంధ్రలో, దక్షిణాదిన అనేక పోటీలలో వీరు గెలిచారు. సింగిల్స్‌లో 15 సంవత్సరములు ఆంధ్రలో ప్రథమ శ్రేణిలో నిలబడి 'లంకాటైగర్' బిరుదును నిలబెట్టుకున్నారు. అట్లే విద్యారంగంలో 1950 లో బి. ఏ. కాకినాడలో పూర్తి చేసి.సి. టి [illegible], బి.ఇ.డి., రాజమండ్రిలో చదివి ఉత్తీర్ణులై, ఉపాధ్యాయునిగా గుడివాడ ఉన్నత పాఠశాలలో పని చేశారు.

1939 లో రేపల్లెలో జరిగిన అఖిలభారత పోటీలలో డబుల్స్, సింగిల్స్, ఫుట్‌బాల్‌లో గెలిచి ఎవరు సాధించలేని అఖండ విజయాన్ని సాధించారు. శ్రీ ఎమ్. రామారావు, శ్రీ ఎమ్. అప్పారావుగార్లు వీరి క్రీడలను ప్రోత్సహించారు. వీరిని మైసూర్ జాతీయ పోటీలలో బి. బి. ఎస్ ఇ. వారు, గుడివాడలో ఆంధ్ర క్రీడారంగంవారు ఘనంగా సన్మానించారు. వీరితో కూడి ఆడిన గొప్ప క్రీడాకారులు, శ్రీ పోలా ప్రగడ రామారావు, ఏలూరు – నరసాపురంలో హెమా హెమీలను పెద్దన్న – పిచ్చయ్య జట్లులను ఓడించుటకు కారణ భూతులు. గుడివాడకు చెందిన శ్రీ పామర్తి, శ్రీ ఆంజనేయశాస్త్రి, శ్రీకాపూరి, శ్రీమతి రాజంగార్లతో ఆడి అనేక పోటీలు వీరు గెలిచారు. ఉపాధ్యాయులకు, యువ క్రీడాకారులకు వీరు ఆదర్శప్రాయులు. విద్యాసంస్థలు వీరిని ఆహ్వానించి పిల్లలకు సందేశం ఇప్పించదగిన వ్యక్తి ఈయన. సాహసంతో, నిష్కామ కర్మతో పనిచేస్తే, విజయం తథ్యం, పరాజయాలు విజయానికి సోపానాలు, ఉత్తమ పౌరులుగా ఉత్తమ శీల లక్షణములు అలవర్చుకొని దేశాభ్యుదయానికి పాటుపడాలని వీరు క్రీడాకారులకు, విద్యార్థులకు సందేశం ఇచ్చారు.

—ఆంజనేయ శాస్త్రి

ధర్మపథం

-బులుసు వేంకటరమణయ్య



మాతృసేవ

జన్మకు కారణమైన తలిదండ్రులలో తల్లికి గల ప్రాధాన్యం తండ్రికి లేదు. ఇది అనాదినుంచీ వస్తున్న సంప్రదాయం. ఆగమాల్లో 'మాతృ దేవో భవ, పితృ దేవో భవ' అని జనకునికంటె జననికే ప్రథమ స్థానం యివ్వబడింది. "నామాతుః పరదైవతం" అని తల్లికంటె వేరుదైవంలేదని పెద్దలు ఎప్పటినుంచో చెప్తూనే ఉన్నారు. నవమాసాలూ మోసి బిడ్డను కన్న తర్వాత ఆ బిడ్డను పెంచి, పెద్దచేసి, కష్టసుఖాలు గమనించే బాధ్యతను తల్లి స్వీకరిస్తుంది. తప్పుచేస్తే తండ్రి శిక్షిస్తాడు. తల్లి మంచి మార్గాన నడవడానికి శిక్షణను ఇస్తుంది. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేక తండ్రి ఉన్నత విద్యను చదివించలేకపోతే తల్లి తన నగలనూ, చివరకు మంగళ సూత్రాన్నయినా అమ్మి పెద్ద చదువులు చెప్పించి పురోభివృద్ధికి కారణమవుతుంది.

కుమారుడు చెడు సహవాసంవల్ల దుర్వ్యసనాలకు లొంగిపోయి సొమ్ము యిచ్చవచ్చినట్లు ఖర్చుచేస్తూ, తండ్రిని అడగడానికి భయపడి, తల్లినే డబ్బును అడుగుతాడు. పుత్రవాత్సల్యం కొద్దీ ఆమె, తన భర్తకు తెలియకుండా కొడుక్కి డబ్బు యిస్తూ ఉండడం చాలా మందికి తెలుసును.

తన సంతానానికి జబ్బుచేస్తే తల్లికి కలిగే తల్లడపాటు వర్ణనాతీతం. చికిత్సలతో పాటు రోగ నివారణకోసం వెయ్యి దేవుళ్లకు మొక్కుకుంటుంది. తన ప్రాణం తీసుకునయినా పుత్రుని ప్రాణం నిలపవలెనని భగవంతుణ్ణి ప్రార్థిస్తుంది. అట్టి తల్లి ఋణం తీర్చుకోవడం సాధ్యం కాదు.

ఇట్టి మాతృదేవతను ఎంతో గౌరవంతో చూచి, ఆమె చెప్పిన విధంగా నడుచుకొనేవారికంటె ఆమె యెడల నిర్లక్ష్య భావం చూపేవారు ఇప్పుడు అధిక సంఖ్యలో కానవస్తారు. వివాహం చేసుకొన్న తర్వాత తల్లియందుండే గౌరవం క్షీణించి, క్రమంగా అది నశించి, ఎదురు తిరిగే సంఘటనలు కూడా చాలా ఉన్నవి. కుమారుడు, స్వాభావికంగాగాని, పరిసర పరిస్థితులవల్లగాని చెడ్డవాడుగా మారినా, తల్లికి మాత్రం – తన్ను హీనంగా చూచినా కుమారుని పయి వాత్సల్యం పోదు. ఎప్పటికీ ఉంటుంది. ఈ విషయమే "కుపుత్రో జాయేత, క్వచిదపి కుమాతా న భవతి" (కుమారుడు చెడ్డవాడై ' ఉంటే ఉండవచ్చును. కాని, తల్లి మాత్రం ఆ కుమారుని పట్ల ఎప్పుడూ చెడ్డగా ప్రవర్తించదు) అని ఎన్నడో చెప్పబడి ఉన్నది.

బాల్యంలో ఎంతో సేవచేసి, పెంచి పెద్దచేసి, విద్యాబుద్ధులకు దోహదం చేసిన మాతృదేవిని, ఆ తర్వాత సేవించి, తగిన సౌకర్యాలు కలిగించడం, గౌరవించడం కుమారుని కనీస ధర్మం. మాతృసేవ చేస్తే అన్ని ధర్మాలూ ఆచరించినట్లే అని గ్రహించాలి. □

కోపం, చికాకు పాల పొంగులా చల్లారి పోయాయి. తనకి తెలియకుండానే హఠాత్తుగా తలెత్తి "సారీ" అన్నాడు. అతడికి కోవెలలో దేవుడి ముందు నిలబడినట్లు ఉంది.

ప్రిన్సిపాల్‌గారు సానుభూతిగా చూశాడు. అనునయంగా అన్నాడు. "అయామ్ ఆల్సో సారీ! మిమ్మల్ని అఫెండ్ చెయ్యడం నా ఉద్దేశ్యం కాదు. మిమ్మల్ని కూర్చోబెట్టి మీ ప్రవర్తన గురించి, కర్తవ్యం గురించీ నీతులు బోధించే అధికారం నాకు లేదు. కాని" చిన్నగా నవ్వుతూ అన్నాడు, "ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నాం కదా! వృత్తి దోషం."

జగన్నాథరావు కూడా చిరునవ్వు నవ్వేడు.

ప్రిన్సిపాల్‌గారు కొనసాగించాడు. "సమాజం, పౌరుల బాధ్యతలూ లాంటి పెద్ద మాటలు మాట్లాడుతున్నాననుకోకండి. మనమే సమాజం. మనం చిన్న

స్థానబలిమి

చిన్న విషయాల్లో జాగ్రత్తగా, నిజాయితీగా ఉండడమే మన బాధ్యత. చిన్న చిన్న విషయాలే వ్యక్తిత్వాన్ని దేశ భవిష్యత్తునీ తీర్చి దిద్దేవి. అంతేకాదు. మనని చూసే మన పిల్లలు నేర్చుకుంటారు. మంచైనా చెడైనా.... అఫ్‌కోర్స్, ఇవన్నీ మీకు తెలియవని కాదు...." అన్నాడు.

జగన్నాథరావు తలవంచుకునే అన్నాడు. "మీరు చెప్పింది నిజమే. ఇకముందు జాగ్రత్తగా ఉంటాను."

ప్రిన్సిపాల్‌గారి కళ్లలో ఆనందం తొంగి చూసింది. "నాకు చాలా సంతోషంగా ఉంది. మీ అబ్బాయి కేం పర్వాలేదు లెండి. మేం చూసుకుంటాం." అన్నాడు, కరచాలనం కోసం చెయ్యి చాపుతూ.

జగన్నాథరావు ఆ చేతిని కృతజ్ఞతతో అందుకుని వదిలాడు. "థ్యాంకూ. వస్తాను. నాకు శలవిప్పించండి" అని లేచాడు.

గది బయట కొచ్చాక గుండె నిండా ఊపిరి పీల్చుకున్నాడు. అతనికి గుళ్లో కెళ్లి దేవుడి ముందు తప్పు ఒప్పుకుని చెంపలేసుకొని బయటికి వచ్చినట్లనిపించింది. స్నానం చేసి కాలుష్యాన్నలతా కడిగేసుకున్నట్లనిపించింది. అతను ఆ సమయంలో చాలా పరిశుభ్రుడూ. వినమ్రుడూ అయ్యాడు.

ప్రిన్సిపాల్‌గారి గది ముందు బోర్డు ఉంది. డా. వై. రాజారావు, ఎం. ఎ., పి.హెచ్. డి., ప్రిన్సిపాల్. ఆ బోర్డు వంక తదేకంగా చూసి కొడుకు తలమీద చెయ్యి వేసి ఆప్యాయంగా నిమిరేడు జగన్నాథరావు. □

ఫాల్గుణి డైరీ

శ్రీమతి గాంధీపై అభిమానం !

తమిళనాడు ధర్మపురి జిల్లాకు చెందిన ఎచ్చన అళ్ళి అనే గ్రామంలో మొత్తం 90 ఇళ్ళున్నాయట. ఇందిరాగాంధీ చనిపోయిననాడు వీరు ఇందిరాగాంధీ పటాన్ని ఒక చెట్టు క్రింద పెట్టి వూరు వూరందరూ అక్కడకి చేరి, ఏడ్చి ఆనక ఆ పటానికి పాడె గట్టి సశాస్త్రీయంగా దహనం చేసి మిగతా కాండలు పూర్తి చేసి మైల పట్టారట. ఇందిరాగాంధీ తమ గ్రామ ప్రముఖగా వారు యీ కార్యమంతా జరిపించారట!

భారత దేశంలో మొదటి రైలు మార్గం !

భారత దేశంలో మొదటి రైలు మార్గం 1853 ఏప్రియల్ 16వ తేదీన ప్రారంభింపబడిందట. బొంబాయి నుంచి తానాకు వున్న 21 మైళ్ళ దూరంలో యీ రైలు నడిచిందట. తూర్పు భాగంలో 1867వ సంవత్సరంలో హౌరా, హుగ్లీ, పట్టణాలను 23 మైళ్ళ రైలు మార్గంతో కలిపారట. దక్షిణాదిలో మద్రాసు, రాయపురం నుంచి ఆర్కాటుకు గల 65 మైళ్ళు 1856లో రైలు మార్గం వేశారట

బ్రిటన్‌లో నంబరు ప్లేటు లేని కారులు !

బ్రిటనులో మహారాజ్ఞి ఎలిజబెత్ మాత్రమే నంబరు ప్లేటు లేని కారులో ప్రయాణించగలదట. ఆవిడగాక మరో యిద్దరు ప్రముఖులు కూడా నంబరు లేకుండా "జీరో" అన్న గుర్తుతో కార్లు నడుపుతారట. వారిరువురూ చాలా ప్రముఖులట.

అభినవ బకాసురుడు !

కేరళకు చెందిన త్రిచూరులో కురియన్ అనే వో అవివాహితుడు తన మహాకాయంతోనే గాక, ఆహార. ఫలహారాలతో కూడా చూపరులను పిచ్చెక్కిచ్చేస్తున్నాడట. ఇతను ఆరడుగుల ధడి అంగుళాల పొడవుట. 315 కిలోల బరువుట. టిఫినుగా వంద ఇడ్లీలను, వంద చపాతీలను తిని ఆనక భోజన వేళలో 13కిలోల అన్నాన్ని 10కిలోల కోడి మాంసం 5 కిలోల కూరగాయలతో లగడాయించి, దాన్ని 30 అప్పడాల సహాయంతో అవలీలగా నాకేస్తున్నాడట ఇది చూసి చాలా మంది ఆశ్చర్యపోతే ఇదీ బావుందని తను తినడం చూడ్డానికి టికట్టు పెట్టి డబ్బు వసూలు చేస్తున్నాడట.

మాలీష్ ముసుగులో వ్యభిచారం !

లండన్‌కు చెందిన జానమాకలూమ్ అనే వో మహాశయుడు మసేజన్ పార్లర్ అని పెట్టి మిసిజెస్ పేర వ్యభిచార గృహం నడుపుతున్నాడట. క్షణాల మీద కావాల్సిన, కోరిన అమ్మాయిలను జతకూర్చి డబ్బు చక్కగా గుంజుకుంటున్నాడట. అందమైన అమ్మాయిల ఫోటోలు పేపర్లలో ప్రచురించి, రసిక శిఖామణులను ఆకర్షించి కనకవర్షం కురిపించుకుంటున్నాడట.

పసిబిడ్డకు కోతి గుండె!

దక్షిణ కాలిఫోర్నియాకు చెందిన తెరిసా అనే 23 ఏళ్ళ యువతికి పుట్టిన పసిగుడ్డు బేబీ ఫేకు గుండె నుంచి పోయే ధమనులూ, సిరలూ సరిగా పోనందువల్ల డాక్టర్ బెయిలీ అనే వైద్య నిపుణుడు బాబూన్ అనే వో నెలల వయస్సులో వున్న ఆడకోతిపిల్ల గుండెను తీసి ఆ పసిపిల్లకు అంటు కట్టారట. రెండు వారాలు చక్కగా బ్రతికిన ఆ పసిపాప మూడో వారంలో ఠపీమని చనిపోయిందట. దాంతో డాక్టర్ బెయిలీని జనులు అనేక రకాలుగా దుమ్మెత్తిపోయనారంభించారట. ఈ ఆపరేషను అక్టోబరు 26 న జరిగిందట.

మనిషికో ఇల్లు !


ఇథియోపియాలో వో చట్టం కొత్తగా చేశారట. ఈ చట్ట ప్రకారం ఆ దేశంలో ఎవరికి ఒకటికన్నా ఎక్కువ ఇళ్ళు వుండవీల్లేదట. అనగా మనిషికో యిల్లు కన్నా వుండరాదట–అక్కడలా వుండగా యిక్కడ ఇల్లులేని వారే బోల్డు.


కోడిని దొంగిలించి ప్రాణాలు పోగొట్టుకున్న కూలీ!

చిత్తూరుకు చెందిన పలమనేరుకు సమీపంలో వున్న జోగికొండపల్లిలో కొంతమంది చేరి, 38 ఏళ్ళ వెంకటేశు అనే అతను కోడిని దొంగతనం చేశాడని తీర్మానించుకుని, అతన్ని పుచ్చుకు గొడ్డును బాదినట్టు బాది, అంతలో ఆగక కత్తితో పొడిచి చంపేశారట ఆ వెంకటేశు వో కూలీ పనివాడట.

ఎనిమిదేళ్ల బాలికని చెరిచిన కామాంధుడు!

విశాఖపట్నానికి చెందిన ఇబ్రాయిల్ అన్సారి అనే వో మదనకామరాజు నిర్మలకుమారి అనే వో ఎనిమిదేళ్ళమ్మాయిని మానభంగం చేశాడట. ఈ కేసు విచారించిన జిల్లా అండ్ సెషన్స్ జడ్జిగారు అన్సారికి ధది సంవత్సరాలు కఠిన కారాగార శిక్షను బహూకరించారట. □






హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర

జైమిని కార్తాంతికులు వేమూరి రామమూర్తి సిద్ధాంతిగారు:-

జ్యోతిశ్శాస్త్రంలో జైమిని సంప్రదాయం విశిష్టమైంది, క్లిష్టమైంది. దానిలోని దశలు నవగ్రహాలతో కాక ద్వాదశ రాశులతో లెక్కగడుతారు జైమిని జ్యోతిశ్శాస్త్ర సూత్రాలు రచించారు ఈ సంప్రదాయం తెలిసినవారు మన దేశంలో వేళ్లపైన లెక్కపెట్టదగిన వారుంటారు తెలుగునాట ఒకరంటే ఒకరు ఉన్నారు ఆయన శ్రీ వేమూరి రామమూర్తి సిద్ధాంతి ఆయనను ఇటీవల కలుసుకున్నప్పుడు 'ఈ కఠినమైన జ్యోతిష సంప్రదాయం నాతోనే అంతమయ్యేట్టు కనిపిస్తుంది అని విచారం ప్రకటించారు కారణం సులభమైన జ్యోతిష పద్ధతులుండగా కష్టబోధమైన శాస్త్రాన్ని ఎవరు చదువుతారు? సిద్ధాంతిగారి ఆవేదన సహేతుకమైందే సిద్ధాంతిగారు పశ్చిమగోదావరి జిల్లా, నిడుదవోలు సమీపంలోని పురుషోత్తపిల్లి గ్రామంలో ఒక పరమ శ్రోత్రియ కుటుంబంలో జన్మించారు తండ్రి పేరు శ్రీ లక్ష్మీనారాయణ, తల్లి పేరు శ్రీమతి వేంకట లక్ష్మి భార్య పేరు శ్రీమతి రామలక్ష్మి 1909 అక్టోబర్ 5న జన్మించారు తండ్రికి ఇంగ్లీషు చదువులపై మోజు లేనందున నాలుగవ తరగతి చదివినాక 9వ ఏట వేద సంస్కృత పాఠశాలలో చేర్చారు ఆయన 10, 12 సంవత్సరాలు వేదం, సంస్కృతం అధ్యయనం చేశారు జ్యోస్యులు చాల వరకు ఉపేక్షించిన జైమిని సంప్రదాయ జ్యోతిషాన్ని దాదాపు పది సంవత్సరాలు అధ్యయనం చేశారు జైమిని సూత్రాలు, జ్యోతిష కల్పలత, జైమిని సూత్ర వృత్తి, గురు వృత్తి, వేంకటేశ్వర వృత్తి, వాంఛనాథీయం, జాతక రాజీయం, జైమిని సంప్రదాయానికి చెందిన మరెన్నో గ్రంథాలు పఠించారు పఠించడమంటే పుస్తకాలన్నీ మనస్సులో అంకితమయినవన్నమాటే వేదాధ్యయనం పదేళ్ల పాటు ఘనాంతం చేసినవారు గనుక ఆ పద్ధతిలోనే జైమిని జ్యోతిష గ్రంథాలను ఘన జటలుగా అధ్యయనం చేశారు 30 ఏళ్లకంతా వేద, జ్యోతిష, సంస్కృత సాహిత్యాలలో మహా విద్వాంసులయ్యారు 75 ఏళ్ళు గడిచినా నేటికీ వేదాన్ని, జ్యోతిష గ్రంథాలను ఆవృత్తి వేస్తుంటారు 1939 ఆగస్టు నెలలో అలహాబాదు విశ్వవిద్యాలయంలో జైమినిని గురించి ప్రసంగించారు ఆయన ప్రసంగాలు సాధారణంగా సంస్కృతంలోనే ఉంటాయి 1939 సెప్టెంబరులో అలహాబాదులో సి వై చింతామణిగారింట్లోను, శ్రీ పి ఎన్ సప్రూ ఇంట్లోను జ్యోతిష గోష్ఠులు జరిపారు 1971 మార్చిలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ కండుభాయి దేశాయి సమక్షంలో, రాజ్ భవన్‌లో జ్యోతిష గోష్ఠి జరిపారు ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ రావాడ



శ్రీ వేమూరి రామమూర్తి సిద్ధాంతిగారు

సత్యనారాయణ, ఇప్పటి రక్షణ శాఖామంత్రి శ్రీ పి వి నరసింహారావు, మాజీ రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి, శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ బూర్గుల రామకృష్ణరావు, శ్రీ కమలాకాంత శర్మ, హైకోర్టు న్యాయమూర్తులు శ్రీ కన్నయ్యాలాల్, ఠంచా భీమశంకరం మొదలయినవారు ఆయన జ్యోతిశ్శాస్త్ర పాండిత్యానికి ముగ్ధులయ్యారు 40 ఏళ్ల వయస్సులో ఆయన దేశంలోని పలువురు జ్యోతిర్వేత్తలను వాగ్వివాదాలలో ఓడించారు కొన్ని సంవత్సరాల క్రితం ఒక వైద్యుడు తన వివరాలేమీ ఇవ్వక జాతకం పంపారట ఆయన జాతకాన్ని కచ్చితంగా ఏ వైద్యుడు, ఏ శాఖ వైద్యుడు మొదలైన వివరాలు తెలుపుతూ, 'భగవంతుని, బ్రాహ్మణుణ్ని పరీక్షించరాదు' అని మందలించారట సిద్ధాంతిగారు ఒకమారు మైసూరు మహారాజా ప్రాసాదానికి వెళ్ళినప్పుడు, ఒక ఏనుగు పుట్టిన తిథి, వార నక్షత్రాలిచ్చి పరీక్షించారట సిద్ధాంతిగారు 'ఇది చతుష్పాత్తు జాతకం, మానవ మాత్రునిది కాదు' అని నిష్కర్షగా చెప్పారట దానితో ఆయన గౌరవం అందలం ఎక్కింది ఆయన జీవితంలో ఇలాటి పరీక్షలెన్నో! ఆయన జర్మనీ నియంత హిట్లర్ మరణాన్ని ముందుగానే చెప్పారు జైమిని పద్ధతి ప్రకారం భవిష్యత్తు చెప్పేవారు మన రాష్ట్రంలో సిద్ధాంతిగారు తప్ప మరొకరు లేరు ఆయన తమ విద్యార్థి దశలో తంజావూరు, మద్రాసు ప్రాచ్య లిఖిత భాండాగారం మున్నగు గ్రంథాలయాలలోని జ్యోతిష గ్రంథాలన్నీ పరిశీలించారట నాలుగైదేళ్ల క్రితం ఆయనను బొంబాయి భారతీయ విద్యాభవన్ వారు సన్మానించారు ఆయన దేశమంతటా పర్యటించి జైమిని జ్యోతిష సంప్రదాయం గురించి సంస్కృత ప్రసంగాలు చేశారు ఈ సంవత్సరం ఉగాదినాడు ఆయనను పాండిత్యానికి గుర్తింపుగా కళా సరస్వతి బిరుదంతో గౌరవించారు. రాష్ట్ర ప్రభుత్వంగూడ ఆయనను సత్కరించింది ఆయన సంస్కృతంలో పెక్కు రచనలు చేశారు. ఈ సంప్రదాయం ఆయనతోనే అంతం కాకుండా శిష్య పరంపరను తయారు చేయాలనీ, ఆయన రచించిన గ్రంథాలను ఆంధ్రాంగ్ల భాషలలోకి అనువదింపజేసి ప్రచురింపజేయాలని కోరుతున్నాను సిద్ధాంతిగారు జైమిని సంప్రదాయ దీర్ఘాయువుతో విరాజిల్లుతూ తమ శాస్త్ర విద్యా సంతతిని కూడ వర్ధిల్ల చేయగోరుతున్నాను

సంపన్ముడుంబై శ్రీ లక్ష్మీ నరసింహాచార్యులు

ప్రముఖ పత్రికారచయిత శ్రీ సంపన్ముడుంబై చెళ్ళపిళ్లాచార్యుల (సిహెచ్ ఆచార్యుల) తండ్రిగారు శ్రీ లక్ష్మీ నరసింహాచార్యుల సహస్ర చంద్ర దర్శన మహోత్సవం నవంబర్ 6, 7, 8 తేదీలలో పంజాగుట్ట జర్నలిస్టు కాలనీలోని స్వగృహంలో వైభవోపేతంగా జరిగింది ఆయన కుమారులు శ్రీయుతులు చెళ్ళపిళ్ళాచార్యులు, శ్రీనివాసాచార్యులు, చక్రం, పౌత్రులు, బంధు మిత్రులు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంలో శ్రీయుతులు మరింగంటి శ్రీరంగాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల జగన్నాథాచార్యులు, నరసింహాచార్యులు మున్నగువారి రచనలుగల ప్రత్యేక సంచిక వెలువరించారు

ఉపశ్రుతి :

మీ వోటు ఎవరికి?- అనడిగాను నా పక్కింటి పెద్ద మనిషిని '86వ బస్సు రూటు బాగు చేస్తానన్నవారికే నా వోటు'- అన్నాడు ఆయన ఎలుగెత్తి □

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3, Editor: S. Radhakrishna, Phones: P. B. X 61247, 61248 & 75667.



"సజీవ మూర్తులు" లో జయమాలిని


మీ పొంగారే
సోయగాలకు
రంగుల సింగారం!
టాక్
ఆఫ్ ది
టౌన్
రాజ్‌కమల్ కాటన్ ప్రింటెడ్ చీరల ఉత్పత్తి
దారులు విస్తృత శ్రేణిలో మీకందిస్తున్న వినూత్న
పాలియస్టర్ చీరలే — 'టాక్ ఆఫ్ ది టౌన్'!
రంగుల హరివిల్లుల్లా — అరవిరిసిన సుమాల
జల్లులా మీ సౌందర్యాలను ఆరాధిస్తై!
మీకోరికలను ఈడేరుస్తై!! 'టాక్ ఆఫ్ ది టౌన్'
పాలియెస్టర్ చీరలు
TALK OF THE TOWN
రాజ్‌కమల్®
పాలియెస్టర్ చీరలు
'టాక్ ఆఫ్ ది టౌన్'
వెన్నెల జ్యోతులు - మధురానుభూతులు
రాజ్‌కమల్ పాలియస్టర్ చీరలో సినీ నటి జయప్రద